
అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా ఇచ్చి మరీ అందిస్తున్న లబ్ధి..
..డిసెంబర్, 2022 నుండి జూలై, 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంచేతైనా లబ్ధి అందని 2,62,169 మంది అర్హులకు రూ. 216.34 కోట్లను నేడు బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా ఇచ్చి మరీ అందిస్తున్న లబ్ధి..
దేశంలో ఎక్కడా లేని విధంగా - సోషల్ ఆడిట్ కోసం గ్రామ/వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు ప్రదర్శించి, పారదర్శకతతో లంచాలకు, కుల, మత, వర్గ, పార్టీల వివక్షకు తావులేకుండా, అర్హులందరికీ నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పథకాల లబ్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే..



గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 205, పేజీలు : 12 వెల : 6.50


అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్న కృత నిశ్చయం!
అర్హులై ఉన్న ఎవరూ ఏ కారణం చేతనైనా లబ్ధి అందకుండా ఉండిపోరాదన్న ధృడ సంకల్పం !!

# అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా ఇచ్చి మరీ అందిస్తున్న లబ్ధి..

..ఇలా ఏటా రెండు పర్యాయాలు



..డిసెంబర్, 2022 నుండి జూలై, 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంచేతైనా లబ్ధి అందని **2,62,169** మంది అర్హులకు రూ. **216.34** కోట్లను నేడు బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



అర్హులై ఉండి సంక్షేమ పథకాల లబ్ధి అందని వారు, ఆయా పథకాల లబ్ధి అందించిన నెలలోపు గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి.. వెరిఫికేషన్ అనంతరం ఆరు నెలలకోసారి ఆ ఆరు నెలల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలకు అలా అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి అందని వారికి కూడా లబ్ధి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

దేశంలో ఎక్కడా లేని విధంగా - సోషల్ ఆడిట్ కోసం గ్రామ/వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు ప్రదర్శించి, పారదర్శకతతో లంచాలకు, కుల, మత, వర్గ, పార్టీల వివక్షకు తావులేకుండా, అర్హులందరికీ నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పథకాల లబ్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే..

నేడు అందిస్తున్న లబ్ధితో కలిపి పథకం అమలు తేదీ (డిసెంబర్, 2021) నుండి ఇప్పటి వరకూ 4 పర్యాయాల్లో అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి అందించిన మొత్తం లబ్ధి రూ.**1,647** కోట్లు...

## ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందుకోలేకపోయిన అర్హులకు జగనన్న ప్రభుత్వం నేడు అందిస్తున్న నగదు లబ్ధి వివరాలు..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందిస్తున్న నగదు లబ్ధి (రూ. లలో) |
|---|---|---|
| జగనన్న చేదోడు | 43,131 | 43,13,10,000 |
| వైఎస్సార్ ఈబీసీ నేస్తం | 8,753 | 13,12,95,000 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 267 | 64,08,000 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 207 | 20,70,000 |
| జగనన్న అమ్మ ఒడి | 14,836 | 22,25,40,000 |
| జగనన్న విద్యా దీవెన | 32,770 | 26,66,00,000 |
| జగనన్న వసతి దీవెన | 36,898 | 32,13,00,000 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు మరియు ఇన్‌పుట్ సబ్సిడీ | 1,08,590 | 42,16,94,000 |
| వైఎస్సార్ ఆసరా | 16,717 | 36,01,56,051 |
| మొత్తం | 2,62,169 | 216,33,73,051 |

## జగనన్న సురక్ష

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిని జల్లెడపట్టి అవసరమైన వారికి 94,62,184 సర్టిఫికెట్ల జారీతో పాటు కొత్తగా మరో 12,405 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా నేడు లబ్ధి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

## జగనన్నకు చెబుదాం 1902

జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను పరిశీలించడం ద్వారా కొత్తగా అర్హులైన 1,630 మందికి కూడా వివిధ పథకాల ద్వారా నేడు లబ్ధి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.

వీటితోపాటు క్రొత్తగా (డిసెంబర్ 2022 - జూలై 2023 వరకు) అర్హులైన మరో **1,49,875** మందికి పెన్షన్లు, **4,327** మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, **2,00,312** మందికి రేషన్ కార్డులు, **12,069** మందికి ఇళ్ల పట్టాలను కూడా నేడు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

జగనన్న ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన **50** నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా లంచాలకు, వివక్షకు తావు లేకుండా లబ్ధిదారులకు నేరుగా (DBT రూపంలో) అందించిన ఆర్థిక సాయం అక్షరాలా రూ. **2.33** లక్షల కోట్లు..

## సంక్షేమ పథకాల అమలులో తేడా గమనించండి..!!

### గతంలో ..

- జన్మభూమి కమిటీలు, అస్మదీయులకు మాత్రమే సంక్షేమ ఫలాలు.. పథకాల అమలులో లంచాలు, వివక్ష.. వీలైనంత మందికి లబ్ధి ఎలా ఎగ్గొట్టాలా అన్న కుతంత్రాలు.. గ్రామానికి ఇంతమందికే లబ్ధి అనే కోటాలు, కోతలు.. ఎవరైనా చనిపోతేనే కొత్త వారికి అవకాశం..
- తమ వర్గం, తమ పార్టీ, తమ వారికే లబ్ధి.. పైగా లంచాలు తీసుకుని అందించే పక్షపాత జన్మభూమి కమిటీలు.. ఇచ్చిందే అరకొర లబ్ధి.. అందులో సగానికి సగం జన్మభూమి కమిటీల లంచాలకే సరి.. పెన్షన్ కావాలన్నా, ఇళ్లు కావాలన్నా, సబ్సిడీలు కావాలన్నా, బీమా కావాలన్నా, రైతుకు ట్రాక్టర్ ఇవ్వాలన్నా, చివరకు మరుగు దొడ్లు కావాలన్నా లంచాలే..
- అసలు ఇన్ని పథకాలు లేవు, ఆ ఉన్న అరకొరలో కూడా లబ్ధిదారుల ఎంపికలో కాలయాపన, పథకాల లబ్ధిని ఎప్పుడు అందిస్తారో, ఎంత అందిస్తారో తెలియని అనిశ్చితి..
- సంక్షేమ పథకాల లబ్ధి కోసం ఆత్మాభిమానాన్ని చంపుకుని వృద్ధులు, దివ్యాంగులు, అక్కచెల్లెమ్మలు కాళ్ళరిగేలా జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి మోకరిల్లాల్సిన దీనస్థితి.. వృద్ధులు, వికలాంగులు అన్న కనికరం కూడా లేకుండా వారి పెన్షన్లలో సైతం వాటా కొట్టేసిన వైనం..

### మరి మన జగనన్న ప్రభుత్వంలో..

- నేడు కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా.. లంచాలు, వివక్ష, ఆశ్రిత పక్షపాతానికి తావు లేకుండా, అర్హులందరికీ సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు.. అర్హులై ఉండి ఒకవేళ ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి మరో అవకాశాన్ని కూడా ఇస్తూ, ప్రతి ఏటా రెండు పర్యాయాలలో లబ్ధి అందజేత..
- సంక్షేమ పథకాల లబ్ధి కోసం మధ్య దళారీలు, పైరవీకారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.. ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేకుండా గ్రామ/వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు ప్రదర్శించి మరీ, సోషల్ ఆడిట్ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక.. నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ..
- సంక్షేమ క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి, నిర్దిష్ట సమయంలోనే ఠంచన్‌గా లబ్ధి పంపిణీ..
- వాలంటీర్, సచివాలయ సిబ్బంది సేవలు..! తమ పరిధిలోని అవ్వాతాతలు, అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు చేదోడు వాదోడుగా ఉంటూ.. లబ్ధిదారుల ఆత్మాభిమానం నిలబడేలా సేవలు..!!

డా॥ ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " అర్హులై ఉండి లబ్ధి అందని వారికి అందిస్తున్న లబ్ధి" ని 24 ఆగష్టు, 2023 ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానెళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# అందిన చందమామ

≫ ఉత్సాహం వెల్లువెత్తింది.

**41 రోజుల సుదీర్ఘ ప్రయాణం**

చంద్రయాన్-3 బుధవారం సాయంత్రం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కావడానికి ముందు 41 రోజుల సుదీర్ఘ ప్రయాణం చేసింది. మొత్తం భూమి నుంచి చంద్రుని చేరుకోవడానికి సుమారు మూడు లక్షల 84 వేల కిలోమీటర్ల దూరం చంద్రయాన్-3 ప్రయాణించాల్సి వచ్చింది. గత నెల 14న మన తెలుగు నేల శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఎల్‌విఎం3 ఎం4 బాహుబలి రాకెట్ ద్వారా ప్రొపల్షన్ మాడ్యూల్, విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌తో కూడిన 3900 కిలోల బరువు ఉన్న చంద్రయాన్-3ని ప్రయోగించారు. అనంతరం అంతరిక్షంలోని భూకక్ష్యలో ఐదుమార్లు రైజింగ్ ఆపరేషన్ల ద్వారా కక్ష్య పెంపు కార్యక్రమం పూర్తి చేశారు. ఆగస్టు 5న ఈ ఉపగ్రహం చంద్రకక్ష్యలో ప్రవేశించింది. ఆ తర్వాత మరో ఐదుమార్లు చంద్ర కక్ష్యలో దూరాన్ని తగ్గించుకుంటూ మరో ఐదు సార్లు భూకేంద్రాల నుంచి ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతంగా చేపట్టారు. ఈ నెల 17న కీలకమైన ప్రక్రియలో భాగంగా చంద్రయాన్-3 నుంచి ప్రొపల్షన్ మాడ్యూల్, విక్రమ్ ల్యాండర్‌లు వేరుపడ్డాయి. అంతకుముందే 2019లో ప్రయోగించి అంతరిక్షంలో చంద్రుని చుట్టూ ఇంకా పరిభ్రమిస్తున్న ఆర్బిటర్ చంద్రయాన్-3 నుంచి విడిపోయిన విక్రమ్ ల్యాండర్‌కు స్వాగతం పలికింది. ప్రొపల్షన్ మాడ్యూల్ ఒకవైపు పరిభ్రమిస్తుండగానే విక్రమ్ ల్యాండర్ తనలోని రోవర్‌తో సహా క్రమేణా కక్ష్యను తగ్గించుకుంటూ చంద్రునికి 25 కిలోమీటర్ల తక్కువదూరం, 134 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో బుధవారం దాకా పరిభ్రమిస్తూనే ఉంది.

**5.44 నుంచి అత్యంత క్లిష్టమైన దశ**

బుధవారం సాయంత్రం 5.44 గంటల నుంచి చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ అత్యంత క్లిష్టంగా కొనసాగింది. శాస్త్రవేత్తలు కనీసం 20 నిమిషాల పాటు ఉద్విఘ్న క్షణాలు అనుభవించారు. అప్పటి దాకా గంటకు ఆరువేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న విక్రమ్ ల్యాండర్ దశలవారీగా వేగాన్ని తగ్గించుకుంటూ దూరాన్ని తగ్గించుకుంటూ చంద్రుని వైపు మళ్లింది. ఎప్పటికప్పుడు ఈ వేగ నియంత్రణ శాస్త్రవేత్తలు అత్యంత కీలకంగా భావించారు. ఏ ఒక్క దశ అటుఇటు అయినా గతంలో జరిగిన హార్డ్ ల్యాండింగ్ వైపు మళ్లుతుందేమోనని భయపడ్డారు. అయితే ఇదేమీ లేకుండా ముందుగా శాస్త్రవేత్తలు రచించినట్లే విక్రమ్ ల్యాండర్‌లోని అత్యంత ఆధునిక పరికరాలు చంద్రుని దక్షిణ ధ్రువంపై విశ్వసనీయంగా మళ్లించాయి. దక్షిణ ధ్రువంలోని లోయలు, గుట్టలు లేని ప్రాంతాన్ని ల్యాండర్‌లోని కెమెరాలు పసిగట్టి భూకేంద్రాలకు పంపించాయి. ఇక్కడి సిగ్నల్స్ తర్వాత చంద్రునిపై వాలాల్సిన ఖచ్చితమైన స్థలాన్ని ఎంపిక చేసుకొని అత్యంత నిదానంగా భద్రంగా అక్కడ దిగడంతో ఈ ప్రయోగం వందశాతం విజయవంతమైంది. 20 నిమిషాల ముందు గంటకు ఆరువేల కిలోమీటర్ల వేగంతో ఉన్న ల్యాండర్, సాఫ్ట్ ల్యాండింగ్ జరిగేటప్పుడు సెకనుకు 0.5 కిలోమీటర్ల వేగంతో మాత్రమే పయనించడం విశేషం. చివరి దశలో చంద్రుని దక్షిణ ధ్రువానికి 150 మీటర్ల ప్రదేశానికి వచ్చినప్పుడు శాస్త్రవేత్తలు ఆ క్షణాలను ఊపిరి బిగబట్టి వీక్షించారు. 6 గంటల 2 నిమిషాలకు తనలోని రెండు ఇంజన్లను మండించుకొని వేగం నియంత్రించుకొని విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్‌గా దిగింది. అప్పటి హారిజంటల్ వేగం సెకనుకు 0.5 మీటర్లు కాగా, సాఫ్ట్ ల్యాండింగ్ సక్సెస్ అవగానే ఎంతోదూరం నుంచి తిలకిస్తున్న ప్రధాని మోడీ తన చేతిలోని జాతీయ జెండాను ఊపి ఘన విజయాన్ని ప్రకటించారు.

**ఎన్నో పరిశోధనలకు ఊతం**

చంద్రయాన్-3 విజయవంతం కావడంతో భారత దేశానికి ప్రత్యేకించి ఇస్రోకి భవిష్యత్‌లో ఎన్నో పరిశోధనలు చేసే అవకాశంతో పాటు కమర్షియల్ ఆదాయం కూడా దక్కనుంది. చంద్రునిపై 1959 నుంచి అమెరికా, రష్యా వంటి దేశాలు తమ ఉపగ్రహాలను పంపించి పరిశోధనలు చేస్తూనే ఉన్నాయి. భారత్ కూడా ఇప్పటికి రెండుసార్లు చంద్రయాన్‌లు ప్రయోగించింది. ముచ్చటగా మూడోసారి నూటికి నూరుశాతం విజయం సాధించింది. ప్రస్తుతం ల్యాండర్‌లోని రోవర్ చంద్రుని ఉపరితలంపై దిగి 14 రోజుల పాటు పరిశోధనలు చేస్తుంది. ఈ పరిశోధనల్లో 26 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌తో పాటు విక్రమ్ ల్యాండర్ కూడా పాలుపంచుకోనుంది. చంద్రునిపై ఇప్పటికే నీటి జాడలు ఉన్నట్లు చంద్రయాన్-1 ద్వారానే ఇస్రో ప్రపంచానికి చాటి చెప్పింది. చంద్రయాన్-2 ద్వారా ఆర్బిటర్ పనిచేస్తుండటంతో చంద్రుని దక్షిణ ధ్రువం ఇలా ఉంటుందన్న ఫొటోలను ఎప్పటికప్పుడు భూకేంద్రాలకు పంపించి ప్రపంచ అంతరిక్ష పరిశోధనల్లో భారత్ పాలుపంచుకుంది. ప్రస్తుతం చంద్రయాన్-3 పరిశోధనల ద్వారా చంద్రుని ఉపరితలంపై రసాయనాల అన్వేషణ చేపట్టే అవకాశం ఉంది. ప్రత్యేకించి హీలియం-3 ఆ ప్రాంతంలో ఎంత ఉందో కనుగొని శాస్త్రవేత్తలకు సమాచారం అందించనుంది. దీనితో పాటు చంద్రుని నిర్మాణం, పరిమాణం, వాతావరణం, పుట్టుక వంటి వాటిని కూడా అధ్యయనం చేయనుంది. ఇంతటితో సరిపెట్టుకోకుండా తక్కువ ఖర్చుతో భారత్ గ్రహాల పరిశోధనలకు శ్రీకారంచుట్టడంతో మరెన్నో దేశాలు మన సాంకేతిక పరిజ్ఞానంపై విశ్వాసం పెంచుకొని ఉపగ్రహాలను ఇక్కడి నుంచి ప్రయోగించడానికి ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే 381 విదేశీ ఉపగ్రహాలను 34 దేశాలు మన అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించి ఉన్నారు. వాటి వల్ల భారత్‌కు వాణిజ్య లాభాలు వచ్చాయి. ఇదిలావుంటే చంద్రయాన్-3 ప్రయోగానికి భారత ప్రభుత్వం రూ.615 కోట్లు కేటాయించింది.



బెంగళూరులోని ఇస్రోలో శాస్త్రవేత్తల ఆనందోత్సాహాలు

# నాజన్మ ధన్యమైంది..

≫ మువ్వన్నెల జెండానుప్రదర్శించారు. అనంతరం ఇస్రోశాస్త్రవేత్తల కృషిని అభినందిస్తూ ఇలాంటి చారిత్రక ఘట్టాలుచూస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు, చంద్రయాన్ బృందానికి నా అభినందనలు. ఈక్షణంకోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసా. అద్భుత విజయంకోసం 140 కోట్లమందిప్రజలు ఎంతోఉత్కంఠతో ఎదురుచూసారని, ప్రపంచంలోనే తొలిసారిగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టామని, చంద్రయాన్ ఘన విజయంతో నా జీవితం ధన్యమైంది. ఈ విజయం దేశం గర్వించే మహత్తర క్షణాలు. చంద్రయాన్ విజయం నవభారత జయ ధ్వానం. బ్రిక్స్ సమావేశాల్లో ఉన్న నామనసంతా చంద్రయాన్‌పైనే ఉంది. ఈ క్షణంకోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసా. భారత్ సరికొత్త చరిత్ర లిఖించిందని, అమృతకాలంలో తొలి ఘనవిజయం అని ఆన్నారు. ఇప్పటివరకూ చంద్రుడి దక్షిణ ధ్రువంపై ఏ దేశమూ చేరుకోలేదన్నారు. మన శాస్త్రవేత్తల కఠోర శ్రమవల్లే ఈవిజయం సాధించామని భారత్ సాధించిన ఈ అద్భుతవిజయం ఒక్క మన దేశానిది మాత్రమే కాదని, మానవాళి అందరిదీనని అని మోడీ వ్యాఖ్యానించారు.

## బ్రిక్స్ కీలక కార్యక్రమానికి జిన్‌పింగ్ డుమ్మా!

**సౌత్ ఆఫ్రికా, ఆగస్టు 23:** దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ ఎకనామిక్ గ్రూప్‌లోని బిజినెస్ ఫోరం సమావేశానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ డుమ్మా కొట్టారు. ఆయన తరపున చైనా వాణిజ్య మంత్రి వాంగ్‌వెంటావ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికా ఆధిపత్య ధోరణిపై ఆవేశపూరితంగా ఆయన ప్రసంగించారు. వాస్తవానికి సోమవారం జిన్‌పింగ్ జొహాన్నెస్‌బర్గ్‌లో అడుగుపెట్టారు. ఆయన షెడ్యూల్ ప్రకారం మంగళవారం మిగిలిన నేతలతో కలిసి బిజినెస్‌ఫోరం మీటింగ్‌లో ప్రసంగించాల్సి ఉండగా, ఈ కార్యక్రమానికి ఆయన హాజరు కాలేదు. దీనిపై చైనానుంచి ముందస్తుగా ఎటువంటి సమాచారం లేదా వివరణ వెలువడలేదు. అదే సమయంలో అమెరికాను పరోక్షంగా తప్పుపడుతూ జిన్‌పింగ్ పంపిన ప్రకటనను చైనా వాణిజ్య మంత్రి చదివి వినిపించారు. తమకు తెలియకుండానే ప్రపంచ దేశాలు సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధంలో చిక్కుకోకూడదని పేర్కొన్నారు. ఇందులో ఆయన నేరుగా ఎక్కడా అమెరికా పేరును ప్రస్తావించలేదు. 'ఆధిపత్యం కనబర్చాలనే కొన్ని దేశాల ధోరణి అదుపు తప్పింది. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలు, మార్కెట్లను దెబ్బతీస్తోంది. ఎవరైతే వేగంగా అభివృద్ధి చెందుతున్నారో, వారిని అడ్డుకోవడమే లక్ష్యంగా మారుతుంది. కానీ ఇదంతా వ్యర్థం' అని వెల్లడించారు. తాజాగా బిజినెస్ ఫోరం మీటింగ్‌కు హాజరుకాని బ్రిక్స్ నేత జిన్‌పింగ్ ఒక్కరే. చివరికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా వర్చువల్ విధానంలో ప్రసంగించారు. చైనా విదేశీ వ్యవహారాలను సుదీర్ఘకాలంగా పరిశీలిస్తున్న వారు కూడా జిన్‌పింగ్ వ్యవహార శైలితో ఆశ్చర్యపోయారు.



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# టంగుటూరి స్ఫూర్తితో పాలన

≫ మైందన్నారు. సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు., చదువు, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.
మహనీయుల ఆశయాల కనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విలువలు కలిగిన నేత టంగుటూరి జీవితం అందరికి ఆదర్శం కావాలన్నారు. రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. జోగి రమేష్, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావడంతో

# రాష్ట్రంలో సంబరాలు

### ఇస్రో శాస్త్రవేత్తలకు గవర్నర్, ముఖ్యమంత్రి అభినందనలు

**విజయవాడ.ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతం కావడం పట్ల ఏపిలో సంబురాలు జరుపుకున్నారు. చంద్రయాన్ చంద్రునిపై విజయవంతంగా దిగడం ప్రత్యకంగా చూసే అవకాశాన్ని ప్రభుత్వం ప్రతి పాఠశాల, కళాశాల వద్ద ఏర్పాటు చేసింది. ప్రయోగం విజయవంతం కావడంతో విద్యార్థులు త్రివర్ణ పతకాలు చేతుల్లో పట్టుకుని వీధుల్లో కేరింతలు కొట్టారు. యువకులు బాణా సంచాకాల్చారు. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ప్రపంచ దేశాల సరసన భారతదేశం నిలిచేందుకు చంద్రయాన్-3 నిరూపించిందన్నారు. మన రాష్ట్రం నుంచి జరిగిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు.

# ప్రిగోజిన్ మృతి

≫ ధృవీకరించింది. మాస్కోలోని అత్యవసర పరిస్థితుల నిర్వహణ మంత్రిత్వశాఖ ప్రైవేటు ఎంబ్రాయర్ లెగసీ విమానం మాస్కోనుంచి సెయింట్‌పీటర్స్ బర్గ్‌కు వస్తుండగా మార్గమధ్యంలో కుజెన్‌కినో గ్రామం వద్ద కుప్పకూలిందని ప్రకటించారు. విమానంలో పదిమంది ఉన్నారని, ముగ్గురు క్రూసిబ్బంది మొత్తం చనిపోయారని వెల్లడించింది. అయితే మంత్రిత్వశాఖ మాత్రం ప్రిగోజిన్ ఉన్నట్లు ధృవీకరించలేదు. ఉక్రెయిన్‌యుద్ధంకోసం మాస్కో అధ్యక్షుడు పుతిన్ స్వయంగా నియమించుకున్న వాగ్నార్‌ప్రైవేటు సైన్యాన్ని ముందుండి నడిపించాడు ప్రిగోజిన్. తదనంతరం బెలారస్ అధ్యక్షుడు లుకాషెంకో మధ్యవర్తిత్వంతో తిరుగుబాటు తగ్గింది. వాగ్నార్‌చీఫ్‌కూడా రష్యానుంచి వీడి బెలారస్‌లోనే ఆశ్రయం పొందారు. అలాగే మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చల్లో వాగ్నార్‌చీఫ్‌పై నమోదయిన దేశద్రోహం కేసులు మొత్తం అన్నింటిని విత్‌డ్రాచేసుకున్నారు.
తిరుగుబాటు తర్వాతనే జులై నెలలో అధ్యక్షుడు జోబైడెన్ ప్రిగోజిన్‌కు ప్రాణహాని ఉంటుందని, రష్యాలో తిరుగుబాటు విఫలం కావడంతో పుతిన్ ఫోకస్ అంతా ఇపుడు ప్రిగోజిన్‌పైనే ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రిగోజిన్ నిత్యం భుజించే ఆహారంపట్లకూడా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏమూలనుంచి ఎటువైపునుంచి అయినా ప్రిగోజిన్‌కు ప్రాణహాని ఉంటుందని బైడెన్ పేర్కొన్నారు. చివరకు ప్రిగోజిన్ విమాన ప్రమాదంలో మృతిచెందారు.

# ఇది అత్యంత అరుదైన విషయం: రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** చంద్రుని దక్షిణధ్రువంపైకి విజయవంతంగా చంద్రయాన్-3 నిర్వహించిన ఇస్రో శాస్త్రవేత్తలు అభినందనీయులని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. భారత చరిత్రలో ఇదొక అత్యంత అరుదైన సంఘటన అని భారత శాస్త్రవేత్తలు అపూర్వవిజయం సాధించారని రాష్ట్రపతి అభినందించారు. జీవితకాలంలో ఒకేసారి ఇలాంటి అరుదైన విజయాలు చోటుచేసుకుంటాయని అన్నారు. చంద్రయాన్-3 విజయం యావత్ భారత దేశానికి గర్వకారణం అని పేర్కొన్నారు. చంద్రుని దక్షిణ ధృవంపైకి విక్రమ్ లాండర్ విజయవంతంగా దిగిన సంఘటనను ప్రత్యక్ష ప్రసారంలో చూసిన ఆమె ఇస్రోశాస్త్రవేత్తలు, ఈ చంద్రయాన్‌తో అనుబంధం ఉన్న అందరినీ కొనియాడారు. అంతరిక్ష పరిశోధనల్లో మన శాస్త్రవేత్తలు కొత్త చరిత్రను సృష్టించారని, నేటి విజయం భారత భౌగోళిక స్వరూపాన్నే మార్చివేసిందని అన్నారు. గోవాకు అధికారిక పర్యటనపై వెళ్లిన రాష్ట్రపతి చంద్రయాన్-3 మొత్తంప్రత్యక్షప్రసారం చూసారు. ఆధునిక శాస్త్రసాంకేతిక విజ్ఞానంతోపాటు భారత్ సాంప్రదాయ విజ్ఞాన సంపదను ఎలా అనుసరిస్తుందనడానికి నేటి విజయమే కారణమన్నారు.

# విద్యుదుత్పాదనలో నం.1

≫రాష్ట్రంలో 8999 మెగావాట్లకు సంబంధించి సోలార్, విండ్ పవర్ ఉందన్నారు. రైతులకు ఉచితంగా పగటిపూటే విద్యుత్తు అందుబాటులోకి రావాలని, 7200 మెగా వాట్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెకీతో రూ.2.49లకే యూనిట్ ఒక్కింటికి ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ రైతులకు ఉచితంగా విద్యుత్తు అందించేందుకే ప్రభుత్వం ఈ ఏర్పాటు చేసిందన్నారు. తక్కువ ధరకే కరెంటు వస్తున్నందు వల్ల ప్రభుత్వానికి జెన్‌కో వెసులుబాటు కలుగుతుంది. ఇవన్నీ ఒక వైపున చేస్తుండగానే పంప్ట్ స్టోరేజీని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేల మెగా వాట్ల ప్రాజెక్టులకు సంబంధించి లోకేషన్లు గుర్తించామ న్నారు. 29 ప్రాజెక్టులకు సంబంధించి 33వేల మెగా వాట్లకుపైగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధమవుతున్నాయన్నారు. కొన్ని డీపీఆర్‌లు కూడా సిద్ధం అయ్యాయన్నారు. వివిధ కంపెనీలకు అలాట్‌మెంట్ కూడా చేసామన్నారు. యాగంటిలో, కమలపాడులో దాదాపుగా 2వేల మెగావాట్లకు సంబంధించి రూ.10వేల కోట్లతో చెరిసగం వాటాతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంఓయూ కుదుర్చుకుంటున్నామన్నారు. ఈ రెండు సంస్థలు మరింతగా అడుగులు ముందుకేసేందుకు మరో 3700 మెగావాట్లకు సంబంధించి ఫీజుబిలిటీ స్టడీలు జరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టులన్నింటిని చేపడతామన్నారు. ప్రభుత్వ సంస్థల విద్యుత్తు ఉత్పాదన సామర్ధ్యాన్ని పెంచడమే కాకుండా, ప్రైవేటు కంపెనీలను కూడా ప్రోత్సహి స్తున్నామన్నారు. గ్రీన్ ఎనర్జీ విషయంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తామన్నారు. 2300 మెగావాట్ల సౌర విద్యుత్తు గ్రీన్ కో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. దీని వలన 2300 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. ఆర్సెలర్ మిట్టల్ కుడా 1014 మెగావాట్ల సోలార్, విండ్ పవర్ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. దాదాపు 1000మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఎకరోన్ సంస్థ 2వేల మెగావాట్ల పునర్ ఉత్పాదన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. మరో రెండు వేలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇవన్నీ కుడా రాబోయే రోజుల్లో స్థానికంగా మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ప్రతి మెగావాట్ ఉత్పత్తికి ఆ ప్రాజక్టుల లైఫ్ ఉన్నంత కాలం రాయల్టీ కింద రూ.1లక్ష చొప్పున వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టులకు భూములను ఇచ్చి సహకారం అందిస్తున్న రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా ఉంటూ ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.30వేలు లీజు చొప్పున వస్తుందన్నారు. ప్రతి రెండేళ్ళకు 5శాతం లీజు పెరుగుతుందన్నారు. దశాబ్దాలుగా నీళ్లకు కటకటలాడే ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టుల కారణంగా రైతులకు మంచి జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల వస్తున్న ఉపాధి రూపంలోనే కాకుండా జీఎస్టీ ఆదాయమే కాకుండా, రైతులకు, ప్రభుత్వానికి భూములు ఇచ్చినందుకు లీజు రూపంలో డబ్బు వస్తుందన్నారు. అన్నింటి కంటే పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి, ఏపీ జెన్‌కో ఎండి కెవిఎస్ చక్రధరబాబు, ఎన్‌ఆర్‌ఈడీసీఏపి వీసీ అండ్ ఎండీఎస్ రమణారెడ్డి , బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్, డిప్యూటీ హెడ్‌మిషన్ యూకె ప్రభుత్వం వరుణ్‌మాలి, ఎన్‌హెచ్‌పిసీ ఫైనాన్స్ డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్ గోయల్, గ్రీన్‌కో వైస్ ప్రెసిడెంట్ ఎన్, శేషగిరిరావు, ఏఎం గ్రీన్ ఎనర్జీ బిజినెస్ హెడ్ సమీర్ మాథుర్, ఎకోరన్ గ్రీన్ ఎనర్జీ సీఎండీ వై. లక్ష్మీప్రసాద్, ఆయా కంపెనీల ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**24-8-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
అష్టమి రా.09-11; అనూరాధ తె.04-50
వర్జ్యం ఉ.08-50 ల 10-26
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. ముఖ్యమైన ప్రయత్నాలు ఫలిస్తాయి.
**వృషభం:** అకారణంగా మనోవేదన చెందుతారు. వృత్తి ఉద్యోగులకు యథాతథం.
**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. ఖర్చులు అధికం.
**కర్కాటకం:** విద్యార్థులకు విజయం. కుటుంబ పేరు ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి.
**సింహం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థిక లాభాలుంటాయి.
**కన్య:** శుభ వార్తలు వింటారు. దూర ప్రాంతాల్లో వున్న ఆత్మీయులను కలుస్తారు.
**తుల:** విద్యార్థులకు శుభ యోగం. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.
**వృశ్చికం:** ధన లాభం. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.
**ధనుస్సు:** ప్రశాంతత కరువవుతుంది. వృత్తి ఉద్యోగులకు యథాతథంగా ఉంటుంది.
**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.
**కుంభం:** వ్యాపారులకు శ్రమ అధికం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.
**మీనం:** సామాన్య ధన లాభం అనుకోని సంఘటనలు జరుగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:23/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 361492
2nd Prize Rs.7000/- 87583
3rd Prize Rs.3500/-
08838 18564 20104 35323 40105
50892 61061 67794 67924 84929
4th Prize Rs.200/-
1645 2043 2277 3828 4517 6353 6752
8423 9505 9852
5th Prize Rs.100/-
0376 2044 2757 3729 3874 6143 7717
8354 9000 9621
6th Prize Rs.50/-
0118 1718 3248 5235 6778 7974 8983
0161 1755 3281 5249 6854 8036 9017
0297 1765 3285 5256 6872 8137 9030
0317 1805 3333 5326 6876 8190 9044
0321 1816 3638 5630 6962 8260 9166
0520 2119 4068 5806 6972 8312 9200
0694 2168 4196 5858 6981 8428 9218
0865 2172 4271 5955 7159 8637 9296
0991 2187 4275 6049 7286 8685 9510
1094 2449 4370 6058 7354 8756 9718
1305 2554 4542 6099 7679 8825
1320 2646 4576 6182 7699 8911
1343 2951 4654 6309 7819 8923
1547 3052 4704 6369 7896 8939
1652 3226 4776 6595 7949 8949

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 835427
2nd Prize Rs.7000/- 51396
3rd Prize Rs.3500/-
03752 12796 29339 35926 42153
59446 64773 82876 83503 95001
4th Prize Rs.200/-
0239 0569 1103 1460 1520 2235 4124
4519 4909 8081
5th Prize Rs.100/-
0251 2058 2387 2792 3404 4486 5648
6318 6352 8051
6th Prize Rs.50/-
0194 1865 3451 4756 6223 7847 8571
0457 2162 3654 4827 6255 7898 8687
0874 2248 3692 4900 6629 7927 8899
1049 2314 3733 4919 6692 8141 8991
1066 2338 3737 5102 6730 8168 9035
1106 2510 3943 5187 6782 8189 9127
1184 2517 3997 5380 6877 8316 9135
1300 2621 4089 5535 6908 8339 9458
1313 2636 4290 5827 7368 8369 9601
1490 2787 4354 5864 7508 8405 9976
1646 2814 4398 5886 7517 8446
1744 2922 4538 5894 7519 8457
1775 2937 4654 6103 7667 8495
1796 3200 4655 6166 7755 8556
1845 3338 4672 6183 7809 8565

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:23/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 147799
2nd Prize Rs.7000/- 00987
3rd Prize Rs.3500/-
01857 40102 43642 59296 60996
61481 79484 80174 86051 91303
4th Prize Rs.200/-
0886 2686 5229 5427 5773 6830 7819
8588 9329 9780
5th Prize Rs.100/-
2297 3033 3596 4299 4957 5276 5580
6482 6659 7095
6th Prize Rs.50/-
0044 1493 3000 4464 5557 7518 9179
0056 1494 3010 4489 5588 7539 9418
0096 1597 3086 4637 5813 7691 9459
0213 1821 3124 4733 5963 7719 9497
0412 1951 3432 4846 6318 7798 9690
0453 2066 3663 5054 6476 7866 9785
0464 2287 3728 5200 6652 7877 9826
0469 2294 3795 5233 6874 7879 9907
0787 2329 3963 5252 6886 8458 9938
1202 2575 4006 5315 6905 8565 9999
1243 2596 4245 5329 6960 8570
1337 2681 4417 5346 6970 8573
1377 2718 4429 5369 7172 8766
1386 2767 4438 5449 7178 9012
1469 2919 4451 5539 7238 9146

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 229923
2nd Prize Rs.7000/- 16330
3rd Prize Rs.3500/-
11357 19606 37058 53109 53410
55138 60300 67723 74570 79427
4th Prize Rs.200/-
1151 1461 1543 1596 2683 2899 5929
7244 8895 9023
5th Prize Rs.100/-
0007 1193 1241 2957 4587 4884 5167
7143 7508 8300
6th Prize Rs.50/-
0024 1141 3065 4172 6179 7488 8860
0068 1181 3077 4243 6245 7507 9000
0295 1456 3222 4273 6251 7523 9147
0315 1462 3312 5012 6356 7717 9156
0316 1487 3323 5200 6377 7727 9174
0348 1582 3401 5221 6592 7771 9231
0425 1770 3499 5293 6668 7999 9385
0522 1827 3589 5309 6877 8041 9565
0555 1931 3624 5375 6907 8147 9666
0676 2191 3652 5470 6996 8250 9677
0695 2289 3736 5501 7025 8416
0818 2352 3760 5618 7163 8454
0850 2357 3902 5773 7313 8525
0953 2634 4026 6031 7373 8815
1019 3001 4090 6172 7424 8839

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:23/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 945245
2nd Prize Rs.7000/- 06102
3rd Prize Rs.3500/-
02198 14665 30084 40272 55542
67178 68376 84398 88459 88765
4th Prize Rs.200/-
0152 1536 3680 4593 4992 5535 6622
7775 8191 9037
5th Prize Rs.100/-
1479 1491 2645 4032 4603 4707 5049
5229 7657 7874
6th Prize Rs.50/-
0040 1590 2940 4414 5691 7177 9032
0127 1676 2983 4497 5722 7286 9046
0225 1719 3018 4537 5828 7333 9310
0350 1776 3100 4872 5850 7381 9386
0614 1924 3158 4889 5922 7623 9498
0677 1968 3303 4908 5964 7646 9580
0707 1998 3317 4959 6590 7758 9659
0817 2064 3400 5001 6612 7776 9882
0867 2088 3475 5137 6675 8207 9961
1048 2116 3760 5207 6765 8363 9981
1130 2212 3849 5255 6784 8435
1238 2252 4008 5390 6884 8513
1242 2514 4242 5428 6903 8597
1294 2677 4254 5456 6995 8682
1448 2724 4338 5618 7011 8830

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 672471
2nd Prize Rs.7000/- 62480
3rd Prize Rs.3500/-
10729 10749 21542 25091 34390
37115 37685 50305 51685 82424
4th Prize Rs.200/-
1121 1261 1290 3144 4087 5205 6825
7803 9067 9160
5th Prize Rs.100/-
0051 1676 2807 3173 3901 5116 5127
6092 8680 8836
6th Prize Rs.50/-
0311 1217 2325 4082 5956 7568 8718
0350 1229 2363 4124 6449 7706 8841
0396 1417 2478 4128 6486 7784 9002
0579 1677 2759 4413 6516 7853 9089
0638 1699 2883 4460 6561 7940 9190
0639 1748 3198 4505 6766 8225 9385
0721 1824 3209 4539 6892 8232 9840
0800 1867 3532 4620 6945 8434 9850
0825 1877 3578 4638 7027 8465 9950
0946 2081 3869 5189 7043 8508 9983
0952 2141 3879 5321 7170 8514
1048 2172 3894 5372 7219 8524
1146 2223 3907 5425 7233 8537
1158 2264 4024 5524 7402 8667
1195 2292 4076 5661 7415 8690

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:23/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 198942
2nd Prize Rs.7000/- 70711
3rd Prize Rs.3500/-
11657 13941 52048 54263 58744
74664 77913 86294 89380 99359
4th Prize Rs.200/-
0216 1346 2695 3631 4763 5055 5749
6038 8029 9028
5th Prize Rs.100/-
0301 2053 2532 3655 5118 6418 6624
7267 7795 9173
6th Prize Rs.50/-
0033 1028 2813 4541 5971 7545 9125
0055 1130 2957 4582 6012 7600 9216
0080 1227 2974 4604 6142 7624 9503
0125 1276 2980 4650 6207 7983 9533
0411 1283 3040 4725 6580 7996 9626
0465 1436 3313 4812 6613 8010 9641
0566 1582 3353 4876 6701 8026 9682
0687 1606 3442 4916 6729 8200 9709
0739 2059 3538 4935 6746 8206 9795
0841 2252 3624 4969 6924 8214 9800
0868 2289 3659 5284 6930 8354
0895 2373 3709 5389 6957 8371
0929 2417 3872 5410 6996 8506
0971 2570 4447 5615 7198 8543
0990 2767 4487 5922 7400 9040

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 315526
2nd Prize Rs.7000/- 25315
3rd Prize Rs.3500/-
06905 17976 20007 20040 29138
55802 62494 79466 92985 98839
4th Prize Rs.200/-
1363 2092 3882 4063 4423 5234 6316
6414 7175 7626
5th Prize Rs.100/-
2012 3187 3955 4197 5010 7389 7469
7805 7886 9717
6th Prize Rs.50/-
0121 1931 3032 4864 6157 7494 9228
0249 1934 3041 4887 6167 7719 9357
0394 1949 3369 4924 6383 7732 9463
0616 1956 3690 4951 6390 8111 9548
0659 2043 3915 5410 6393 8246 9622
0764 2088 3950 5440 6408 8351 9632
0915 2162 4068 5441 6416 8416 9775
0916 2436 4303 5739 6604 8509 9841
0937 2531 4339 5826 6609 8564 9896
1045 2554 4346 5833 6636 8606 9979
1204 2609 4402 5981 6729 8635
1554 2630 4535 6020 6768 8647
1656 2667 4649 6067 6950 8865
1680 2907 4734 6082 7118 8913
1708 2914 4850 6121 7254 8940

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:23/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 155907
2nd Prize Rs.7000/- 48844
3rd Prize Rs.3500/-
13436 14614 27646 34965 51535
56146 63444 96467 97034 99505
4th Prize Rs.200/-
3167 3288 3946 3964 4770 6641 6896
7806 7993 9972
5th Prize Rs.100/-
0035 1286 3341 3637 6166 6331 6608
7846 9406 9802
6th Prize Rs.50/-
0153 2642 4181 5505 6883 8065 8940
0225 2719 4306 5601 6923 8128 8957
0229 2922 4460 5681 7054 8228 8991
0421 3029 4529 5781 7099 8230 9113
0481 3043 4553 5802 7285 8279 9216
0586 3089 4611 5934 7444 8488 9326
0623 3395 4893 6005 7487 8529 9439
0657 3459 4973 6338 7580 8555 9515
0769 3657 5097 6349 7614 8592 9726
1110 3866 5267 6360 7677 8596 9997
1635 3949 5300 6453 7720 8664
2022 3978 5351 6713 7773 8668
2083 4075 5431 6810 7914 8735
2487 4122 5432 6873 7934 8765
2638 4149 5438 6875 7992 8779

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 353240
2nd Prize Rs.7000/- 42342
3rd Prize Rs.3500/-
01746 15012 30240 30718 47589
60426 66586 67473 70171 83858
4th Prize Rs.200/-
0708 1758 2946 4129 4322 4887 5110
6902 7908 8769
5th Prize Rs.100/-
0257 2050 2133 3349 3880 5227 5906
6097 6281 9853
6th Prize Rs.50/-
0073 1318 3316 4837 6997 8503 9499
0201 1463 3607 4883 7301 8554 9515
0218 1469 3627 4896 7315 8595 9621
0407 1875 3634 4909 7412 8614 9663
0473 1882 3688 5254 7563 8625 9670
0497 1941 3760 5343 7640 8765 9728
0498 2027 3879 5399 7774 8770 9815
0636 2065 3925 5704 7788 8801 9871
0676 2359 4116 5711 7813 8813 9885
0799 2668 4194 5769 7895 8865 9908
0845 2686 4205 6639 7962 9006
0916 2861 4363 6773 8024 9159
0927 3077 4459 6805 8181 9183
0941 3170 4599 6894 8246 9321
0976 3299 4723 6948 8323 9469

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:23/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 527726
2nd Prize Rs.7000/- 73847
3rd Prize Rs.3500/-
16996 27418 38213 49503 51249
62463 62811 73193 84728 95329
4th Prize Rs.200/-
3303 4133 4503 4623 6240 7101 7203
7412 7684 8819
5th Prize Rs.100/-
0029 0515 0861 2993 4114 5177 5436
6061 7920 8810
6th Prize Rs.50/-
0067 1804 3883 5167 6382 7775 9211
0075 1974 3908 5338 6390 7955 9224
0173 2005 3922 5441 6490 8025 9340
0236 2006 4029 5517 6531 8042 9350
0246 2557 4109 5528 6717 8056 9498
0313 2754 4172 5589 6743 8154 9738
0321 2963 4222 5664 6762 8200 9781
0633 3004 4361 5679 6799 8366 9855
0697 3117 4531 5723 6814 8417 9920
1136 3210 4711 5838 6943 8449 9942
1435 3362 4742 5950 6946 8509
1453 3486 4765 6040 6955 8737
1555 3558 4930 6064 7034 8872
1603 3648 4943 6143 7486 8903
1745 3719 5102 6234 7586 9051


DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 583106
2nd Prize Rs.7000/- 94200
3rd Prize Rs.3500/-
15500 26557 37377 48183 59375
61755 72405 83571 94615 94926
4th Prize Rs.200/-
0529 0725 0866 2230 3921 4802 6338
7122 7601 9731
5th Prize Rs.100/-
0307 1699 3925 4082 4521 5714 8386
8810 8994 9765
6th Prize Rs.50/-
0058 1237 2661 4609 5883 6914 8263
0275 1250 2822 4621 5944 6917 8493
0366 1319 2843 4705 6066 6964 8665
0473 1346 3007 4726 6164 7123 8685
0519 1501 3312 4794 6189 7219 8764
0616 1580 3372 4835 6193 7288 9352
0623 1725 3455 4975 6331 7334 9564
0695 2187 3605 4986 6346 7351 9607
0697 2208 3613 5081 6461 7447 9989
0858 2240 3620 5196 6484 7466 9996
0959 2269 3700 5254 6553 7642
1041 2300 3747 5434 6573 7651
1207 2336 3871 5523 6702 7664
1211 2401 3906 5720 6764 7776
1219 2494 4281 5773 6816 8050

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
24-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 205 పేజీలు : 12 వెల : 6.50
PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM



ఇది అత్యంత అరుదైన
## విజయం
రాష్ట్రపతి ముర్ము 2లో

అంతరిక్ష పరిశోధనల్లో భారత్ కొత్త చరిత్ర సృష్టించింది. చంద్రుని దక్షిణ ధ్రువంపై తొలిసారి అడుగుపెట్టిన దేశంగా ప్రపంచంలో శిఖరాగ్రాన నిలిచింది. విక్రమ్ లాండర్ జాబిల్లిపై నెమ్మదిగా దిగడం తిలకించిన భారతీయులందరి హృదయాలు పులకించాయి. చంద్రయాన్- 3 సక్సెస్‌తో ఇస్రో కీర్తి ప్రతిష్టలు మరోసారి నలుదెసలా ప్రసరించాయి.



జాబిల్లిపై భారత్ జెండా

# అందిన చందమామ

## చంద్రయాన్-3 సక్సెస్



చంద్రయాన్-3 సక్సెస్ సందర్భంగా జోహాన్స్‌బర్గ్‌లో బుధవారం ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

'చంద్రయాన్-3' మరికొన్ని కథనాలు 5లో

పి. శ్రీనివాసులు రెడ్డి / శ్రీహరికోట

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ప్రపంచరికార్డు సాధించారు. అగ్రరాజ్యాలకు సాధ్యంకాని చంద్రగ్రహం దక్షిణ ధ్రువంపై మన ఉపగ్రహం చంద్రయాన్-3ని క్షేమంగా దించారు. బుధవారం సాయంత్రం భారతదేశం మరచిపోలేని రోజు. సరిగ్గా 6.04గంటలకు ఇస్రోశాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించిన సమయానికే చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై అత్యంత నిదానంగా, క్షేమంగా సాఫ్ట్ ల్యాండ్ అయ్యింది. ఆ ప్రాంతంలోని రెండు బిలాల మధ్య విక్రమ్ ల్యాండర్ దిగడంతో దేశంలోని 140 కోట్ల మంది హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ బ్రిక్స్ దేశాల సదస్సు కోసం దక్షిణాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్‌కు వెళ్లిన కారణంగా ఆయన అక్కడి నుంచే వర్చువల్‌గాఇస్రో శాస్త్రవేత్తలతో కలిసి చంద్రయాన్-3 సాఫ్ట్‌ల్యాండింగ్ కార్యక్రమాన్ని వీక్షించారు. బెంగళూరులోని ఇస్రో ప్రధానకార్యాలయం వద్దఉన్న మిషన్‌ఆపరేషన్ కాంప్లెక్స్‌లో ఇస్రోఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో సహా దేశంలోని ఇతరఅంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్తలు, ప్రముఖులు చంద్రయాన్ విజయాన్ని అక్కడి కంప్యూటర్ తెరలపైవీక్షించి కేరింతలు కొట్టారు. చంద్రయాన్-3ప్రయాణం ఆద్యంతం ఉత్కంఠమధ్య నడిచింది. అనంతరం ≫2



చంద్రయాన్-3 సక్సెస్‌తో విజయానందంతో కరీంనగర్‌లోని విద్యార్థులు

### అంతరిక్షంలో భారత్ అఖండ విజయం

చంద్రుని దక్షిణ ధ్రువంపైకి అడుగిడిన తొలిదేశం

అమెరికా, రష్యా, చైనా తర్వాత అంతరిక్ష వేదికపైకి భారత్

జులై 14న శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3 ప్రయోగం

41వ రోజున జాబిల్లిని ముద్దాడిన ఉపగ్రహం

## నా జన్మ ధన్యమైంది..

### ఈ అద్భుత విజయం 140 కోట్ల భారతీయులదే: ప్రధాని మోడీ

**జోహాన్స్‌బర్గ్,ఆగస్టు 23:** అంతరిక్ష చరిత్రలో ఇస్రో సరికొత్త చరిత్ర సృష్టించిందని, చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంతో తన జన్మధన్యం అయిందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. బ్రిక్స్ సమావేశాల్లో ఉన్న ప్రధాని చంద్రయాన్ విజయవంతంపై ప్రధాని స్పందించి ఇస్రోశాస్త్రవేత్తల కృషిని ప్రశంసించారు. చంద్రాయన్ ప్రయోగాన్ని ఆయన దక్షిణాఫ్రికానుంచి వర్చువల్‌గా వీక్షించారు. ఈప్రయోగం సక్సెస్ అయిన వెంటనే ఆయన చప్పట్లు చరుస్తూ అభినందించారు. ≫2





బుధవారం జోహాన్స్‌బర్గ్‌లో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో బ్రిక్స్ దేశాధినేతలతో ప్రధాని మోడీ

# బ్రిక్స్ విస్తరణకు మద్దతు

## 15వ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోడీ


**జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 23:** బ్రిక్స్‌కూటమిని ఏకాభిప్రాయంతోనే మరింత విస్తృతంచేయాలని అందుకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భాగస్వామ్య దేశాలపరస్పర సహకారంతోముందుకువెళ్లడాన్ని తాము స్వాగతిస్తామన్నారు. దక్షిణాఫ్రికా రాజధాని జోహాన్స్‌బర్గ్‌లో జరిగిన 15వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రసంగించినమోడీ ఆఫ్రికన్ యూనియన్‌కు జి20లో శాశ్వత సభ్యత్వాన్ని తాము ప్రతిపాదిస్తున్నాట్లు తెలిపారు. బ్రిక్స్ భాగస్వామ్య పక్షాలు కూడా ఇందుకు మద్దతు పలుకుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తుకు బ్రిక్స్ సంసిద్ధంగా ఉండాలంటే మనం మన సమాజాలను భవిష్యత్తుకు సిద్ధంచేసుకోవాలని మోడీ పిలుపునిచ్చారు. భారత్ అధ్యక్షతన జరుగుతున్న జీ20 సదస్సులో గ్లోబల్‌సౌత్ దేశాలకు అత్యంతప్రాధాన్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. బ్రిక్స్‌లో కూడా అలాంటి ప్రాధాన్యతలుకల్పించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. గ్లోబల్ సౌత్ అభివృద్ధిలో బ్రిక్స్‌కెఉ చెందిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ కీలకపాత్రపోషిస్తోందన్న ఆయన గడచిన రెండు దశాబ్దాలుగా ఈ కూటమి ప్రయాణం ఎంతో అద్భుతంగా సాగుతున్నదన్నారు. రైల్వే రీసెర్చి నెట్‌వర్క్, ఎంఎస్ఎంఇలమధ్య సహకారం, స్టార్టప్ రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై భారత్‌చేసిన సూచనలతో ఎంతో పురోగతి కనిపిస్తోందని మోడీ అన్నారు. ఈసదస్సులోనే పలు కీలక అంశాలపై మాట్లాడిన మోడీ భారత్‌చేపట్టి అమలుచేస్తున్న ఆర్తిక సంస్కరణలు, సాంకేతిక పురోగతిగురించి వివరించారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో త్వరలోనే భారత్ కీలకభూమిక పోషించనుననదన్నారు. 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా మార్చడం తమ సంకల్పమన్నారు. యుపిఐ సేవలే ఇందుకు నిదర్శనమని అన్నారు. డిజిటల్‌సేవలను ఇపుడు ప్రపంచదేశాలు అభినందిస్తున్నాయని చెప్పారు. అంతకుముందు భారత ప్రధాని మోడీ దక్షిణాఫ్రికా ప్రధానమంత్రి సిరిల్‌రాంపోసాతో ద్వైపాక్షిక భేటీ నిర్వహించారు. రక్షణ, వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో ఇరుదేశాల పరస్పర కృషిని మరింతపెంచుకోవాల్సిన ఆవశ్యకతను ఇరుదేశాది నేతలు అంగీకరించారు.

## భారతీయతను చాటిచెప్పిన ప్రధాని మోడీ

**జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 23:** బ్రిక్స్ 15వ వార్షిక సమావేశంకోసం దక్షిణాఫ్రికా రాజధాని జోహాన్స్‌బర్గ్‌లో ఉన్న ప్రధాని బుధవారం బ్రిక్స్ అధినేతల గ్రూప్ ఫోటో దిగేందుకు వేదికపైకి వచ్చారు. ఆ సమయంలో ప్రధాని మోడీ అనుసరించిన తీరుపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. గ్రూప్‌ఫోటో దిగేందుకు వచ్చిన మోడీకి అక్కడ మన జాతీయ పతాకరంగులతో ఉన్న ఒకాగితం కనిపించింది. తాము నిలబడే దగ్గర ఆ కాగితం ఉండటంతో ప్రధాని వెంటనే స్పందించారు. దానిని అక్కడినుంచి వెంటనే ఆ మువ్వన్నెల చీటిని తీసుకుని తన జేబులో వేసుకున్నారు. ఆయనవెంటే ఉన్న దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంపోసాకూడా మోడీ మార్గాన్నే అనుసరించారు. అక్కడున్న కాగితాన్నితీసి తన సహాయకులకు అందించారు. ప్లీనరీ సమావేశానికి ముందే ఈ సంఘటన జరిగింది. భారతీయుల్లో మువ్వన్నెల జెండాపట్ల ఉన్న గౌరవం అభిమానం, ప్రేమను ఈ సంఘటన రుజువుచేసింది. భారత్‌లోని ప్రతి ఒక్కపౌరుడి మదిలోకూడా ఈ జెండా అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారని మోడీ చర్యలు రుజువుచేసాయి.

## కాలుష్య రహిత విద్యుదుత్పాదనలో నం.1



సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్

- రూ. 26,350 కోట్లతో సోలార్, విండ్ ఎనర్జీ యూనిట్లు
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్త ప్రతినిధి:** కాలుష్యరహిత విద్యుత్తు ఉత్పాదనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచే విధంగా పూర్తి స్థాయి కార్యచరణతో అడుగులు వేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.రాష్ట్రంలో మూడు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం తన వ్యక్తిగత కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్దాపనచేసారు. రూ.26,350కోట్లు పెట్టుబడులతో నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న సౌర, పవన విద్యుత్తు ప్రాజెక్టులకు బుధవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేసారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా వస్తున్న క్రమంలో ఈ కార్యక్రమంలోనే రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు(పీఎస్పీ)ల ఏర్పాటుకు ఏపీజెన్‌కో, ఎన్‌హెచ్‌పిపి మధ్య ఒప్పందం జరిగింది. ఇందుకు సంబంధించి ఏపీజెన్‌కో. ఎన్‌హెచ్‌పీసీ సంస్థల ప్రతినిధులు సంతకాల చేసారు. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పెట్టుబడులకు అవకాశాలపై సిఎం జగన్ శ్వేత పత్రం విడుదల చేసారు. అనంతరం సిఎం జగన్ మాట్లాడుతూ దేశంలో అతి పెద్దసోలార్ ప్రాజెక్ట్ 8వేల ఎకరాల్లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.పర్యావరణ హితంగా ఈ ప్రాజెక్ట్ ఉంటుందన్నారు.

సోలార్ పవర్ ప్రాజెక్టు వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.సోలార్ ఎనర్జీకోసం యూనిట్ రూ.2.49తో ఒప్పందంకుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుల కోసం ఎన్‌హెచ్‌పిసితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టుల కోసం ఎన్‌హెచ్‌పిసీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు.మరి కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేసే విషయంలో దైశంలోనే ఆదర్శంగా నిలుస్తామని చెప్పారు. పంప్ స్టోరేజీ ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తు తరాలకు గ్రీన్ ఎనర్జీ అందుతుందన్నారు.

కాలుష్య కారక విద్యుత్తుపై ఆధారపడే పరిస్థితి క్రమేణా తగ్గుతుందన్నారు. భవిష్యత్తులో పంప్ట్ స్టోరేజీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వీటికి అనుబంధంగా సోలార్, విండ్ ప్రాజెక్టులు అనుసంధానం అవుతున్న తీరు గ్రీన్ ఎనర్జీలో విప్లవానికి దారి తీస్తాయన్నారు.ఉదయం ఆరు నుంచి సాయంత్రం వరకు సోలార్ విద్యుత్తు వస్తుంది. సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు విండ్ ఎనర్జీని వాడుకోవచ్చు అన్నారు. ఫీక్ అవర్లోఓ పంప్ట్ స్టోరేజీ ప్రాజెక్టులను వినియోగించుకుంటామన్నారు. ఒక కృతిమ బ్యాటరీగా పంప్ట్ స్టోరేజీ ప్రాజెక్టులు పనిచేస్తాయన్నారు. ≫2

# శౌర్యం, ధైర్యం టంగుటూరి సొంతం

## ఆంధ్రకేసరికి సిఎం జగన్ నివాళులు

**విజయవాడ, ఆగస్టు23, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి ఆయనకు నివాళులర్పించారు.తన కార్యాలయ ఆవరణలో ఆంధ్రకేసరి చిత్రపటానికి సిఎం జగన్మోహనరెడ్డి పూలమాల వేసారు.పూలలను చల్లి ఘన నివాళిని సమర్పించారు. తెలుగువారి సాహసం,తెగింపు,పోరాటపటిమ విశ్వమంతటా చాటిన దీరోదాత్తుడన్నారు. ప్రకాశంపంతులు వ్యక్తిత్వం భావితరాలకు స్ఫూర్తి అని కొనియాడారు. చిత్తశుద్ధి, విశ్వాసం, శౌర్యం, ధైర్యం, వారసత్వం టంగుటూరి స్వంతం అని ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలు చేసారని, తరతరాలకు ఆయన స్ఫూర్తిదాయకమన్నారు,టంగుటూరి ప్రకాశం ఆశించిన రీతిలోనే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగులు వేస్తుందన్నారు. విద్యా, వైద్యరంగాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. వ్యవస్థీకృతంగా అనేక మార్పులు తీసుకుని రావడంతో పాటుగా గ్రామీణస్వరాజ్యమన్న గాంధీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు ముందుకు వేసిన ఆంధ్రకేసరి వంటి నేతలు ఆశించిన రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు,పరిపాలనను ప్రజల ముందుకు తీసుకుని వెళ్లే దిశలో గ్రామ స్వరాజ్య వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.దాదాపు 700ల పౌరసేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

గ్రామాల్లో ఆధునీక సాంకేతితను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఆ ఉద్దేశంతోనే గ్రామాల్లో అనేక సంస్కరణలను చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి పల్లెను ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నామన్నారు.ఇంటి ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చిన ఘనత తమదన్నారు.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.

అవినీతి,వివక్షలేకుండా పరిపాలన అందిస్తున్నా మన్నారు. ఎన్ని ఇబ్బందులు అడ్డంకులు కలిగించినా రాష్ట్రాన్ని ముందుకు నడిపి స్తున్నామన్నారు. ఏ ఒక్క పేద వాడు ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ప్రతి ఇంటికి ఏదోక ప్రయోజనం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటింటి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సమస్యలు, సవాళ్లుఉన్నా కర్తవ్యం పవిత్ర ≫2



## విమానప్రమాదంలో రష్యా వాగ్నార్ చీఫ్ ప్రిగోజిన్ మృతి

**మాస్కో ఆగస్టు 23:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై తిరుగుబాటును ప్రకటించిన ప్రైవేటు సైన్యాధ్యక్షుడు వాగ్నార్ దళ అధిపతి విమాన ప్రమాదంలో జరిపోయారు. టివర్ ప్రాంతంలో ఆయన ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలిందని, దీనితో వాగ్నార్ చీఫ్ యెవ్‌గనీ ప్రిగోజిన్ ఇతర ప్రయాణీకులతోపాటే చనిపోయినట్లు అధికారులు తెలిపారు. రష్యా విమానయాన సంస్థ రోసావి యాట్సియా ప్రిగోజిన్ మరణాన్ని ≫2

వార్త

మనమెటువంటి వాళ్లమన్నది మన మాటల్లోనే తెలుస్తుంది.

-డేవిడ్

# అంతరిక్ష విజయం

భారత అంతరిక్ష పరిశోధనల్లో మరో చరిత్రాత్మక శకం ఆవిర్భవించింది. సుదీర్ఘపరిశోధనల తర్వాత చంద్రునిపైకి పంపించతలపెట్టిన చంద్రయాన్‌-3 విజయవంతం అయింది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల నాలుగునిమిషాలకు చంద్రుని దక్షిణధ్రువంపై చంద్రయాన్‌-3 కాలుమోపిన కీలక ఘట్టం ముగిసింది. ఇక రెండువారాలపాటు చంద్రునిపై పరిశోధనలు విస్తృతంగా కొనసాగించడంతోపాటు ఎప్పటికప్పుడు ఆ వివరాలను ఇస్రోకు చేరవేసే ఘట్టం ప్రారంభం కానుంది. ఇప్పటి వరకు పరిశోధనలకు అందని చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టడం ప్రపంచ రికార్డు. అంతరిక్ష రంగంలో అగ్రస్థానంలో ఉన్న అమెరికా, రష్యా, చైనా దేశాల కంటే ముందు భారత్‌ సాధించింది. ప్రతికూల పరిస్థితులలో ఉన్న దక్షిణ ధ్రువం చేరుకోవడం ఎంతో కష్టసాధ్యం. అలాంటి ప్రదేశంలో వ్యోమనౌకను సురక్షితంగా దించడం ద్వారా భారత్‌ ఘన చరిత్ర సృష్టించింది. ఈ పరిశోధనల్లో ఇస్రోశాస్త్రవేత్తల కృషి అభినందనీయం. గత నాలుగేళ్లుగా రాత్రింబవళ్లు పరిశీలించి, పరిశోధించి గతంలో జరిగిన పొరపాట్లను అవరోధాలను అధిగమించి చంద్రయాన్‌-3ని సమర్థవంతంగా రూపొందించారు. చంద్రయాన్‌-2తో చేసిన ప్రయోగం చివరి దశలో విఫలం కావడంతో ఈసారి భారత్‌ అంతరిక్ష పరిశోధనా సంస్థ పకడ్బందీగా సిద్ధమైందనే చెప్పొచ్చు. ఆనాటి వైఫల్యాలను దృష్టిలో ఉంచుకొని పాఠాలు నేర్చుకొని చంద్రయాన్‌-3ను ప్రయోగించింది. ప్రధానంగా చంద్రయాన్‌-3 ల్యాండర్‌ను వైఫల్యాలకు ఉన్న ఆస్కారాలను విశ్లేషించుకొని వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో ఇస్రో చంద్రయాన్‌-3ని రూపొందించింది. అనుకోని అవాంతరాలు తలెత్తినా ల్యాండర్‌ విజయవంతంగా చంద్రుడిపై దిగేలా కసరత్తు చేపట్టారు. ల్యాండింగ్‌ చివరి అంకంలో మూడుమీటర్ల ఎత్తు నుంచి చంద్రుడి ఉపరితలంపై ఒక్కసారిగా పడిపోయినా ఆ సమయంలో వచ్చే ఒత్తిడిని, కుదుపును తట్టుకునేలా స్టాండ్‌కు ఉన్న నాలుగు పోల్స్‌ను డిజైన్‌ చేశారు. దాంతో వ్యోమనౌక నిర్మాణం దానిలోపలి పరికరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తయారు చేశారు. అంతేకాదు ల్యాండర్‌ పాదం భాగాన్ని డాంపర్‌ పదార్థంతో రూపొందించడంతో అది కుదుపులో చాలా భాగాన్ని అబ్జార్బ్‌ చేసుకునేలా తయారు చేశారు. చంద్రుడి ఉపరితలం ఎగుడుదిగుడుగా ఉంటుంది. పెద్దరాళ్లు కూడా ఉండొచ్చు. చదునుగా లేని ఉపరితలంపై ల్యాండర్‌ దిగితే వ్యోమనౌక స్థిరంగా ఉండకపోవడం, వాలు ఎక్కువగా ఉన్నచోట దిగితే ల్యాండర్‌ పక్కకు ఒరిగిపోయే ప్రమాదం ఉంది. ల్యాండింగ్‌ తర్వాత ర్యాంప్‌ విచ్చుకొని చంద్రుని ఉపరితలానికి ఆనుకోవాలి. దాని మీద నుంచి జారుతూ విక్రమ్‌ ల్యాండర్‌లోని రోవర్‌ క్రమేణా ఉపరితలాన్ని చేరుకుంటుంది. ల్యాండింగ్‌చోట వాలు ఎక్కువగా ఉంటే ర్యాంప్‌ పొడవు సరిపోదు. ల్యాండర్‌ స్థిరత్వం దెబ్బతిని ఇటూ ఊగుతూ ఉంటే వెలుపలికి వచ్చేటప్పుడు రోవర్‌ బోల్తా పడవచ్చు. దీనిని అధిగమించేందుకు వాలుకు తగ్గట్టు ల్యాండర్‌కు సర్దుబాటు కాళ్లు అమర్చారు. ఒక కాలు పొరపాటున చిన్నపాటి గోతిలో పడినా ఇబ్బంది ఉండదు. కాలు పొడవును ల్యాండర్‌ పెంచుకొని స్థిరత్వం సాధిస్తుంది. చంద్రయాన్‌-2లో ఫ్రంట్‌ఫేసింగ్‌ కెమెరా ఏర్పాటు చేశారు. అయితే అది అప్పట్లో తీసిన ఫొటోలను కమ్యూనికేషన్‌ వ్యవస్థ అప్పటికప్పుడు భూమికి చేరవేయలేకపోయింది. ఆ లోపాలను సరిదిద్దుతూ ఇప్పుడు చంద్రయాన్‌-3లో కమ్యూనికేషన్‌ వ్యవస్థను పటిష్టం చేయడం వల్ల ల్యాండర్‌ తీసిన ఫొటోలను శరవేగంగా చేరవేయడం సాధ్యమవుతుంది. ల్యాండింగ్‌ క్రమంలో జాబిల్లి ఉపరితలంపై ఎదురయ్యే అవరోధాలను గుర్తించి వాటి నుంచి అధిగమించేందుకు 'అటానమస్‌ హాజార్డ్‌ డిటెక్షన్‌ అవాయిడెన్స్‌'లాంటి వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇక చంద్రయాన్‌-2లో టెలిమెట్రిక్‌ డేటా రేటు ఒక కేబీపీఎస్‌ ఉండగా, ఇప్పుడు దానిని ఏకంగా నాలుగు రెట్లు పెంచారు. ఇక ఎక్స్‌బాండ్‌ డేటా రేట్‌ను రెండువందల కేబీపీఎస్‌ నుంచి ఐదువందలకు పెంచారు. దీంతో కీలక ఘట్టాలను వేగంగా సేకరించి భూకేంద్రానికి పంపడానికి వీలయ్యే విధంగా రూపకల్పనచేశారు. అలాగే మరి కొన్ని కమ్యూనికేషన్‌ యాంటిన్నాలను చంద్రయాన్‌-3లో ల్యాండర్‌కు అమర్చారు. దీంతో వ్యోమనౌక ధ్రుకోణం ఎటువైపు ఉన్నా కంట్రోల్‌ సెంటర్‌ కమ్యూని కేషన్‌ నిరాటంకంగా కొనసాగుతుంది. మొత్తం మీద చంద్రయాన్‌-2 ప్రయోగంలో జరిగిన లోపాలు కూలంకషంగా పరిశీలించి పరిశోధించి అలాంటి సమస్యలు ఎదురైతే ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందించేలా చంద్రయాన్‌-3ను రూపొందించారు. చంద్రుడిపై విజయ వంతంగా దిగేలా అన్ని జాగ్రత్తలు చంద్రయాన్‌-3లో తీసుకోవడంవల్లనే అనుకున్న సమయానికి అనుకున్నట్లుగా ఖచ్చితంగా చంద్రునిపై ల్యాండ్‌ అయ్యేందుకు వీలుకలిగింది. ఇస్రో శాస్త్రవేత్తల అవిరామ కృషి, అధ్యయనాలు, పరిశోధనలు ఈ విజయం వెనుక దాగిన ప్రధాన అంశాలు. భారత్‌తో పోటీపడి మరీ రష్యా హడావిడిగా చేసిన లూనా 25 ప్రయోగం విఫలం కావడం, రష్యాతో పోలిస్తే తక్కువ ఖర్చుతో భారత్‌ ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల ప్రతిష్టను మరింత పెంచింది. ప్రపంచ దేశాలు సైతం ఎంతో ఆసక్తితో ఎదురు చూసిన చంద్రయాన్‌-3 ప్రయోగం విజయవంతం కావడంతో అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌మేటి అన్న స్థానానికి చేరింది.

భగవంతుడు బంధువులను ఇస్తాడు కానీ, మిత్రులను ఎన్నుకునే అవకాశం మనకే ఇచ్చాడు. దానిని సద్వినియోగం చేసుకున్నవాడే సుఖంగా జీవిస్తాడు.



నేతాజి

యజమానికి, నాయకుడికి మాటల్లో తేడా ఉంటుంది. యజమాని ఇక మీరు వెళ్లవచ్చు అని అంటాడు. నాయకుడైతే ఇక మనం వెళదాం అంటాడు.



జార్జ్‌షిన్‌

## ప్రజావాక్కు



### గులాబీలో భగ్గుమన్న అసమ్మతి

బిఆర్‌ఎస్‌ పార్టీ ఎన్నికల పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత జాబితాలో తమ పేరు లేనందుకు తెలంగాణ పార్టీ అభ్యర్థులు, ఆశావాదులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. అసలు అర్థంకావడం లేదు. ఎందుకు కన్నీరు అని. ఎమ్మెల్యే కాకపోతే జీవితం వ్యర్థమా? అదేనా వారి ఊపిరి, గుండె చప్పుడు?ఎందుకు ఇంత వ్యామోహం?ఒకసారి పదవి అనుభవించిన తర్వాత మద్యం సేవించినవారి లాగ రాజకీయ మత్తులో ఊగుతుంటారు. మళ్లీ అదిలేకపోతే పిచ్చిగా ప్రవర్తించి, కన్నీరుకార్చి వారిఅభిమానుల సానుభూతిపొందుతారు. ఇదేనా జీవితం?ఎందుకు అధికారం అంటే ఇంత మత్తు? ఎమ్మెల్యే లేకుంటే ప్రజాసేవ చేయలేరా? ఎంత మంది ఏ పదవి, అధికారంలేకుండా ఎంతో కాలంగా సమాజ సేవచేస్తున్నారు. అందుకే ప్రభుత్వ ప్రజల పన్నుల డబ్బుతో కోట్లు సంపాదిస్తున్నారని నాయకులతో ప్రజలు ఎన్నికలప్పుడు డబ్బు ఖర్చు పెట్టిస్తున్నారు మనడబ్బేగా అని.అందుకే ఓట్‌ ఫర్‌ నోటా నినాదం ప్రచారమైంది.ఈ సంస్కృతి ఎలామారు తుంది.ఎలామార్చాలి. రాజకీయాల్లో అవినీతి ఉన్నంతవరకు ఇది మారదు.

-డాక్టర్‌ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### పసలేని ప్రసంగం

స్వాతంత్ర్య దినోత్సవం రోజు 90 నిమిషాల పాటు ప్రసంగించిన ప్రధాని ఎవరూలేరు. రాజకీయాలు మాట్లాడి ప్రతి పక్షాలను విమర్శించిన ప్రధాని కూడా ఎవరూ లేరు. ఇవన్నీ చేసిన ఏకైక ప్రధాని నరేంద్రమోడీ. తన గంటన్నర ప్రసంగంలో ఆయన సగభాగం సొంత డబ్బా కొట్టుకోవడానికి, ప్రతిపక్షాలను విమర్శించడానికి, రాజకీయాల కోసమే ప్రాధాన్యత నిచ్చారు. 90 నిమిషాల పాటు ఆయన చేసిన ప్రసంగంలో కొత్తదనం ఏమీలేదు. అయినా మోడీ చేసిన ప్రసంగం గురించి గొప్పగా చెప్పుకుంటూ మురిసిపోతున్నారు. బిజెపి శ్రేణులు అయితే ప్రసంగం ఎంతసేపు చేస్తారన్నది కాదు. ప్రసంగంలో విషయం ఏముంది అనేదే ముఖ్యం.

-ఎమ్‌.ఎస్‌.శర్మ, హైదరాబాద్‌

### డాక్టరేట్‌లకు ప్రాధాన్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్‌ కళాశాల, మోడల్‌ స్కూల్‌, గురుకులాలు, డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా డాక్టరేట్‌ పట్టా పొందిన ఎస్సీ,ఎస్టీ వికలాంగులకు కాంట్రాక్టు, పార్ట్‌టైం బోధనలో ప్రాధాన్యత కల్పించాలి.

-రాపాక రవీందర్‌, జనగాం

### భాష-భావం

మహిళలనుద్దేశించి న్యాయమూర్తులు తమతీర్పుల్లో, ఆదేశాల్లో వాడకూడని పదాల్ని, పదబంధాల్ని క్రోడీకరించి అత్యున్నత న్యాయస్థానం ఒక పుస్తకాన్ని తెచ్చింది. అనాదిగా మహిళల పట్ల సమాజంలో నెలకొన్న ముద్రలను పురుషాధిక్య భావనలనుబలపరిచేలా న్యాయస్థానం భాష ఉండకూడదన్నది ముఖ్య ఉద్దేశ్యం.పతిత, పతివ్రత, స్త్రీ, సమాజ బలహీనత లాంటి విశేషణాలవల్ల అంతిమంగా ఆయా భావాలకు ఆమోదముద్ర లభించి,సమాజంలో స్థిరపడతాయి.న్యాయమూర్తుల తీర్పుల్లో కూడా ప్రభావం చూపుతాయి. నేరాన్ని చూసే పద్ధతిలో అవాంఛనీయ ధోరణికి అవకాశం ఉంటుంది. వీటిని సరిదిద్ది, నేడు సుప్రీం కోర్టు తమ భాషలో సంస్కారాన్ని నిలిపే కృషి చేయడం ముదావహం. మహిళాలోకం పట్ల సున్నితమైన సానుకూలమైన స్పందన. ఇదే విధంగా నేరాల్ని అభివర్ణించడంలో కూడా ముందడుగు వేయాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఆసక్తిగా విక్రమ్‌ ల్యాండింగ్‌

భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ ప్రయోగించిన చంద్రయాన్‌-3 ప్రయోగంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొని ఉంది. ఇస్రో జులై 14న ఈ ప్రయోగాన్ని చేపట్టింది. విక్రమ్‌ ల్యాండర్‌ చంద్రునిపై దిగేక్షణాల కోసం ఇస్రో శాస్త్రవేత్తలతో సహా ప్రతి ఒక్కరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. చంద్రయాన్‌-2, తాజాగా రష్యా ప్రయోగించిన లూనా-25 క్రాష్‌ ల్యాండింగ్‌ నేపథ్యంలో ఇస్రో సైంటిస్టులు మరిన్నిజాగ్రత్తలు తీసుకొని లాండర్‌ను మృదువుగా చంద్రుని ఉపరితలంపై దించేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శాస్త్రవేత్తలు భావించినట్లు అంతా సాఫీగాసాగి సాఫ్ట్‌ ల్యాండింగ్‌ జరిగితే చంద్రుని దక్షిణధ్రువం ఉపరితలంపై కాలు మోపిన తొలిదేశంగా భారత్‌ చరిత్ర సృష్టించనుంది. ఈఘట్టం భారతీయులకే కాక యావత్‌ మానవాళికి అదొక చిరస్మరణీయ ఘట్టమే అవుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఏది శాశ్వతం?

ప్రధానిని నేనే మళ్లీ మళ్లీ నేనే ఎన్నికవుతా? నేనుండగా ప్రత్యర్థులెవరూ ప్రధాన మంత్రి కాలేదంటున్నారు నరేంద్ర మోడీ. అది అసాధ్యం మహాఅయితే కొన్ని నెలలు కాకుంటే మరికొద్ది సంవత్సరాలు. ఆ తరువాత పదవి నుంచి దిగక తప్పదు, మోడీ మాజీ కాక తప్పదు. ఇప్పటికీ ఎంతో మంది ప్రధాన మంత్రులు వచ్చారు, పోయారు. అలానే నరేంద్రమోడీ కూడా.

-మిథునం, హైదరాబాద్‌

ఎడిట్‌ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్‌ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాబోయే ఎన్నికల్లో పైచేయి ఎవరిది?

**మోడీ పది సంవత్సరాల పాలనపై ప్రజలకి అసంతృప్తి కలిగితే మరొక ఎనిమిది నెలల తరువాత భారతదేశానికి కొత్త ప్రధాని వచ్చే అవకాశం లేకపోలేదు. మోడీ వైఫల్యాలతోపాటు విభజన రాజకీయాలు హిందుత్వ అజెండా, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, కార్పొరేట్‌ శక్తులకు దేశసంపదను దోచిపెట్టడం అదుపులోకి రాని ద్రవ్యోల్బణం, రైతు సమస్యలు, మణిపూర్‌ హింస లాంటి అంశాలను ప్రజలలోకి తీసు కెళ్లాలని ఇండియా కూటమి భావిస్తుంది. పార్టీలు ప్రభుత్వాలు రాజకీయాల కోసం కాకుండా ప్రజలకోసం నిజాయితీగా అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేస్తే భారత్‌ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి 2047వరకు వేచి చూడవలసిన అవసరంలేదు. నవభారత నిర్మాణం కోసం నూతన ప్రభుత్వం కోసం వేచి చూద్దాం.**



డాక్టర్‌ తిరునహరి శేషు

సరిగ్గా ఎండలు మండేకాలంలో 2024ఏప్రిల్‌ మాసంలో 18వ లోక్‌సభ ఎన్నికలు దేశంలో వేడి పుట్టించబోతున్నాయి. ఒక దశాబ్దకాలం పాటు కొనసాగిన తన పాలనపై మోడీ ప్రజల తీర్పుకోరబోతుంటే కొత్తగా ఏర్పాటైన ఇండియా కూటమి మోడీని హ్యాట్రిక్‌ విజయం సాధించకుండా అడ్డుకోవాలని రాజకీయ వ్యూహాలను రూపొందించుకుంటున్నవేళ రాబోయే లోక్‌సభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకోబోతున్నాయి. యూపిఏ, ఎన్డీయేకి ఒక దశాబ్దకాలంపాటు అవకాశం ఇచ్చిన ఓటర్లు రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ఎవరికి అవకాశం ఇవ్వబోతున్నారు? గత రెండు లోక్‌సభ ఎన్నికలలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాలసినపూర్తి మెజార్టీని సాధించిన బిజెపి మరొకసారి మెజార్టీ సాధిస్తుందా లేక ఇండియా కూటమి అధికారంలోకి రాగలుగుతుందా అనే చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతుంది. 2014 లోక్‌సభ ఎన్నికలలో యూపిఏ 10 సంవత్సరాల పాలనపై ప్రజా వ్యతిరేకతతోపాటు అవినీతి ప్రధాన అంశంగా 2019 లోక్‌సభ ఎన్నికలలో జాతీయవాద హిందుత్వ అజెండా ప్రధాన అంశంగా ఎన్నికలను ప్రభావితం చేసి గెలుపు ఓటములను నిర్ణయిస్తే2024 లోక్‌సభ ఎన్నికలకు మాత్రం ఏకూటమికి ఆ స్థాయి ప్రచారాస్త్రాలు కనపడకపోవడం వలన ఎన్నికలలో ఎవరు గెలుస్తారనే అంశంపై స్పష్టత కొరవడిందనే చెప్పాలి. కానీ రాబోయే లోక్‌సభ ఎన్నికలలో అధికారం కోసం రెండు కూటములు బలంగా ఎన్నికల రణక్షేత్రంలో తలపడబోతున్నాయనే ఛాయలు స్పష్టంగా కనపడుతున్నాయి.లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ, మిజోరం, రాజస్థాన్‌, మధ్యప్రదేశ్‌, ఛత్తీస్‌గఢ్‌ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో పార్టీల గెలుపు ఓటములు లోక్‌సభ ఎన్నికలను కూడా ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు. కాబట్టి ఈ ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోవడానికి ఒక సానుకూలమైన రాజకీయ వాతావరణాన్ని కల్పిస్తుంది అనటంలో సందేహం లేదు. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత గెలవటం మరిచిపోయిన కాంగ్రెస్‌ పార్టీకి హిమాచల్‌ప్రదేశ్‌, కర్ణాటక, శాసనసభ ఎన్నికలలో గెలుపు రాజకీయంగా ఆ పార్టీకి జీవనం పోసినాయనే చెప్పాలి. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపై కాంగ్రెస్‌పార్టీ సాధించిన విజయాన్ని అంత తేలికగా కొట్టిపారేయలేం. శాసనసభ ఎన్నికలు జరగబోతున్న ఐదురాష్ట్రాల్లో తెలంగాణ మిజోరాంలో ప్రాంతీయ పార్టీలైన బిఆర్‌ఎస్‌ మిజోనేషనల్‌ ఫ్రంట్‌ అధికారంలో ఉంటే రాజస్థాన్‌, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్‌ మధ్యప్రదేశ్‌లో బిజెపి అధికారంలో ఉన్నాయి. రాజస్థాన్‌ ఛత్తీస్‌గఢ్‌, మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెస్‌ బిజెపిలు ముఖాముఖి తలపడుతుంటే తెలంగాణ మిజోరం రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు బలంగా కనిపిస్తున్నాయి. ఈ ఐదు రాష్ట్రాలలో 85లోక్‌సభ స్థానాలు ఉంటే 65 లోక్‌సభ స్థానాలు బిజెపి చేతిలోనే ఉన్నాయి. కేవలం ఆరు లోక్‌సభస్థానాలు మాత్రమే కాంగ్రెస్‌చేతిలో ఉన్నాయి. అంటే 2019లో జరిగిన శాసనసభ ఎన్నికలలో రాజస్థాన్‌, మధ్యప్రదేశ్‌, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్‌ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటుచేసినా మెజార్టీ లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడంలో కాంగ్రెస్‌పార్టీచతికిలపడింది. కాబట్టి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌బలం పుంజుకోవాలంటే ఈ ఐదురాష్ట్రాలలో మెజార్టీ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ గెలవాల్సిన అవసరం ఉంది. బిజెపి కూడా తన పూర్వపుబలాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచితీరాలి. కాబట్టి ఈ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపు అటు కాంగ్రెస్‌కి ఇటు భారతీయ జనతా పార్టీకి జవన్మరణ సమస్యగా మారిపోయిందనే చెప్పాలి. 2024లోక్‌సభ ఎన్నికలలోమూడోసారి మోడీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవడంతోపాటు కాంగ్రెస్‌ బలపడాల్సిన అవసరాన్ని గుర్తించిన కాంగ్రెస్‌ పార్టీ నాయకత్వం గెలుపు కోసం అన్ని పార్టీల కంటే ముందుగానే అస్త్రాలను సిద్ధంచేసుకున్నట్లుగా కనపడుతుంది.



కాంగ్రెస్‌ పార్టీ తాను ఒంటరిగా బిజెపిని ఓడించలేమని గ్రహించి యుపిఏ భాగస్వామ్య పార్టీలతో పాటుబిజెపిని వ్యతిరేకిస్తున్న విపక్ష పార్టీలతో కలిసి 26 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది.ఇండియా కూటమికిపోటీ బిజెపి కూడా 38పార్టీలతో ఎన్డీయే కూటమిని మరింత బలోపేతం చేయాలని ప్రయత్నిస్తుంది. పార్టీల సంఖ్యాపరంగా కాకుండా రాజకీయంగా చూస్తే ఎన్డీయే కూటమి కంటే ఇండియా కూటమి బలంగా కనిపిస్తుంది. ప్రస్తుతం17వ లోక్‌సభలో ఇండియా కూటమికి 15మంది ఎంపిల బలం,ఎన్డీయే కూటమికి 330మంది ఎంపిల బలం కలిగి ఉన్నాయి. కానీ 18వ లోక్‌సభ ఎన్నికలలో ఈ బలాబలాలలో మార్పులు వచ్చే అవకాశం లేకపోలేదు. ఉత్తరప్రదేశ్‌, మధ్యప్రదేశ్‌, రాజస్థాన్‌,కర్ణాటక, గుజరాత్‌,బీహార్‌, పశ్చిమబెంగాల్‌, మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్‌ లాంటి పది రాష్ట్రాల నుండి బిజెపి ప్రస్తుత లోక్‌సభలో 244 మంది ఎంపిల బలాన్ని కలిగి ఉంది.కానీ రాబోయే ఎన్నికలలో బిజెపి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌,రాజస్థాన్‌,బీహార్‌, కర్ణాటక, హర్యానా, జార్ఖండ్‌లలో తన ఎంపి స్థానాలను కోల్పోయే అవకాశాలు కనపడుతున్నాయి. ప్రస్తుతానికైతే బిజెపి యూపి, గుజరాత్‌లలో మాత్రమే బలంగా కనిపిస్తుంది.ఒకవేళ సమాజ్‌వాది పార్టీ లోక్‌సభ ఎన్నికలనాటికి యూపిలో మరింత బలపడితే బిజెపికి రాజకీయంగా మరింతనష్టం జరుగుతుంది.అలాగే గుజరాత్‌లో కాంగ్రెస్‌ ఆమ్‌ఆద్మీపార్టీల మధ్య పొత్తుకుదిరితే గుజరాత్‌ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో స్వీప్‌ చేసిన భారతీయ జనతాపార్టీకి ఈసారి ఆపరిస్థితి ఉండకపోవచ్చు. మరొకవైపు మధ్యప్రదేశ్‌, రాజస్థాన్‌, కర్ణాటకలలో ఉన్న 82 లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్‌ తన లోక్‌సభ స్థానాలసంఖ్యను పెంచుకోగలిగితే బిజెపికి నష్టం జరుగుతుంది. ప్రస్తుత లోక్‌సభలో ఈ మూడురాష్ట్రాల నుండికాంగ్రెస్‌ ప్రాతినిధ్యం కేవలం రెండు లోక్‌సభ స్థానాలకే పరిమితం. ఇండియా కూటమిలోని కాంగ్రెస్‌ పార్టీ సమాజ్‌వాదిపార్టీ ఆర్జెడి తమ లోక్‌సభ స్థానాలను పెంచు కొని టిఎంసి,డిఎంకే శివసేన జెడియులు తమ లోక్‌సభ స్థానాలను నిలబెట్టుకుంటే ఇండియా కూటమి ఎన్డీయేకిబలమైన పోటీదారుగా నిలబడే అవకాశం లేకపోలేదు. ఉత్తరాన యూపి, ఎంపి రాజస్థాన్‌,హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లో తూర్పున మహారాష్ట్ర,గుజరాత్‌లో బిజెపికి లోక్‌సభ స్థానాలు తగ్గే అవకాశం ఉంది. అలాగే దక్షిణాదిలో బిజెపి తనపూర్వపు బలాన్ని కోల్పోవడమేకాదు పుంజుకునే అవకాశం లేకపోవడం వలన బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీ సాధించలేకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఒక జాతీయ సర్వేసంస్థ ప్రకారంగా ఎన్డీయే కూటమికి 255లోక్‌సభ స్థానాలు ఇండియా కూటమికి 225లోక్‌సభ స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని చెబుతుంది. ఒకవేళ అదే నిజమైతే తటస్థ పార్టీలుగా వ్యవహరిస్తున్న వైఎస్‌ ఆర్‌ కాంగ్రెస్‌ పార్టీ బిజూ జనతాదళ్‌, భారత రాష్ట్రసమితి పార్టీలు ప్రభుత్వ ఏర్పాటులో కీలకం కాబోతున్నాయి. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల కంటే రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్ష కూటమి బలంగా కనిపిస్తుంది.విపక్ష ఇండియా కూటమిలో పార్టీల మధ్యవైరుధ్యాలు ఉన్నప్పటికీ ఎన్నికల నాటికి అవి సర్దుకోవచ్చు. ఒకవేళ సర్దుకోకపోయినా ఆ వైరుధ్యాల ప్రభావం పెద్దగా కూటమి విజయ అవకాశాలను దెబ్బతీయకపోవచ్చు.విపక్ష ఇండియా కూటమి బలంగా కనిపిస్తున్నా ఈ కూటమి నుండి మోడీని దీటుగా ఎదుర్కొనే నాయకుడు ఎవరనే ప్రశ్న ఉత్పన్నమవ్వటమే కాదు ఈప్రశ్నకు ఇప్పటికిప్పుడు సరైన సమాధానంకూడా దొరకటం లేదు. మోడీకి ప్రత్యామ్నాయంగా నిలబడేసరితూగే వ్యక్తిఇండియా కూట మిలో కనిపించడం లేదు కానీ దేశవ్యాప్తంగా పాపులారిటీ కలిగిన రాహుల్‌గాంధీ, నితీష్‌కుమార్‌ స్టాలిన్‌లాంటి నేతలు ఇండియా కూట మిలో అనేకమందిఉన్నారు.ఇక ఇండియా కూటమిలో మోడీకి ధీటైన ప్రధానమంత్రి అభ్యర్థులుగా నితీష్‌ కుమార్‌, ఎంకె స్టాలిన్‌ తెరపైకి వచ్చే అవకాశం ఉంది. వీరిద్దరిలో స్టాలిన్‌ ఆమోదయోగ్యమైన వ్యక్తి గా కనిపించవచ్చు. మోడీ పది సంవత్సరాల పాలనపై ప్రజలకి అసంతృప్తి కలిగితే మరొక ఎనిమిది నెలల తరువాత భారతదేశానికి కొత్త ప్రధాని వచ్చే అవకాశం లేకపోలేదు. మోడీ వైఫల్యాలతోపాటు విభజన రాజకీయాలు హిందుత్వ అజెండా, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, కార్పొరేట్‌ శక్తులకు దేశసంపదను దోచిపెట్టడం అదుపులోకి రాని ద్రవ్యోల్బణం, రైతు సమస్యలు, మణిపూర్‌ హింస లాంటి అంశాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని ఇండియా కూటమి భావిస్తుంది.పార్టీలు ప్రభుత్వాలు రాజకీయాల కోసం కాకుండా ప్రజలకోసం నిజాయితీగా అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేస్తే భారత్‌ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి 2047వరకు వేచి చూడవలసిన అవసరంలేదు. నవభారత నిర్మాణం కోసం నూతన ప్రభుత్వం కోసం వేచి చూద్దాం. ●

# 'బ్రిక్స్‌' బంధం బలపడేనా?

కనుమ ఎల్లారెడ్డి

బ్రిక్స్‌ అంటే ఐదు దేశాల కలయిక. ఇవన్నీ ఒక కూటమిగా ఆవిర్భవించాయి.అవి బ్రెజిల్‌, రష్యా,ఇండియా, చైనా, సౌత్‌ ఆఫ్రికా. ముందు నాలుగు దేశాలే ఉండగా ఐదో దేశంగా 2010 ఏప్రిల్‌లో సౌత్‌ ఆఫ్రికా చేరడంతో బ్రిక్‌ బ్రిక్స్‌గా మారింది. బ్రిక్‌ 2006లో ఏర్పడింది. తదుపరి సౌత్‌ ఆఫ్రికా చేరడంతో 2010లో బ్రిక్స్‌గామారింది. దీని ప్రధానకార్యాలయం చైనాలోని షాంఘైలో ఉంది.ఇక కొద్ది రోజుల్లో బ్రిక్స్‌ సమావేశం జరగనుంది. బ్రిక్స్‌లో చేరడానికి ఇరాన్‌ సైతం ఉత్సాహపడుతోంది. దాదాపు పది, పదకొండు దేశాలు బ్రిక్స్‌లో చేరడానికి ఉవ్విళ్లూరుతున్నాయి. చేరడం బాగానే ఉంది. బ్రిక్స్‌ ఆశయాలు నెరవేర్చడానికి కూడా ముందుండాలి. ఏదో ఒకదానిలో చేరామా అనే మిషపోవాలి. నేడు చాలా దేశాలు అదే పరిణామక్రమంలోనే ఉన్నాయి. ఈ నెలలో జరగబోయే చర్చలలో అంతర్జాతీయ, ప్రాంతీయ, పరస్పర ప్రయోజనం మొదలగు అంశాల్లో చర్చ ఉంటుంది. అంతర్జాతీయ స్థాయిలో ఒకదేశం మరో దేశం పట్ల గౌరవభావం, సౌభ్రాతృత్వం ఉండాలి. ప్రాంతీయ అంటే ఆయా దేశాలలోని కొన్ని ప్రాంతాలు అభివృద్ధికి వీలుగా ఉండే అక్కడ ప్రయోజనం కొరకు ఆయా దేశాలతో సంబంధాలకొరకు చర్చ జరుగుతుంది. ఇందు నిమిత్తమే బ్రిక్స్‌దేశ సభ్య దేశమైన రష్యా, ఇరాన్‌తో సంబంధం బలోపేతం చేసుకొనుటకు వాణిజ్య,రవాణా రంగాలలో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకొనుటకు చేతులు కలిపాయి. ఈ విషయంపై ఇరాన్‌ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ,రష్యా అధ్యక్షుడు పుతిన్‌,తెలిఫోన్‌ చర్చలు జరిపారు. రెండు దేశాలు తమ మధ్య సహకారం బలపడాలని కోరుకుంటున్నాయి. ఇరాన్‌లోని షారాఫ్‌ మసీదుపై గుర్తు తెలియని దుండగుల దాడికి పుతిన్‌ సానుభూతి వ్యక్తంచేశాడు. ప్రస్తుతం బ్రిక్స్‌లోఉన్న ఐదు దేశాలు బలమైనవే.అయితే ఇటీవల రష్యా, చైనాతో అంటకాగుతోంది. భారత్‌, రష్యా దేశాల మధ్య స్నేహ సంబంధాలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఈసారి సదస్సుకు చైనా, ఇండియా, నేతలు పరస్పరం కలిసే అవకాశంఉంది. దక్షిణ ఆఫ్రికా అధ్యక్షుడు సిరిల్‌ రామపోస్‌ ఆహ్వానం మేరకు బ్రిక్స్‌ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ హాజరు అవుతున్నట్లు చైనా విదేశాంగ ప్రతినిధి హువాచున్‌ యింగ్‌ వెల్లడిచేశారు. బ్రిక్స్‌సదస్సులో పశ్చిమ దేశాలపైన చర్చలు సాగవచ్చు.రష్యా, చైనా, దౌత్యపరఅంశాలపై చర్చలుకూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఉక్రెయిన్‌తో రష్యాచేస్తున్న యుద్ధంపై సదస్సులో ఒక కార్యాచరణ ప్రారంభించాలి.బ్రిక్స్‌లో దేశాలు సయోధ్యగా ఉంటేనే ఆ దేశాలు చర్చించే అంశాలు నెరవేరుతాయి.ఆయా దేశాలలో లుకలుకలు మొదలైతే సమావేశం జరిగినా అవి మొక్కుబడిగా ఉంటాయి. దక్షిణాఫ్రికాలోని జోహన్స్‌బర్గ్‌లో ప్రస్తుతం బ్రిక్స్‌సమావేశం మూడురోజుల పాటు జరగనుంది. ఆ సదస్సుకు పలు దేశాలు రావాలని నిర్ణయించాయి. బ్రిక్స్‌ సభ్యత్వం కొరకు ఇరాన్‌, వెనిజుల, క్యూబా, ఇండోనేషియా, వియత్నాం, నైజీరియా మొరాకో, అల్జీరియా, బోలివియా, థాయిలాండ్‌ మొదలుగు దేశాలున్నాయి.ఈ దేశాలు చేరడం చాలావరకు బాగానే ఉంది. కాని కొన్ని దౌత్య అంశాలు దేశాల మధ్య ఉన్నాయి. సాధారణంగా బ్రిక్స్‌లో ఆధిపత్యం చైనా వహించాలనే బలమైన కోరిక ఉంది. బ్రిక్స్‌లో చైనా పాచికలు భారత్‌ ముందు సాగవు. అందుకని చిన్న దేశాలను చైనా మచ్చిక చేసుకోవాలనే తలంపుతోఉన్నట్లు భోగట్ట.దేశాలన్నీ చేరితే ఏమి ప్రయోజనం? ముందు ఏదేశమైతే రష్యా, ఉక్రెయిన్‌ యుద్ధం ఆపగలదో అప్పుడు బ్రిక్స్‌కు ఉపయోగం. ఇప్పుడే దాదాపు 10,11దేశాలు బ్రిక్స్‌లో చేరడానికి ఉత్సాహం చూపిస్తున్నాయి. ఈ చిన్నదేశాల వాదన రష్యాపట్టించుకోదు.ఉక్రెయిన్‌కు నచ్చ చెపుతాయి.కానీ ఆచరణలో సాధ్యం కాని విషయం. బ్రిక్స్‌లో దేశాలు బలపడాలంటే ఒక అర్థవంతమైన ప్రణాళికఉండాలి. సదస్సుకు హాజరై సహకారం పెంపొందించుకున్నాం అనే మాట కాకుండా దేశాలన్నీ ఒకే మాట మీద నిలబడాలి. ముందు అంతర్జాతీయ శాంతి ఏర్పడే దిశగా చర్చలు సాగాలి. అంతర్జాతీయ విభజన దేశాల మధ్యచిచ్చు పెట్టి అధోగతిపాలు చేస్తుంది. బ్రిక్స్‌ సదస్సుకు హేమాహేమీ దేశాలు అంటే ప్రస్తుతం ఉన్న దేశాలు, చాలా వరకు చిన్న,చితక దేశాలు హాజరవుతున్నాయి. వాటిలో చాలావరకు తమ రక్షణ కొరకు, భద్రత కొరకు, పెద్ద దేశాలతో దౌత్యం నెరపడానికి ఇష్టం చూపుతున్నట్లు ఉన్నాయి. ఏ దేశాల కూటమి అయినా ముందు అవి చేసే అంశాలపై ఒక ప్రణాళిక విడుదల చేయాలి. దౌత్యపర,వాణిజ్యపర, పరస్పర సహకారం, భాగస్వామ్యం అనే ఊకదంపుడు మాటలతో కాకుండా సమష్టిగా, సమైక్యంగా పోరాడాలి. లక్ష్యం సిద్ధించే వరకు ఒకటిగా ఉండాలి. ఇప్పుడు బ్రిక్స్‌లో దాదాపు 11 దేశాలు చేరుతుండడంతో అది విస్తృతమైంది.అయితే దేశాలు సఖ్యతగా లేకుంటే యుద్ధ వాతావరణం ఏర్పడుతుంది. బ్రిక్స్‌సదస్సులో రష్యా, ఉక్రెయిన్‌ యుద్ధం నిలుపుదల చేసేవిధంగా అందరూ ఆమోదించాలి.●

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగనభట్ల

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరు అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు, ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టిగడ్డలా ఉంటుంది భూమి. భూమి మీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు, గాలి తరువాత ముఖ్యమైనది నీరు. నీరు మూడు రూపాలలో ఉంటుంది. ఘనరూపం అంటే మంచు గడ్డల రూపంలోనూ, ద్రవ రూపంలో అంటే సముద్రాలు, నదులు, తటకములు మొదలైనవి, వాయురూపంలో భూమండలంపై 71 శాతానికిపైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థాలతోను, విషపూరిత రసాయన పదార్థాలతోను నీరు కలుషిత మవుతున్నది. అలా కలుషితమైన జలము, జలచక్రం ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థాలను, అనగా రసాయన పదార్థాలను కూడా కలుపుకొని వాయురూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్షరూపంలో, తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినప్పుడు రంగులలో వర్షం కురవడం, ఆమ్లవర్షాలు కురవడం, సర్వసాధారణం. దాంతో ప్రకృతికి అపార నష్టం జరుగుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి. ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త ద్రావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవరసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచినీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహుదూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి తాగునీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం.




మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిణామంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99 శాతం ఉన్నది ఉప్పునీరే. ఇది 97 శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి పనికొచ్చే నీరు ఒక శాతం మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86శాతం, నదుల్లో 0.02శాతం ఉండగా మిగిలినవి భూగర్భజలాలు. ప్రపంచవ్యాప్తంగా తాగడానికి ఉపయోగపడే నీరు 0.3 శాతం మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా నీటిని వృధా చేస్తున్నాం. నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ (కెమికల్‌ బాత్‌) వాటితోనే స్నానాలు చేస్తారని, దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని తలంటుకోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడిగుండుతో జీవిస్తారనీ, స్త్రీ, పురుషులందరూ రోజూ తల షేవ్‌ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు. భారత్‌తో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు, నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. భారత చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించుకోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసుకనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృధా చేయడం సృష్టికి,భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం,వృధాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం, తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి. ●



గుంటూరు వార్త



# పల్నాడు జిల్లాలో వైకాపా విజయ దుందుబి మోగించాలి

## : ఎం.పి. విజయసాయిరెడ్డి

**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో వైఎస్సార్‌సీపీ విజయ దుందుబి మోగించాలని, ప్రతి నియోజకవర్గంలో బంపర్ మెజార్టీలు సాధించాలని ఎం.పి.విజయసాయిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఎమ్మెల్యేలు, మంత్రులతో ఆయన విడివిడిగా సమీక్ష నిర్వహించారు. ఏడు నియోజకవర్గాలలో పార్టీ చాలా బలంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించే బాధ్యత ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలపై ఉందని సూచించారు. టిడిపి చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని, అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఎం.పి.విజయసాయిరెడ్డి అన్నారు. 2019లో జిల్లాలో ఏ విధంగానైతే విజయాలు ఆయా నియోజకవర్గాలలో వచ్చాయో అవే ఫలితాలను 2024లోనూ తీసుకువచ్చే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించాలన్నారు. రీజనల్ కోఆర్డినేటర్‌గా అన్ని నియోజకవర్గాలకు సంబంధించి చేసిన సమీక్ష సంతృప్తిగాను, ఉత్సాహంగానూ కొనసాగినట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో ప్రస్తుతం పార్టీ పరిస్థితి, సంస్థాగత నిర్మాణం, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. ఏడు నియోజకవర్గాలతో పాటు ఎం.పి.స్థానాన్ని ఖచ్చితంగా గెలవాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు పూర్తిగా అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. అల్లర్లు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలను టిడిపి చేస్తుందని ఎం.పి.విజయసాయిరెడ్డి తెలిపారు. సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజని, జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ చీఫ్‌విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావు, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, మర్రి రాజశేఖర్‌లతో ఆయన విడివిడిగా సమీక్షించారు.



## నవశకానికి ఇస్రో నాంది: లోకేష్

**అమరావతి, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రయాన్-3 విజయవంతం అవధుల్లేని ఆనందం కల్గించిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మన దేశానికి చందమామ అందిన రోజుని తీసుకొచ్చి సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు.. ఇస్రో తొలిసారిగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై భారతదేశం విక్రమ్ ల్యాండర్ దింపి నవశకానికి నాంది పలికిందన్నారు.. ఈ అద్భుతమైన విజయానికి కారకులైన ఇస్రో శాస్త్రవేత్తలకు, భాగస్వాములైన అందరికీ అభినందనలు అని పేర్కొన్నారు.



## ఎదురుమొండి దీవుల్లో విస్తృత పర్యటన

**మచిలీపట్నం, ఆగస్టు 23, ప్రభాత వార్త :** పిల్లలను పనులకు కాదు.. చదువుకోవడానికి పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఆయన బుధవారం అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబుతో కలిసి నాగాయలంక మండలంలోని ఎదురుమొండి దీవుల్లో విస్తృతంగా పర్యటించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పాఠశాలలో ఉన్న ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఎదురుమొండిలోని పి.హెచ్.సిలో వివిధ విభాగాలు పరిశీలించి, రికార్డులు తనిఖీ చేసి, ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ ఆసుపత్రిలో సరైన వైద్యం అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. లంకా గ్రామాలు తరుచూ సందర్శించి గర్భవతులు, బాలింతలు, పిల్లలు, వృద్ధులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, పాము కాటు మందు అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్యశ్రీ పథకం కింద కూడా చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా నాచుగుంట గ్రామంలో చేపట్టిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల సమస్యలను శాసనసభ్యులు రమేష్‌బాబు తమ దృష్టికి తీసుకొచ్చారని, సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టాలో చర్చించి వాటిని విజయవంతంగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు ప్రసంగిస్తూ ఎదురుమొండిలో రూ.143 కోట్ల బ్రిడ్జి మంజూరైందని, త్వరలో టెండర్ల దశ పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామని, నాచుగుంటలో ప్రధాన రహదారి అభివృద్ధి, పంటు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, లంక గ్రామాల ప్రజలకు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మన్ కదవకొల్లు నరసింహారావు, జడ్‌పిటిసి మోకా బుచ్చిబాబు, డివిజనల్ ఫారెస్ట్ అధికారి రవిశంకర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ 3 విజయవంతం భారతదేశానికి అరుదైన కీర్తి కిరీటం

### -గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, ఆగష్టు 23, ప్రభాతవార్త :** కోట్లాది భారతీయు కల నెరవేరిందని, వ్యోమనౌక చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిందని, చంద్రయాన్ 3విజయం భారతదేశానికి అరుదైన కీర్తి కిరీటమని గుంటూరు పార్లమెంట్ సభ్యులు పేర్కొన్నారు. చంద్రయాన్ 3సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ విజయవంతం కావడంతో జయదేవ్ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ శ్రీహరికోటలోని షార్ ప్రయోగ వేదిక నుంచి రోదసీలోనికి దూసుకెళ్ళిన చంద్రయాన్ 3 చంద్రుడి పై సాఫ్ట్ ల్యాండ్ అయ్యి ప్రపంచ రికార్డు సాధించిందని తెలిపారు. ప్రయోగం విజయవంతంతో భూమి ఉపగ్రహం చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన ఏకైక దేశంగా భారత్ నిలిచి చరిత్ర లిఖించిందని తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తల ఘనత అందనంత ఎత్తుకు ఎదిగిందని, ఇస్రో ప్రపంచంలోనే గొప్ప అధ్యాయన, ప్రయోగ కేంద్రంగా నిలిచి అంతరిక్ష ప్రయోగాలకు కొత్త దిక్సూచిగా నిలవడమే కాక, అనేక ఆర్థిక ప్రయోజనాలకు ఇది బాటలు వేసిందన్నారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి మరెన్నో ప్రయోగాలకు స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు. చంద్రయాన్ 3 విజయవంతం అయ్యి పరిశోధనా రంగంలో మరో కీలకమైలురాయిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలు, టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ సిబ్బందికి, ఇంతటి ప్రయోగానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## బ్రెయిన్ సర్జరీల్లో టెక్నాలజీ పాత్ర కీలకం

### -నానాటికి పెరుగుతున్న మెదడు సంబంధిత వ్యాధులు -సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ భవనం

**గుంటూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** బ్రెయిన్ సర్జరీల నిర్వహణలో ఆధునిక టెక్నాలజీ పాత్ర కీలకంగా మారిందని సీనియర్ న్యూరో సర్జన్ బ్రింద హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని బ్రింద న్యూరో సెంటర్లో ఇంజనీరింగ్ విద్యార్థులకు న్యూరో నావిగేషన్, ఇంజనీరింగ్ టు మెడిసిన్ అనే అంశం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ను వినియోగించి మెదడు సమస్యలు త్వరగా ఎలా కనుగొంటారనే విషయాలపై వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హనుమ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధునాతన న్యూరో నావిగేషన్ విధానం ద్వారా మెదడులో సమస్య ఉన్న ప్రాంతాన్ని గుర్తించి ఖచ్చితత్వంతో సర్జరీలు విజయవంతంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని స్పష్టంచేశారు. అలాగే రానున్న కాలంలోఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ వైద్యరంగంలో ముఖ్యభూమిక పోషించనుందని స్పష్టంచేశారు. కెఎల్ వర్సిటీ ప్రొఫెసర్ చాన్సలర్ జగన్నాధరావు మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్పటల్లో ప్రాక్టికల్స్ నిర్వహించమన్నారు. బ్రెయిన్ సర్జరీలు ఏ విధంగా చేస్తారనే విషయాలు వర్క్‌షాప్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ తారక్‌నాథ్, అసోసియేట్ ప్రొఫెసర్ వసుధ, రెడియాలజిస్ట్ డాక్టర్ జమ్ముల అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి

**గుంటూరు క్రైమ్, ఆగష్టు 23, ప్రభాతవార్త :** సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్ ముందుగా ఆయన చిత్రపటాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుపేద రైతు కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుంటూ, ఆంధ్ర రాష్ట్రా నికి మొదటి ముఖ్యమంత్రైనా ఆయన జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శం. భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావ డానికి చేపట్టిన అనేక ఉద్యమాల్లో పాల్గొని దేశం పట్ల తన భక్తిని చాటిన గొప్ప సమరయోధుడు మన ప్రకాశం పంతులు, మద్రాసులో సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ కి ఎదురుగా ధైర్యంగా ఛాతీ చూపించిన ఆంధ్రకేసరి అని పేరు పొందారు. ఆ మహానీయుని పోరాట పటిమను, కార్యదక్షితను, ప్రజాసేవ చేయాలనే ఆయన సంకల్పాన్ని నెమరు వేసుకుంటూ మనం ముందుకు వెళ్ళాలి, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయ పాత్ర పోషించి, ఆంధ్రుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. ఆంధ్రరాష్ట్రానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని పండుగగా ప్రకటించడం చాలా సంతోషదాయకం, ఆ మహానీయుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, ఆయన విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయ తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ ఆరీఫ్ హాపీజ్తఓ పాటు, లా అండ్ ఆర్డర్ జిల్లా అదనపు ఎస్పీ కె.శ్రీనివాసరావు, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ అదనపు ఎస్పీ కె.కోటేశ్వరరావు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్‌రావు, స్పెషల్ బ్రాంచ్, సిఐలు బాలసుబ్రహ్మణ్యం శ్రీనివాసరావు, ఆర్ఐ లు రాజారావు, రాఘవయ్య, థామస్‌రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## జయహో భారత్...సాహో ఇస్రో

**గుంటూరు విద్య, ఆగస్టు 23, ప్రభాతవార్త :** వినూత్న రీతిలోవిక్రమ్ ల్యాండర్‌కు ఆల్‌ది బెస్ట్ టు విక్రం ల్యాండర్ అంటూ ఆంగ్ల అక్షరమాలలో విద్యార్థులు కూర్చొని వెంగళరావు నగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్ (88) చిల్డ్రన్స్ ప్రదర్శించిన తీరు స్థానికులనే కాక విద్యాశాఖ అధి కారు కూడా ఎంతగానో ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ 3 ప్రయోగంలో భాగం, చంద్రుడిపై చంద్రయాన్-3 లాండర్, సాఫ్ట్ లాండింగ్ విజయవంతం అయిన సందర్భంగా భారత దేశ ఖ్యాతి ప్రపంచస్థాయిలో కీర్తి ప్రతిష్టలకు చేరింది. ఈ సందర్భంగా అహర్నిశలు కష్టపడిన ఇస్రో శాస్త్రవేత్తలకు హర్షధ్వానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి ప్రయోగాల మరిన్ని చేపట్టి భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింప చేయాలని విద్యార్థి ఉపాధ్యాయ లోకం కోరుకుంటుంది. ఈ సందర్భంగా పాఠశాల విద్యాకమిటీ సభ్యులు, చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహ ఉపాధ్యాయులు ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

## వివిటి ఏపి విశ్వవిద్యాలయంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్ చైన్ ప్రారంభం

**మంగళగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** వివిటి ఏపి విశ్వవిద్యాలయంలో ఐడిఎస్ ఇన్ఫర్మేషన్ డేటా సిస్టమ్స్ సహకారంతో బుధవారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్ చైన్ ప్రారంభించారు. కార్యక్రమానికి అతిధులుగా ఫౌండర్ మరియు చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్, వైస్‌ప్రెసిడెంట్, ఇన్ఫర్మేషన్ డేటా సిస్టమ్స్ అరవింద్ ఓరుగంటి, సునీల్ యడవల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిటి ఫౌండర్ చాన్సలర్ డాక్టర్.జి.విశ్వనాధన్ మాట్లాడులూ ఇన్ఫర్మేషన్ డేటా సిస్టమ్స్ సహకారంతో బ్లాక్ చెయిన్‌లో భారతదేశంలోనే మొట్టమొదటి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను వివిటి ఏపి విశ్వవిద్యాలయంలో స్థాపించడం ఆనందంగా ఉందన్నారు. అరవింద్ వోరుగంటి మాట్లాడుతూ వివిటి ఏపి విశ్వవిద్యాలయం లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా భారత్ బ్లాక్ చైన్ యూనివర్సిటీ ఇండ స్ట్రీ క్లస్టర్‌లో భాగంగా 5అప్లైడ్ బ్లాక్ చైన్ సెంటర్‌లలో ఒకటని తెలిపారు. వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్‌వి కోటారెడ్డి మాట్లాడుతూ వర్సిటీ పరిశోధనల్లో ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. బిజినెస్ హెడ్, ఇన్ఫర్మేషన్ డెటా సిస్టమ్స్ సునీల్ యడవల్లి మాట్లాడుతూ వివిటిలో ఐడిఎస్ సహకారంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేయడం చాల సంతోషంగా ఉందన్నారు. తాను వివిటి పూర్వ విద్యార్థినని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ట్రస్టీ వివిటి-భోపాల్ రమణీ బాలసుందరం, ఏపి వివిటి రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ ప్రదీప్‌రెడ్డి, డాక్టర్ ప్రభా సెల్వరాజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## సంరక్షణకు మారుపేరుగా పారాచూట్

**విజయవాడ, ఆగష్టు 23, ప్రభాత'వార్త' :** ఎన్నో ఏళ్ల తరబడి మహిళలకు నమ్మకమైన మారికోస్ పారాచూట్ అడ్వాన్స్‌డ్ తరతరాలుగా చక్కని సంరక్షణ పోషణకు మారుపేరుగా కొనసాగుతూ పారాచూట్ అడ్వాన్స్‌డ్ బేబి శ్రేణిని ఆవిష్కరించింది. శిశువుల రక్షణలో మసాజ్ ఆయిల్, పోషణతో కూడిన సబ్బు, షాంపు, లోషన్, క్రీమ్, రిఫ్రెషింగ్ పౌడర్లు ఈ శ్రేణి ఉత్పత్తులు ఆరు ఆలోచనాత్మకంగా శిశువు సున్నితమైన చర్మానికి సరైన సంరక్షణను అందించడానికి రూపొందించబడి 100శాతం కోకోనట్ ఆయిల్ యొక్క గుణాలతో సమృద్ధిగా ఉంది.

## యువగళం విజయవంతం

**ఎ కొండూరు, ఆగష్టు 23, ప్రభాత'వార్త' :** కృష్ణాజిల్లా గన్నవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర బహిరంగసభకు లక్షలాదిగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు తరలిరావడం బహిరంగసభ సక్సెస్ కావడం పట్ల తిరువూరు నియోజకవర్గంలోని 4 మండలాల పార్టీ శ్రేణుల్లో కార్యకర్తల్లో మంచి జోష్ నింపిందని ఎ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు బుధవారం మీడియా సమావేశంలో అన్నారు. ఈ యువగళం ప్రజావాహినితో 2024లో రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టేది తెలుగుదేశం పార్టీయేనని తిరిగి చంద్రబాబు సిఎంగా చేయాలనే ఆకాంక్ష ప్రజల్లో బడుగు బలహీన వర్గాల్లో ప్రజల్లో నెలకొని ఉందని దానికి గన్నవరం లోకేష్‌బాబు యువగళం బహిరంగసభ నాంది పలుకుతుందని కృష్ణారెడ్డి, డేవిడ్‌రాజులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు అభివృద్ధి ముఖ్యంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ ఇంకా ఇతర లిఫ్ ఇరిగేషన్ నిర్మాణం ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగ సమస్య లాంటి సమస్యలు, చంద్రబాబు హయాంలోనే పరిష్కారం అవుతాయని ప్రజలు, నిరుద్యోగ యువత, వైసిపి ప్రభుత్వంలో మోసపోయిన రైతన్నలు ఆశాబావంతో ఉన్నారని, రాబోయే 2024లో రాష్ట్రంలో చంద్రబాబు సిఎం కావడం ఖాయమని, రాష్ట్రంలో శాంతిభద్రతలు, మహిళలపై లైంగికదాడులు, హత్యాచారాలు, ఎస్సీ ఎస్టీ బిసి ముస్లీం వర్గాల ప్రజలకు రక్షణ వారి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం అని ప్రజలు భావిస్తున్నారని కృష్ణారెడ్డి, డేవిడ్‌రాజు పేర్కొన్నారు.

## 75ఏళ్ల వేడుకగా డ్రీమ్ డ్రైవ్

**విజయవాడ, ఆగష్టు 23, ప్రభాత'వార్త' :** అశోక్ లేలాండ్ 75ఏళ్ల వేడుకను పురస్కరించుకుని నిర్వహిస్తున్న డ్రీమ్‌డ్రైవ్‌లో భాగంగా అశోక్‌లేలాండ్‌కు చెందిన బడా దోస్త్ పార్టనర్ సూపర్ 914 వాహనాలు నగరానికి చేరుకున్నాయి. కోల్‌కతా నుండి ప్రయాణం చేస్తూ విజయవాడకు చేరుకున్న ఈ వాహనాలు హైదరాబాద్ వైపు చేరుకుంటాయి. ఈ డ్రైవ్ హోసూర్ వద్ద నున్న తయారీ కర్మాగారంలో ముగుస్తుంది. ఈ ప్రయాణంలో కర్నూలు, ఒంగోలు, కృష్ణగిరి, కడపలను కూడా కవర్ చేస్తుంది. మొత్తం 10 వాహనాలతో మొదలైన ఈ డ్రీమ్ డ్రైవ్ ఐదు వేర్వేరు మార్గాల్లో దేశం నలుమూలలా ప్రయాణిస్తోంది.

## రసాయన శాస్త్రంలో పరిశోధనలు, అవకాశాలపై అతిధోపన్యాసం

**మచిలీపట్నం టౌన్, ఆగష్టు 23, ప్రభాత వార్త :** కృష్ణా యూనివర్సిటీ నందు బుధవారం రసాయశాస్త్ర విభాగంలో పరిశోధనలు, అవకాశాలపై ఆచార్య నాగార్జున యూనవర్సిటీ ప్రొఫెసర్ డి.రామచంద్రన్ ఉపన్యాసం జరిగింది. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ గొప్ప ఆవిష్కరణలన్నీ నిరంతర పరిశోధనల వలనే సాధ్యమౌతాయని, రసాయన శాస్త్రంలో పరిశోధనలకు అనేక ఆస్కారాలున్నాయని, వాటిపై పరిశోధనలు జరగాల్సిన అవసరాలను తెలిపారు. అంతేకాక ఎమ్.ఎస్.సి పూర్తి చేసిన వారు యూ.జి.సి నెట్ ఉత్తీర్ణులైతే వారికి ఉపకార వేతనాలతో కూడిన పరిశోధనావకాశాలు లభిస్తాయని, ఇంకా కేంద్ర ప్రభుత్వం పరిశోధనలను ప్రోత్సహించడానికి వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రోత్సహకాలు అందిస్తుందని, వాటి గురించి పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. నిరంతర మరియు నాణ్యమైన పరిశోధనలు చేయబట్టే నేడు భారతదేశం చంద్రయాన్ ప్రయోగాన్ని సైతం విజయవంతంగా పూర్తిచేయుటకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. డి.రామశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు రవి, రాంబాబు, అనిల్‌కుమార్, పుష్పలత, పాల్గొన్నారు.

## సోనీ సరికొత్త జెడ్వీ-ఇ1

**విజయవాడ, ఆగష్టు 23, ప్రభాత'వార్త' :** అత్యుత్తమ కంటెంట్ సృష్టి అనుభవం కోసం అధిక పనితీరుతో 35ఎంఎం ఫుల్‌ఫ్రేమ్ ఇమేజ్ సెన్సార్‌తో మార్చుకోగలిగిన లెన్స్ ఫ్లాగ్ కెమెరా లైనప్‌లో ఎగువన ఉంచబడి ఇ-మౌంట్, అధునాతన సాంకేతికత, గొప్పస్థాయి పనితీరు, తక్కువ శబ్దం, అధిక సున్నితత్వంతో కూడిన సినిమాటిక్ చిత్రాలను అందిస్తుందని సోని ఇండియా డిజిటల్ ఇమేజింగ్ బిజినెస్‌హెడ్ ముఖేష్ శ్రీవాస్తవ తెలిపారు.

## ఆంధ్రకేసరి జీవితం ఎందరికో ఆదర్శనీయం

**వీరులపాడు, ఆగష్టు 23, ప్రభాత'వార్త' :** స్వాతంత్ర్య సమరయోధులు కేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకొని స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో ఎ.రవీంద్రరావు బుధవారం స్వతంత్ర్య సమరయోధులు స్వర్గీయ ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయన మొట్టమొదటి పదవిని చేపట్టి మన రాష్ట్రానికి ఎన్నో సంస్కరణలు తెచ్చిన మహాయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని తెలియచేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణానికి చెందిన లేటు గుమ్మడి ధర్మారావు గారి కుమారుడు గుమ్మడి క్రిస్టియన్ రూపస్‌కుమార్ గారికి చెందిన రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.1939/1982రుగా రిజిష్టరు చేసుకున్న విక్రయ దస్తావేజు రీత్యా పొన్నూరు గ్రామ డి.నెం.471/3రు దాఖలా య.0-30ట్లు స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు జిరాక్సు తీసుకొని వస్తుండగా పోయినవి. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు. సెల్ నెం.8977607727.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

SITUATION VACANT

★ URGENT REQUIREMENT FOR FRESHER - Salary 15,000 - 18,000. Office based job. Computer knowledge must. Contact - 7075559623

(Ro.No.23023)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## డ్వాక్రా మహిళలకు న్యాయం చేయాలి

**రేపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మోసపోయిన డ్వాక్రా మహిళల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక సిపియం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో



వారు మాట్లాడుతూ స్థానిక 21వ వార్డులో జరిగిన సమావేశంలో మెప్మా ఆర్పీ ఇతర సిబ్బంది చేతులలో మోసపోయిన పేద మహిళలకు తగిన న్యాయం చేయాలని ఐద్వా డిమాండ్ చేశారు. ఐద్వా సంఘం పట్టణంలో డ్వాక్రా మహిళల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటిని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలుగా షేక్.జహీద్, కార్యదర్శి షేక్.ఆశా, గౌరవ అధ్యక్షురాలుగా ఆర్.నాగమణి, కోశాధికారిగా షభానాసుల్తాన్, ఉపాధ్యక్షులుగా కె.నాంచారమ్మ, షేక్.గౌషియాలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్మాట్లాడుతూ పేద మహిళలను ఒక పథకం ప్రకారం మెప్మా ఆర్పీ మరియు ఇతర సిబ్బంది కొంతమంది ప్రముఖుల అండదండలతో కోటి రూపాయలకు పైగా అక్రమ లోన్లు తీసుకున్నవారిమీద చర్యలు తీసుకునే వరకు మహిళలతో పాటు తాము పోరాటం సాగిస్తున్నామన్నారు. రేపల్లె మెప్మా సిబ్బందిని అరెస్టు చేయాలని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డబ్బులు రికవరీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో డ్వాక్రా మహిళలు, సిపియం నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ వంట మనిషి మృతి

**రేపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త :** స్థానిక 17వ వార్డులో సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో వంట మనిషిగా పనిచేస్తున్న కేతావత్ చిలికి(60) ఈ నెల 21వ తేదీన కాలుజారి క్రింద పడిపోవటంతో తలకు బలమైన గాయమైందని గుంటూరు లలిత హాస్పటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై అబ్దుల్ రజాక్ తెలియచేశారు. మృతురాలు భర్త పీరునాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియచేశారు.

## మునిసిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**రేపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఈ నెల 24వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామి ప్రకారం మున్సిపల్ వర్కర్స్



అందరిని పర్మినెంట్ చేయాలని, సమస్యలు పరిష్కరించకుంటే కలసివచ్చే సంఘాలను కలుపుకొని నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు 010 పద్దు క్రింద వేతనాలు చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా ఛలో విజయవాడ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దనాలశివ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎం.వి.ఎస్.కిషోర్

**తెనాలి, ఆగస్టు 23, ప్రభాత వార్త :** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంఘమైన ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన ఎం.వి.ఎస్.మొబైల్స్ అధినేత కొమ్మూరి కిషోర్‌ను నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాధుప్రతాప్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సాధుప్రతాప్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంఘాలు తెనాలిలో సామాజిక సేవా దృక్పదాన్ని చాటుకుంటున్నాయని ఆ దిశగా ఎం.వి.ఎస్.కిషోర్‌ను తెనాలి ప్రాంతం నుండి రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. అదే విధంగా వేమూరు ప్రాంతానికి చెందిన పూర్ణానంద్‌కు యువజన సంఘం ఈసి మెంబర్‌గా నియామక పత్రాన్ని అందజేశారు.



ఈనెల 27న భీమవరంలో ప్రమాణ స్వీకార మహోత్సవం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానుద్దేశించి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘీయుల్లో చైతన్యం తీసుకువచ్చే దిశగా నాడు కొణిజేటి రోశయ్య ఆర్యవైశ్య మహాసభ ద్వారా అనుబంధ సంఘాలకు ప్రాధాన్యత కల్పించారని, వారు చూపించిన మార్గంలో ఆర్యవైశ్య సంఘాలు సమాజం పట్ల బాధ్యతగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నాయన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఎం.వి.ఎస్.కిషోర్ పదవికి వన్నె తెచ్చే విధంగా తమ కార్యచరణను రూపుదిద్దుకోవాలని కోరారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లా గురునాధ గుప్తా మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఎం.వి.ఎస్.కిషోర్ సేవా దృక్పదానికి ప్రాధాన్యతను ఇచ్చే వ్యక్తి అన్నారు. ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాధుప్రతాప్ ఎం.వి.ఎస్.కిషోర్‌ను రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘంలో నియమించడం అభినందనీయమన్నారు. ఎం.వి.ఎస్.కిషోర్ మాట్లాడుతూ తనకు లభించిన పదవికి వన్నె తెచ్చే విధంగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తన వంతుగా ఆర్యవైశ్య యువజన సంఘాన్ని బలోపేతం చేసే దిశగా, సేవా కార్యక్రమాలను రూపొందించుకుని తగు కార్యచరణకు అందరి సహకారంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘీయులు ఎం.వి.ఎస్.కిషోర్‌కు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో అనేక నియోజకవర్గాల్లో ఆర్యవైశ్య సంఘీయుల బలం ద్వారా గెలుపు ఓటముల కార్యచరణ ఉంటుందని ఆ దిశగా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్య సంఘీయులకు తగు ప్రాధాన్యతను ఇచ్చే విధంగా ఒత్తిడి పెంచడం జరుగుతుందని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రదాన కార్యదర్శి సాధుప్రతాప్ ఈ సందర్భంగా అన్నారు. సంఘీయులంతా సమైఖ్యంగా ఉంటూ సంఘ సమస్యల పట్ల సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘీయులు, కిషోర్ అభిమానులు పాల్గొన్నారు.

## వైకుంఠపురం కార్యాలయంలో శాఖాపరమైన తనిఖీలు

**తెనాలి, ఆగస్టు 23, ప్రభాత వార్త :** శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో వైకుంఠపురంలో బుధవారం దేవాదాయ, ధర్మదాయ శాఖ అడిషనల్ కమీషనర్ టి.చంద్రకుమార్ వార్షిక తనిఖీల్లో భాగంగా ఆలయాన్ని సందర్శించి కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. శాఖపరమైన వార్షిక తనిఖీల్లో భాగంగా ఆలయాన్ని సందర్శించిన అడిషనల్ కమీషనర్ టి.చంద్రకుమార్



రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడంతో పాటు ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. రికార్డుల పరంగా ఆలయ అభివృద్ధి పరంగా సంతృప్తిని వ్యక్తం చేసిన చంద్రకుమార్ భవిష్యత్‌లో ఆలయాభివృద్ధికి తీసుకోవాల్సిన పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ జ్యూయలరీ వెరిఫికేషన్ అదికారి డి.శ్రీనివాసరావు, ఉప కమీషనర్ శ్రీధర్‌రెడ్డి, సి.హెచ్.శ్రీనివాసరావు, ఆలయ సహాయ కమీషనర్ ఎం.తిమ్మానాయుడు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

**తెనాలి, ఆగస్టు 23, ప్రభాత వార్త :**

పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఎపిఎస్ ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నాబత్తుని సత్యనారాయణ మెమోరియల్ ఎపిఎస్ ఆర్టీసి ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ తన తండ్రి పేరిట రిటైర్డ్ ఉద్యోగులు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. విశ్రాంత ఉద్యోగుల ప్రయోజనాల కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, ఆర్టీసి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## అభివృద్ధి నిరోధకులు ఎవరో ప్రజలకు తెలుసు

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధి నిరోధుకులు ఎవరో, ఎవరు అసత్యాలు మాట్లాడుతున్నారో, మాటలు కాకుండా చేతల్లో ఎవరు పనులు చేస్తున్నారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గుర్తెరగాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర చేయలేని అభివృద్ధిని తాను చేస్తున్నాననే అక్కసుతో, అభద్రతాభావంతో, ఫ్రస్టేషన్‌తో నరేంద్రకుమార్ మాట్లాడుతున్నార న్నారు. తాను అసత్యాలు చెప్తున్నానని లేనిపోని మాటాలు



చెప్తూ, అబద్దాలు వల్లిస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు సిద్ధమయ్యావా నరేంద్రా! అని అన్నారు. 25సంవత్సరాలు పదవిలో ఉండి అభివృద్ధి ఎందుకు చేయలేకపోయావో ప్రజలు చెప్పాలన్నారు. నరేంద్రా నిన్ను ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదు అన్న విషయాన్ని తెలుసుకో! టిడిపికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. నరేంద్రా! నీ కపట నాటకాలన్నీ ప్రజలు గమనిస్తూనే ఉనా న్నరన్నారు. ప్రజలు పిచ్చిగా, అమాయకంగా ఎవరూ లేరన్న విషయాన్ని నరేంద్రకుమార్ తెలుసుకొంటే మంచిదన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి అడ్డుపడుతూ, ప్రజలను మోసం చేస్తూ, అబద్దాలతో మభ్యపెట్టడమే కాకుండా ఎమ్మెల్యే అయిన తనపై కూడా అబద్దపు విషపు రాతలతో ప్రచారం నీకు తగునా నరేంద్రా! ప్రతి విషయంపై చర్చకు పిలిచినా రాకుండా, దేవుని ముందు ప్రమాణం చేద్దామన్నా రాకుండా ముఖం చాటేసిన ధూళిపాళ్ళ ఇప్పుడు శ్రీరంగనీతులు చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. పొన్నూరులో జరిగే అభివృద్ధిని ఆపడం ఎవరితరమూ కాదని స్పష్టం చేశారు. ప్రతి పనిని చేసి తీరుతామని సవాల్ చేశారు. సమావేశంలో ఎంపిపి భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, దేవరకొండ గోపి, రుద్రపాటి ఆదిశేషు, బొద్దులూరి రంగారావు, మోపర్తి ప్రమీల, మూకిరి అనీలకుమారి, పలగాని రమేష్, అల్లాభక్షు తదితరులున్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ షరీఫ్**

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** వచ్చే నెల 9వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ షరీఫ్ ఆదేశించారు. స్థానిక అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులు, అధికారులతో సమావేశం అయ్యారు. జాతీయ లోక్ అదాలత్



కార్యక్రమంలో రాజీపడదగ్గ కేసుల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వర్దన్, ప్రధాన కార్యదర్శి షేక్ బాజిసాహెబ్, న్యాయవాది పిల్లి విజయకుమార్, పట్టణ, రూరల్ సిఐలు అల్తాఫ్ హుస్సేన్, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థినికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజనీరింగ్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వెన్నం స్వాతి అనే విద్యార్థినికి తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యాన్ ఎక్సిఎరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ హై-వాల్యూమ్ ఫ్లై యాస్ విత్ హైబ్రిడ్ ఫైబర్ బేస్డ్ కాంక్రీట్ అనే అంశంపై ఆమె పరిశోధన చేసిందని తెలిపారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ



సివిల్ ఇంజనీరింగ్ విభాగంలోని ప్రొఫెసర్ ఏ.శివశంకర్ గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. ఈమె తమ పరిశోధనలో భాగంగా మొత్తం నాలుగు స్కూపస్ పబ్లిష్ చేశారని తెలిపారు. డాక్టరేట్ పొందిన వెన్నం స్వాతిని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## మద్యాన్ని నిరుపయోగం చేసిన పోలీసులు

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో నమోదు అయిన ఏపి ఎక్సైజ్ యాక్టు కేసులో స్వాధీనం చేసుకొన్న మద్యాన్ని బుధవారం పోలీసు అధికారుల సమక్షంలో నిరుపయోగం చేయడం జరిగింది. ఈ కేసులో ముద్దాయిగా ఉన్న అమర్తలూరు మండలం, బోడపాడు గ్రామానికి చెందిన అమర్తలూరు సాంబశివరావు వద్ద



స్వాధీనం చేసుకొన్నారు. కేసు విచారణ అయిన తర్వాత జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు 29మద్యం బాటిళ్ళను మట్టిలోపోసి నిరుపయోగం చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు, అర్బన్ సిఐ మహ్మద్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తదితరులున్నారు.

## వరి వెదసాగు ఉత్తమం

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** రైతులు వరి వెదసాగు పద్దతి అవలంబించడం ద్వారా వ్యవసాయంలో ఖర్చులను చాలా వరకు తగ్గించుకోవచ్చని జిల్లా వనరుల కేంద్రం



డిపిడి పి.రామాంజనేయులు సూచించారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో బుధవారం ఆత్మ సౌజన్యంతో వరిలో సమగ్ర పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ విత్తన శుద్ధి చేయడం ద్వారా మేలైన వంగడాలు, దిగుబడులు సాధించవచ్చన్నారు. పైరులో చీడ, పీడల బాధ కూడా తగ్గుతుందన్నారు. కలుపు కూడా పెద్దగా ఉండకపోవచ్చన్నారు. రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. అనంతరం క్షేత్రస్థాయిలో ప్రదర్శన చేశారు. పలు అంశాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లాం ఫారం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.నగేష్, వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, వెల్లలూరు గ్రామ వ్యవసాయ సహాయకులు వై.అశ్విని, రైతులు పాల్గొన్నారు.

## బస్టాండ్ సెంటర్‌లో గుర్తు తెలియని మృతదేహం

**రేపల్లె, ఆగస్టు 23, ప్రభాతవార్త :** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సుమారు 35 సంవత్సరాల యవస్సు గల ఓ యువకుడు పడిపోయాడు. గమనించిన బస్టాండ్ సెంటర్‌లోని స్థానికులు హుటాహుటిన రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు చికిత్సనిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందారని పోలీసులు తెలియచేశారు. మృతుడి జేబులలో రేపల్లె నుండి చెరుకుపల్లి బస్సు టిక్కెట్ ఉందని గుర్తు పట్టినవారు పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు. మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీలో ఉంచటం జరిగిందన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ ఆటోలు

**- మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్**

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణంలో వివిధ గృహాల నుంచి చెత్తను సేకరించేందుకు ఎలక్ట్రానిక్ ఆటోలను వినియోగించడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్ చెప్పారు. పట్టణానికి స్వచ్ఛభారత్ కింద ప్రభుత్వం ఆరు ఎలక్ట్రిక్ ఆటోలను మంజూరు చేసింది. వీటిని బుధవారం కమిషనర్ ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణతోపాటు వేగవంతంగా తడి, పొడి, హానికర చెత్తలను సేకరించడం జరుగుతుందన్నారు. ఈ



ఆటోలకు సంబంధించిన వివరాలను ఆ ఆటోల వాహన చోదకులకు కమిషనర్ వివరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రస్తుతం రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో కొంత అసౌకర్యం కలుగవచ్చని, అందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గృహ యజమానులు చెత్తను తడి,పొడి, హానికర చెత్తగా వేర్వేరుగా ఎలక్ట్రిక్ ఆటోలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్, మేస్త్రి లవకుమార్‌రెడ్డి తదితరులున్నారు.

## సంక్షేమ బాటలో కొలకలూరు గ్రామానికి అధిక ప్రాధాన్యం కల్పించాం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, ఆగస్టు 23, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులుగా ప్రజలకు సేవలు అందించిన సంతృప్తి కరంగా ఉందని మండలంలోని కొలకలూరు గ్రామానికి మహిళా సాధికార దిశగా సంక్షేమ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొలకలూరు గ్రామంలో కొనసాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 3వ రోజుగా బుధవారం గ్రామంలోని మసీదు సెంటర్ నుండి ఎమ్మెల్యే శివకుమార్ పలువురు



అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ప్రజాక్షేత్రానికి వెళ్ళారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి చేరువ చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్తశుద్దితో వ్యవహరిస్తున్నారని తదనుగుణంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు నేరుగా వారి ఖాతాల్లోకి చేరుతున్నాయని అన్నారు. కొలకలూరు గ్రామ సచివాలయం 2 పరిధిలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల వివరాలను శివకుమార్ మీడియాకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, మండల వైఎస్ ఎంపిపి కోడూరి స్వప్నరమేష్, ఎంపిటిసి 1 దోసపాటి నాగదేవిక, ఎంపిటిసి 2 కె.ఫణికుమార్, ఎంపిటిసి 4 చక్కా సీతమ్మ, పలువురు వైసిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గుంటూరు వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగే సభను విజయవంతం చేయాలి

**సీపీఎం సీనియర్ నాయకుడు శివసాంబిరెడ్డి**

**కొల్లిపర,అగష్టు 23 ప్రభాతవార్త:** మోడీ బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ లౌకిక రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని అమలు జరిపే ప్రయత్నాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని సీపీఎం సీనియర్ నాయకుడు శివసాంబిరెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ



విధానాలు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై అగష్టు 25 వ తేదీన గుంటూరు వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగే సభను విజయవంతం చేయాలని శివసాంబిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వల్లభాపురం, అత్తలూరివారిపాలెం గ్రామాలలో గుంటూరు సభ కర పత్రాలను పంపిణీ చేసారు. సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి పాశం రామారావులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో అత్తోట వీరయ్య, కొలకలూరు కృష్ణ, గొడవర్తి రామారావు, కనపాల రోశయ్య, షడ్రక్, వల్లభాపురం సుబ్బారావులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలి

**కొల్లిపర,అగష్టు 23 ప్రభాతవార్త:** విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయుడు ఈదా సాంబిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో విద్యార్థులకు జానపద గేయాలు, వ్యాచరచన పోటీలను నిర్వహించారు



. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. అనంతరం జానపద గేయాలు, వ్యాచరచన పోటీల్లో మున్నంగి, తూములూరు హైస్కూలు విద్యార్థులు ప్రథమ స్థానంలో రావటంతో వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ఎంఈఓ సాల్మన్‌రాజు, ఉపాధ్యాయులు సత్యసుహాసిని, వి.లక్ష్మీ, కె.రాంబాబు, మోహన్‌రావు, సీఆర్పీ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## తేజిత్ కు రెండు పతకాలు

**గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఈనెల 20వ తేదిన నిడమానురులోని స్టార్ టెన్నిస్ అకాడమీలో జరిగిన ఏపి స్టేట్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో కోచ్ జివిఎస్ ప్రసాద్ వద్ద శిక్షణ పొందుతున్న వై తేజిత్ అండర్-16 బాలుర సింగిల్స్, డబుల్స్ ఈవెంట్స్‌లో రన్నర్స్ ట్రోఫిని గెలుపొందాడు. రాష్ట్ర ఓపెన్ టెన్నిస్ పోటీల్లో గెలుపొందినందుకు గాను స్టేడియం సభ్యులు టి.వి.వి.ఎస్.సూర్య నారాయణ రెడ్డి, జిల్లా టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి సాంబశివరావు లు బుధవారం అభినందించారు. తేజిత్ ఎస్ఆర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్నాడని రోజు ఎన్టీఆర్ స్టేడియంలో శిక్షణ పొందుతూ గతంలో కూడా పలు పోటీల్లో పతకాలు సాధించాడని తెలిపారు. అథ్లెటిక్ అసోసియేషన్



ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదిన బి.ఆర్.స్టేడియంలో జరగాల్సిన గుంటూరు జిల్లా అథ్లెటిక్ ఎంపికలు భారీ వర్షం కారణంగా వాయిదా వేసినట్లు సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ తెలిపారు. పోటీలు తిరిగి జరిగే తేదిన త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

## నవ్వు దివ్య ఔషధం..అదిలేని జీవితం నరకప్రాయం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** నవ్వు దివ్య ఔషధమని, అదిలేని జీవితం నరకప్రాయం మని, అనారోగ్యాన్ని తరిమివేయడంలో హాస్యరసం అద్భుతపాత్ర నిర్వహిస్తుందని అవగాహన సంస్థ హాస్యవల్లరి నవ్వు నవ్వించు కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ అన్నారు. అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన హాస్యవల్లరికి వి.వి.రావ్ అధ్యక్షత వహించారు. డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ హాస్యం యాంటిబయాటిక్‌గా పనిచేస్తుందని ఒత్తిడి సమయంలో అది మనిషిలోని సంయోగశక్తిని పెంచి అతన్ని ఉల్లాస పరుస్తుందన్నారు. రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ హాస్యం ఒక ఆప్తమిత్రుని వంటిదని, అది మనల్నీ కవ్విస్తుంది. నవ్విస్తుంది, ఆనంద పరవశుల్ని చేస్తుంది, ఆనందంగా జీవించడానికి అవసరమైన పరికరాలను సృష్టిసు ్తందన్నారు. కార్యక్రమంలో నవ్వుతూ బతకాలిరా తమ్ముడు లాంటి హాస్య పాటలను, కామెడి కిట్స్‌లతో రాజశేఖర్, పోతురాజు, నరసింహరావు, నారాయణ, దయామణి తదితరులు అలరించి నవ్వించారు.

పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## రీ సర్వేతో రైతులు శాశ్వత భూ హక్కును పొందుతారు

### తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్



**కారంపూడి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** రీ సర్వేతో రైతులు తమ భూములకు శాశ్వత భూహక్కును పొందుతారని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ భూసర్వే ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే మండలంలోని మండలంలోని వీరలక్ష్మీపురం, ఒప్పిచర్ల, పేటసన్నిగండ్ల, కారంపూడిలో రీసర్వే జరుగుతుందన్నారు. రైతులు రెవెన్యూ అధికారులకు సహకరించాలని కోరారు. దీర్ఘకాలికంగా ఉన్న రైతుల సమస్యలు రీసర్వే ద్వారా పరిష్కారమవుతాయన్నారు. ఆయన వెంట డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, మండల సర్వేయర్ సులేమాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయుడు గర్వపడేలా చరిత్ర సృష్టించిన శాస్త్రవేత్తలు

### ఎమ్మెల్యే పీఆర్కే



**కారంపూడి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ప్రతి భారతీయుడు గర్వపడేలా ఇస్రో శాస్త్రవేత్తలు చరిత్ర సృష్టించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండ్ అవడం పట్ల ఆయన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. చంద్రుడిపై ఉన్న ఆసక్తికర విషయాలను మానవాలికి అందించడంలో భారత శాస్త్రవేత్తలు ముందడుగు వేశారన్నారు. చంద్రుడిపై నివాసయోగ్యత, నీటి లభ్యత, జీవరాసుల మనుగడకు సంబంధించిన విషయాలను మానవాళికి తెలియజేయడంలో భారత శాస్త్రవేత్తలు ముందడుగు వేశారన్నారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మాచర్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషలాఫీసర్ గబ్రూనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న గోరు ముద్ద పథకం అమలుతీరును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే హైస్కూల్‌లోని వంటశాల, నాడు-నేడు పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన భవనాన్ని, తరగతి గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు సైతం కార్పోరేట్ స్థాయిలో విద్యనభ్యసించేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. కష్టపడి చదివి మంచి ఫలితాలతో తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహక నగదును కూడా అందిస్తుందన్నారు. విద్యలో మెరుగ్గా రాణిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తే ఉన్నత విద్యలను కూడా ఉచితంగా అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వరరావు, ఎంఈవో వేముల నాగయ్య, అల్లి సురేష్, హెచ్‌ఎం షకీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశం పంతులు చేసిన సేవలు మరువలేనివి



**మాచర్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని మండల స్పెషలాఫీసర్ గబ్రూనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించిన ప్రకాశం పంతులు జయంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ బ్రిటీష్ వారి తూటాలకు తన ఛాతిని చూపి ఎదురొడ్డి నిలిచిన మహోన్నత వ్యక్తి ప్రకాశం పంతులు అన్నారు. ఆయన్ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ప్రజా సేవలో తరించిన మహనీయుడు ప్రకాశం పంతులు అన్నారు. ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అలాగే వివేకానంద పాఠశాలలో విద్యార్థుల హిమోగ్లోబిన్ టెస్ట్ రిపోర్టులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో కోటేశ్వరరావు, సర్పంచ్ యంద్ర గాలయ్య, మాజీ సర్పంచ్ వెంకట్రామయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారిణి శివలీల, పంచాయతీ కార్యదర్శి వెంకట్రామయ్య, శిశు సంక్షేమ శాఖాధికారిణి జ్యోతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు కళ్లూ చాలవు..

### విద్యార్థుల వినూత్న ప్రదర్శన - జై భారత్.. జై ఇస్రో



**మాచర్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 విజయవంతంపై మాచర్ల మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ విద్యార్థులు వినూత్న ప్రదర్శన చేశారు. ఐఎస్ఆర్‌వో అనే ఇంగ్లీష్ అక్షరాలతో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ ప్రదర్శన చూసేందుకు రెండు కళ్లూ చాల్లేదు. జై భారత్.. జై ఇస్రో అంటూ ఆ విద్యార్థులు పలికిన పలుకులు చిన్న తనంలోనే తమకు దేశం పట్ల ఉన్న భక్తిని చాటిచెప్పాయి. దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటేలా ఉంది ఆ విద్యార్థుల ప్రదర్శన అంటూ పలువురు వక్తలు ప్రశంసలతో ముంచెత్తారు. విద్యార్థుల్లో ఇంతటి దేశభక్తి తొణికిసలాడడంపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రామిరెడ్డి విజయకుమారి, ప్రసాద్, రాము, సైదమ్మ, రజని, అబ్దుల్ జబ్బార్, హనిమిరెడ్డి, వెంకటేశ్వరరావు, రాఘవరావు, కర్తయ్య, నాగమురళి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయంపై అమ్మవారికి ప్రత్యేక పూజలు



**గురజాల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు ఎక్కలూరి రామకృష్ణ, సీనియర్ నేత అమృత లింగేశ్వరరావు, జనసేన నేత బడిదెల శ్రీనివాసరావుల ఆధ్వర్యాన పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అంతరిక్ష పరిశోధన రంగంలో దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన భారతీయ శాస్త్రవేత్తలను వారు కొనియాడారు. చంద్రుడు దక్షిణ ధృవంపై అడుగుపెట్టి చరిత్ర సృష్టించామన్నారు. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగా భారతదేశం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రయోగాలు చేసి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇస్రోకు, భారత్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్ఎస్ఎస్ నేత పుల్లారావు, మాస్టర్ చలవాది నారాయణ, ధీకొండ రాధాకృష్ణమూర్తి, గంగిశెట్టి శ్రీను, బొప్పూరి పున్నారావు, దేవండ్ల సత్యనారాయణ, అశోక్, బొప్పూరి లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అక్కేశరావు, జనసేన నేతలు బీమా వెంకటేశ్వర్లు, కడియం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌కు ఘన సత్కారం



**దుర్గి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా అవార్డును అందుకున్న దుర్గి తహశీల్దారు కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ మంగళగిరి అనిల్‌శాస్త్రిని కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ కంప్యూటర్ ఆపరేటర్లు, తహశీల్దారు రమేష్‌కుమార్ దుశ్శాలువాతో సత్కరించి మెమోంటును అందచేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు జీరయ్య, రంగారావు, కోటేశ్వంరావు, గంగమ్మ, పద్మావతి, తులసినాయక్, సోమ్లానాయక్, ఆపరేటర్లు సైదాబి, చంద్రం, మధు, జాని, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు ప్రకాశం పంతులుకు ఘన నివాళి



**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులుకు వైకాపా రీజనల్ కోఆర్డినేటర్, ఎం.పి.విజయసాయిరెడ్డి ఘన నివాళి తెలిపారు. ఆయన 150వ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రకాశంపంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎం.పి.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ తెల్లదొరల తూటాకు రొమ్ము చూపిన ధీరుడు ప్రకాశం పంతులు అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన స్ఫూర్తిప్రదాతఅని, సమరయోధుడు అన్నారు. ఆంధ్రకేసరి బిరుదును ఆయనకు ఇవ్వడం సముచితమన్నారు. నేటి రాబోయే తరాలకు ఆంధ్రకేసరి మార్గదర్శి అని ఈ సందర్భంగా ఎం.పి.విజయసాయిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు వైకాపా నాయకులు, బ్రాహ్మణ సేవా సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన భారత శాస్త్రవేత్తలు : ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే భారత శాస్త్రవేత్తలు దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడారు. ప్రతి భారతీయుడు గర్వపడే రోజని ఆయన తెలియజేశారు. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండ్ చేసినందుకు ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రుడిపై ఉన్న ఆసక్తికర అంశాలను మానవాళికి అందించడంలో వారు ముందడుగు వేశారని తెలిపారు. చంద్రుడిపై నివాస యోగ్యత, నీటి లభ్యత, జీవరాశుల మనుగడకు సంబంధించిన సమాచారం ప్రపంచానికి చేరవేయడంలో ఇండియా ముందు ఉంటుందన్నారు. అన్ని దేశాలకు అదర్శంగా భారత శాస్త్రవేత్తలు ముందున్నారని తెలిపారు. వారికి ప్రోత్సహం ఇచ్చిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. శాస్త్ర సాంకేతిక, భౌగోళిక చంద్రమండల్ అంతరిక్ష రంగాలలో భారత్ గణనీయమైన అభివృద్ధిని సాధించాలన్నారు. 140 కోట్ల భారతీయుల కలను సాకారం చేసిన భారత శాస్త్రవేత్తలకు మరోసారి శుభాకాంక్షలు చెప్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## ప్రకాశం పంతులుకు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఘన నివాళి



**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుకు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ప్రకాశం పంతులు 152వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన కృషి వెలకట్టలేనిదని తెలిపారు. చావుకు వెనకాడకుండా ధైర్యంగా ఆంగ్లేయుల తుపాకులకు ఎదురొడ్డారని పేర్కొన్నారు. 1872లో ప్రకాశం జిల్లా వినోదరామపాలెం అనే గ్రామంలో అతి పేద కుటుంబంలో జన్మించి రాజమండ్రిలో ప్రీ మెట్రిక్ విద్యను పూర్తి చేశారన్నారు. మద్రాస్‌లో న్యాయశాస్త్రంలో విద్యనభ్యసించారని తెలిపారు. బారిస్టర్ విద్యను అభ్యసించేందుకు ఇంగ్లాండ్‌కు వెళ్ళారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. అదనపు ఎస్పీలు చంద్రశేఖర్, రాఘవేంద్ర, రామచంద్రరాజు, ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి దేవాలయ పున:నిర్మాణానికి రూ.51,116లు విరాళం

**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ పునర్ నిర్మాణానికి రూ.51,116లు విరాళాన్ని భక్తులు బుధవారం అందజేశారు. వివరాలను ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి తెలిపారు. ఆలయ నిర్మాణ పనులకు సంబంధించి నరసరావుపేటకు చెందిన కూకుట్ల జగదీష్‌కుమార్ - రంజిత దంపతులు రూ.51,116లు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశామన్నారు. దాతలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని ఈవో సుధాకరరెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఆట్యా - పాట్యా పోటీలలో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ



**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి ఆట్యా - పాట్యా పోటీలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో బుధవారం కళాశాల డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావులు వివరాలను తెలియజేశారు. ఆగస్టు 18 నుండి 20వతేదీ వరకు కర్నూలులో జరిగిన 8వ రాష్ట్రస్థాయి ఆట్యా - పాట్యా పోటీలలో పల్నాడు జిల్లా జట్టు తరపున తమ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. జజ్జూరి యశ్వంత్, ఎస్.కె.ఆల్‌మాస్‌లు ప్రథమస్థానం పొంది మంచి ప్రతిభ చూపారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో ప్రోత్సహిస్తున్నట్లు డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, రామ కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, అచ్యుతరావు తదితరులు తెలిపారు.

## కృష్ణవేణిలో లైఫ్ స్కిల్స్‌పై వర్క్‌షాప్

**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో లైఫ్ స్కిల్స్ పై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థులు తమ కెరీర్‌లో ఇంటర్, పర్సనల్ స్కిల్స్‌లో విజయం ఏ విధంగా సాధించాలో వివరించారు. విద్యార్థుల ఆలోచనా విధానం ఎలా ఉండాలో తెలిపారు. విద్యార్థి యొక్క భావోద్వేగాలు వ్యక్తపరచడం తెలియజేశారు. విద్యార్థి చదువు ముగించుకొని ఉద్యోగ ప్రపంచంలో ఎలా ఎదగాలో, సాధించాలో తెలియజేశారు. పెద్దలను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎలా గౌరవించాలో ప్రోగ్రాం ట్రైనర్ సెల్వకుమార్ తెలియజేశారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జియో సంస్థపై పురపాలక సంఘం ఫిర్యాదు

**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగించిన జియో డిజిటల్ ఫైబర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై, ప్రతినిధులపై మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ అనుమతులు లేకుండా, ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అండర్ కేబుల్‌ను సదరు సంస్థ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ నెల 18న జేసిబితో ప్రధాన మంచినీటి పైపులైన్‌ను డ్యామేజ్ చేసిందన్నారు. మంచినీటి పైపులైన్ డ్యామేజ్ చేసిందుకు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ ఎం.రామ్మోహన్‌రావు పోలీస్ అధికారులకు ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

## అధికారుల ఆకస్మిక తనిఖీలు

**విజయపురిసౌత్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ మాచర్ల మండలంలోని తాళ్ళపల్లి గ్రామ సచివాలయం నందు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదినం సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురజాల డివిజనల్ అభివృద్ధి అధికారి, మాచర్ల మండల ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, మండల అభివృద్ధి అధికారి కోటేశ్వరరావు, సర్పంచ్ యాంద్రా గాలయ్యలు అనంతరం సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు సంబంధించిన ఆహారం గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకొని, వివేకానంద ప్రైవేట్ పాఠశాలలో పిల్లలకు సంబంధించిన హిమోగ్లోబిన్ టెస్ట్ రిపోర్ట్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రామయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ శివాలిలా, పంచాయితీ కార్యదర్శి వెంకట్రామయ్య, శిశు సంక్షేమశాఖ అధికారిణి జ్యోతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ స్వాధీనం



**వినుకొండ, ఆగస్టు23, ప్రభాతవార్త:** జిలా ్ల సెబ్ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని నాగులవరం వద్ద అక్రమ ఇసుక రవాణాపై సెబ్ అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను 4 టన్నుల ఇసుకను సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను అరెస్టు చేసి వినుకొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సెబ్ ఇన్స్‌పెక్టర్ విజయభాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ద్రావిడ యూనివర్శిటి స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా ముత్తినేని కోటేశ్వరరావు నియామకం



**వినుకొండ, ఆగస్టు23, ప్రభాతవార్త:** కుప్పం ద్రావిడ యూనివర్శిటికి కౌన్సిల్ న్యాయవాదిగా ప్రముఖ న్యాయవాది ముత్తినేని కోటేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వినుకొండ నియోజకవర్గం పెదకంచర్ల గ్రామానికి చెందిన కోటేశ్వరరావు ఉస్మానియా యూనివర్శిటి నుంచి న్యాయశాస్త్రంలో పట్టభద్రులయ్యారు. రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి సంస్థ ఏపీ టిడ్కో స్టాండింగ్ కౌన్సిల్‌గా, జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయితీ శాఖలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా ముత్తినేని కోటేశ్వరరావు సేవలు నిర్వర్తించారు. నిజాయితీ, నిబద్ధత, అంకితభావం గల వ్యక్తిగా ముత్తినేని కోటేశ్వరరావుకు మంచి పేరు ఉంది. ఆయన సేవలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత ్వం కుప్పం ద్రావిడ యూనివర్శిటికి కౌన్సిల్ న్యాయవాదిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముత్తినేని కోటేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమ ంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహచర న్యాయవాదులు మిత్రులు, శ్రేయోభిలాషులు, పలువురు ప్రముఖులు ముత్తినేని కోటేశ్వరరావుకు అభినందనలు చెప్పారు. మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

**పెదకూరపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం కె.వి.రమణ మాట్లాడుతూ ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అని, ప్రకాశం బ్యారేజ్, వెంకటేశ్వర విశ్వ విద్యాలయ స్థాపనలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ విజయవంతం పట్ల కన్నా హర్షం

**సత్తెనపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** చంద్రయాన్ విజయవంతం పట్ల టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. దేశానికి చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగం చేయడం గర్వకారణం అన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో భారతదేశ ఖ్యాతిని మరోసారి శాస్త్రవేత్తలు ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. శాస్త్రవేత్తల నిరంతర శ్రమ కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షలు, ఆశలు నిజమయ్యే విధంగా చేశాయన్నారు. ప్రపంచం అంతా భారత్ వైపు చూస్తుందని ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు.

## 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెదకూరపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎంత మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు అని ఆరా తీసి స్కూల్ రికార్డులను పరిశీలించారు. స్కూల్ కార్యకలాపాల వివరాలను అడిగి తెలుసుకొని, ఐఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి ఎంఈవో-1, ఎంఈవో-2, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, పెరెంట్స్ కమిటీ పనితీరు వలన జరుగుతున్న నాడు - నేడు, విద్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చించిన కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని, బాలికల్లో రక్తహీనత తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అవసరాన్ని బట్టి వైద్య ఆరోగ్యశాఖ వారి సహకారం తీసుకొని హైస్కూల్‌లో ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవడం, ఆ వివరాలను ప్రభుత్వ యాప్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు. 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులను పాఠాలకు సంబంధించి ప్రశ్నలు అడిగారు. హైస్కూల్ ప్లస్ బాలికల కళాశాలలో జరుగుతున్న తరగతులను పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ప్రసాదరావు, సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి, ఎంపీడీవో, సిడిపివో, పిసి ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి హెచ్‌ఎం సుబ్బారావు, సచివాలయ సిబ్బంది అమర్నాథ్, గోపి పాల్గొన్నారు.

## ప్రతి భారతీయుడు గర్వించేలా చంద్రయాన్-3 ప్రయోగం : మంత్రి అంబటి

**సత్తెనపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ప్రతి భారతీయుడు గర్వించేలా చంద్రయాన్-3 ప్రయోగం జరిగిందని, శాస్త్రవేత్తలు అద్భుత ప్రయోగం చేశారని వారికి శుభాకాంక్షలను రాష్ట్ర జలవనరులశాఖామత్రి అంబటి రాంబాబు తెలియజేశారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగించి చంద్రుడిపై ఉన్న అంశాలను మానవాళికి తెలపడంలో ఇస్రో శాస్త్రవేత్తలు ముందడుగు వేశారని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో మరింత ముందుకు భారత్ వెళ్ళాలని ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిని ఇండియా సాధిస్తుందన్నారు. చంద్రుడిపై మానవుని నివాసానికి, మనుగడకు భారత్ చేసిన ప్రయోగం దోహదపడుతుందని తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అభినందనలు తెలిపారు.

## ఓటర్ల సవరణ తప్పుల విషయంలో బిఎల్‌ఓలకు సహకరించండి

**పెదకూరపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** నియోజవర్గంలో ఓటర్ల విషయంలో సవరణలు, తప్పులు ఉంటే సరి చేసుకునేందుకు బిఎల్‌ఓలకు సహకరించాలని రిటర్నింగ్ ఆఫీసర్ రామచంద్రరావు కోరారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో అఖిల పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల సర్వే జరుగుతున్నప్పుడు బూత్‌లెవల్ పరిధిలో ఇరు పార్టీల సమక్షంలో తొలగింపులు గాని, డెత్‌లు గాని, తప్పులు ఉంటే సరి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, వివిధశాఖల అధికారులు, సిపిఐ, సిపిఎం, టిడిపి, జనసేన, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలి

**క్రోసూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ తెలిపారు. బుధవారం రైతు భరోసా కేంద్రంలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటను సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. పంటల బీమా, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ, పంట రుణాలు, కనీస మద్దతు ధర వంటివి ఈపంట నమోదు వలన వరిస్తాయన్నారు. అనంతరం క్రోసూరు-1 రైతు భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పిఎం కిసాన్ ఎల్జిబుల్ ల్యాండ్ సీడింగ్ వివరాలను తనిఖీ చేశారు. అర్హత కలిగిన రైతులను గుర్తించి ఈకెవైసిని పూర్తి చేయాలని, కౌలు రైతు కార్డుల ద్వారా జాయింట్ లైబులిటీ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అధికారి మురళీ సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వి.హనుమంతరావు, మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్, ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రకాశం పంతులు జయంతి



**దుర్గి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి దుర్గిలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ సమతావాణి, కార్యాలయ సిబ్బంది, ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జంగాల కాలనీలో హెచ్ఒసి, పిటిడిహెచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ కోఆర్డినేటర్ కోటా యోహాను టంగుటూరి ప్రకాశం పంతులు ఆలోచన విధానాన్ని ప్రస్తుత పాలకులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఎవో శివ ప్రసాద్, ఈఒపిఆర్‌డి గుప్తా, గ్రామ సర్పంచ్ రాయపాటి మాణిక్యం, అంగన్‌వాడీ టీచర్లు లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు అమరలింగేశ్వరరావు, అయాజాన్‌బేగం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్ వల్ల సుమారు రూ.లక్షకు పైగా ఆస్థినష్టం

**విజయపురిసౌత్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ డౌన్ మార్కెట్ నందు షాట్ సర్క్యూట్ వల్ల ఇంటిలో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్‌లో నివాసముంటున్న గరికిని నాగేశ్వరరావు తండ్రి మస్సేను సాయంత్రం సుమారు 6.30 ని॥లకు ఒక్కసారిగా ఇంటిలో మంటలు చెలరేగాయి. అక్కడే పక్క గదిలో నివాసం ఉంటున్న తమ్ముడు గరికిని కాశీబాబు గమనించి కేకలు వేయటంతో అక్కడే ఉన్న కొంత మంది పరుగుపరుగున వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఈలోపే జరిగే నష్టం జరిగిపోయింది. చేపలు పెట్టటానికి మొక్క ఈ మధ్యన కొనుగోలు చేసిన కొత్త వలలు బుగ్గిపాలు అయ్యాయి. 32 ఇంచుల ప్లాస్మా టివి, డబల్ కాట్ మంచం, పరుపు, కుర్చీలు, కుటుంబసభ్యుల వస్తువులు, బట్టలు, హోమ్ థియేటర్ అన్ని బుగ్గిపాలు అయ్యాయి. సుమారుగా రూ.1 లక్షల ఆస్థినష్టం జరిగిందని, విలువైన సామాగ్రి కాలిపోయిందని బాధితుడి తమ్ముడు వాపోయారు.

## మీ ఇంటి పరిసరాలు ఇలాగానే ఉంటాయా...?

### అంగన్‌వాడీ కేంద్రం పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన స్పెషల్ ఆఫీసర్

**దుర్గి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మీ ఇంటి పరిసరాలు ఇలాగానే ఉంటాయా...? అంగన్‌వాడీ కేంద్రం పనితీరు పట్ల మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఎంపిడిఓ సమతావాణి, తహశీల్దారు రమేష్‌కుమార్ తో కలసి ముటుకూరు పిహెచ్‌సి,



అంగన్‌వాడీ కేంద్రం, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. సచివాలయంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం-5ను సందర్శించిన అధికారులు కేంద్రంలో పిల్లలు తక్కువగా ఉండటాని న్ని గుర్తించారు. కేంద్రం ముందే గేదెలను కట్టివేసి ఆ ప్రాంతం అంతా అపరిశుభ్రంగా ఉండి దుర్వాసన రావటాన్ని గమనించిన స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు అంగన్‌వాడీ టీచర్, సూపర్‌వైజర్ నాగేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణ కూడా సక్రమంగా లేన్నట్లు గుర్తించారు. ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెను ప్రకారం విద్యార్థులకు పరిశుభ్రంగా మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అధికారులు ఆరోగ్య కేంద్రంలో సేవలు సక్రమంగా లేవని వచ్చిన ఆరోపణలు పునరావృతం కాకుండా వైద్యసేవలు అందించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎవో శివ ప్రసాద్, ఈఒపిఆర్‌డి గుప్తాలు ఉన్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాలలో టంగుటూరి జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం లో నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి జి వసంతబాబు అధ్యక్షతన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా కార్యాలయ ఆవరణలో టంగుటూరి చి త్రపటానికి వసంతబాబు, తహసిల్దార్ జి సుజాత, కార్యాలయ అధికారులు, విఆర్‌ఓలు, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో టంగుటూరి చిత్రపటానికి మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, మున్సిపల్ మేనేజర్, కార్యాలయ సిబ్బంది పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఇన్నర్‌వీల్ ఆధ్వర్యంలో జంక్‌ఫుడ్‌పై ప్రదర్శన నిర్వహించిన చైతన్యలిటిల్స్ విద్యార్థులు

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం చైతన్యలిటిల్స్ స్కూల్ సహకారంతో పాఠశాల విద్యార్డులచే జంక్ ఫుడ్ పై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర భ్ంగా ప్రదర్శనలో విద్యార్డులు జంక్‌ఫుడ్ వద్దు -అమ్మ వంటే ముద్దు, జంక్‌ఫుడ్‌ను నివారించాలి అని కోరుతూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఎర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్సిపల్ లక్ష్మి మాట్లాడుతూ జంక్‌ఫుడ్ వల్ల పిల్లలు తరచూ జబ్బునపడటం, స్కూల్‌కు రాకపోవడం జరుగుతుందని తెలిపారు. అందుకే తమ పాఠశాలలో జంక్ ఫుడ్‌ను పూర్తిగా బ్యాన్ చేసినట్లు, సాంప్రదాయ వంటలను, తాజా పండ్లు మాత్రమే అందుబాటులో ఉంచుతామని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార య్రక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర, కార్యదర్శి రాయని హరిత, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్డులు పాల్గొన్నారు.

## రవీంద్రబాబుకు ఘనసత్కారం

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు23, ప్రభాతవార్త:** ఉభయ తెలుగురాష్ట్రాల పిజి లాసెట్‌లో ఎన్టీఆర్‌జిల్లా ప్రసాదంపాడుకు చెందిన రవీంద్రబాబు (55) మొదటి ర్యాంకు సాధించారు. రవీంద్రబాబు సాధారణ రైతుకుటుంబాలనుంచి వచ్చారని, న్యాయవిద్యమీద పట్టుదలతో విజయాలను సాధించారని చౌదరయ్య పాఠశాల డైరక్టర్ ప్రభాకరరెడ్డి తెలిపారు. దీనికోసం ఇంజనీరింగ్ కొలువును కూడా వదిలిపెట్టి న్యాయశాస్త్రాన్ని విజయవాడ సిద్దార్ధ న్యాయకళాశాలలో ఎల్ఎల్‌బి పూర్తి చేశారన్నారు. బుధవారం చౌదరయ్య పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రవీంద్రబాబును పాఠశాల కరస్పాండెంట్ పి వీరనారాయణ, డైరక్టర్



ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ భాషాలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ ఎల్ఎల్ఎం పూర్తిచేసి పేదలకు ఉచిత న్యాయసేవలు అందించటమే తన లక్ష్యమని ఈ సందర్భంగా వివరించారు.

## గన్నవరం యువగళం పాదయాత్రలో లోకేష్‌లో కలసి నడిచిన డాక్టర్ ముప్పాళ్ల

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** గన్నవరంలో జరిగిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో కలసి తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముప్పాళ్ల హనుమంతురావు పాదయాత్రలో నడిచారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు డాక్టర్స్ సెల్ తరుపున డాక్టర్ ముప్పాళ్ల హనుమంతురావు అభినందనలు తెలియచేశారు.



రానున్న ఎన్నికలలో టిడిపి విజయానికి రాష్ట్ర డాక్టర్స్ సెల్ తరుపున కృషి చతేసా్తమని లోకేష్‌కు డాక్టర్ ముప్పాళ్ల తెలిపారు.

## జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలలో మోడరన్ విద్యార్థులకు పతకాలు

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని మలప్పురం జిల్లా కుట్టిప్పుపురం చిల్డ్రన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో జరిగిన జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 20వ తేదీన జరిగాయి. ఈ పోటీలలో స్థానిక మోడరన్ స్టెల్లార్ పాఠశాలకు చెందిన విద్యార్థి గుంజి కార్తీక్ స్పారింగ్ విభాగంలో బంగారు పతకాన్ని సాదించారు. అదేవిదంగా కటా విభాగంలో గుంజి మోహనకృష్ణ బంగారు పతకాన్ని, గుంజి కార్తీక్ రజిత పతకాన్ని



సాదించారు. కాగా బుధవారం పాఠశాలలో ఎర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.

## రోటరి ఆధ్వర్యంలో చంద్రయాన్3 విజయవంతంపై మిఠాయిలు పంపిణీ

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో చంద్రయాన్3 విజయవంతంగా చందమామపై దిగిన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం నరసరావుపేట సెంటర్ వద్ద విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు మాట్లాడుతూ చందమామ రావే జాబిల్లిరావే అంటూ చిన్నతనంలో అమ్మపాడిన పాట నిజం కాబోతుందని, త్వరలో మానవులు చంద్రునిపై జీవనం సాగించే అవకాశం రాబోతుందని వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్‌టి సెంటర్ వద్ద 5 కిలోల మిఠాయిలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ లోకేష్, క్లబ్ ట్రైనర్ తోటకూర వెంకటనారాయణ, కార్యదర్శి వేమనరెడి ్డ, డైరక్టర్లు తొట్టెంపూడి



వెంకటేశ్వరరావు, తాళ్ల అంజిరెడ్డి, కొల్లా సాంబయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా ఎయంజి ప్రాంగణంలో విద్యార్డులు చంద్రయాన్3 విజయవంతంపై సంబరాలు జరుపుకున్నారు. జాతీయజెండాలు చేతపట్టి ఆనందం వ్యక్తం చేశారు. ఎంయజి డైరక్టర్ డాక్టర్ అరుణకుమార్ కె మహంతి పర్యవేక్షణలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు కె కృపాదానం, ఉపాధ్యాయులు, విద్యార్డులు పాల్గొన్నారు.

## చంద్రునిపై అగుడు పెడుతున్న దృశ్యాలను తిలకించి పులకింతలైన విద్యార్థులు

**యడ్లపాడు, అగస్టు 23, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాల్లో కన్నా తొలిసారిగా భారత శాస్త్రవేత్తల కృషి ఫలితంగా చంద్రునిపై అడుగు పెడుతున్న చంద్రయాన్-3 లైవ్ షోను విద్యార్డులు తిలకించారు. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి తమ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్డిని, విద్యార్డులు తిలకించేవిధంగా పాఠశాలలోని కంప్యూటర్ ద్వారా లైవ్ కార్యక్రమాన్ని



ఏర్పాటుచేసి విద్యార్డులకు అరుదైన దృశ్యాలను తిలకించే విధంగా చేయటంతో విద్యార్డులు అనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ యావత్ భారతావని గర్వించదగిన అరుదైన దృశ్యం అవిష్కృతమైందని, ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని విద్యార్డులు తిలకించాలనే ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్డుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళావిపంచి 17వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

స్థానిక బృందావన్ గార్డెన్ స్లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా బుధవారం సాయంత్రం కళావిపంచి 17వ వార్షికోత్సవాలు సంస్థ అధ్యక్షులు బొప్పన నరసింహారావు ఆధ్వర్యంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా డాక్టర్ వడ్లమాని రవి ఆదర్శ దంపతుల సన్మానసభ జరిగింది. కార్యక్రమాన్ని తొలుత భాగవతులు వెంకట రామశర్మ శిష్యబృందం భాగవతుల సౌమ్య ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన, మాస్టర్ సాయి వేదాంత్ పేరణి నాట్యాలతో ప్రారంభించారు. సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తుల హైకోర్టు ఆంధ్రప్రదేశ్ జస్టిస్ డి.వి.ఎస్.ఎస్.సోమయాజులు, విశిష్ట అతిథిగా జస్టిస్ సి.మానవేంద్రనాథ్ రాయ్, హైకోర్టు ఆంధ్రప్రదేశ్, ఆత్మీయ అతిధులుగా పూర ్వ గవర్నర్, రోటరీ -3020డిస్ట్రిక్ ్ట ఎకే ఎస్ భాస్కర్‌రామ్, ఉపాధ్యక్షులు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గుంటూరు పెన్మత్స రామచంద్రరాజు, కన్వీనర్ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీ వైష్ణవి ఫిలిమ్స్ అధినేత అట్లూరి నారాయణరావు, ఆలయపాలక మండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, సేవ్ టెంపుల్స్ భారత్, మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు. సభా కార్యక్రమంలో అతిథులు సంస్థవారు ఎల్లలెరుగని సేవకు, మానవత్వానికి నిలువెత్తు నిదర ్శమైన వడ్లమాని రవి దంపతులను ఆంధ్రకేసరి విశిష్ట సేవా పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలను బొప్పన నరసింహారావు, జి.మల్లికార్జునరావు, జివిజి శంకర్, డి.తిరుమలేశ్వర రావు, కె.రామకృష్ణప్రసాద్, సయ్యద్ జానీభాష అతిధులు, కళాకారుల సత్కారాన్ని నిర్వహించారు.

## క్రైస్తవుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గం

### -సామాజిక వేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర బాబు

**గుంటూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ప్రస్తుతం దేశంలో మరియు మణిపూర్ రాష్ట్రంలోనే కాకుండా ఢిల్లీ నగరం, హార్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లో సంఘ పరివార్ శక్తులు విచ్చలవిడిగా చర్చిలపై దాడులు చేస్తూ క్రైస్తవులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఉండడం చూస్తుంటే ఈ అరాచక శక్తుల వెనక కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉందని స్పష్టం అవుతుంద ని క్రైస్తవులపై అణచివేతను ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర ్చిల క్రైస్తవులు ఏకం కావాలని సామాజిక వేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందరబాబు పిలుపునిచ్చారు .బుధవారం గుంటూ రు రాజీవ్ గృహకల్ప కమ్యూనిటీ హాల్లో ఉమ్మడి పౌరస్మృతి మరియు



మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై హత్యాకాండ సెక్యులర్ రాజ్యాంగం తదితర అంశాలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ప్రధాన వక్తగా డాక్టర్ గోళ్ళమూడి పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో రాజ్యాంగం విఫలమైందని మతోన్మాదశక్తులు పిచ్చరిల్లుతున్నాయని క్రైస్తవులు తమ విశ్వాసాన్ని ధర్మాని న్ని చర ్చిలను కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా నిరంతరం పోరాటానికి సిద్ధం కావాలని డాక్టర్ గోళ్ళమూడి పిలుపునిచ్చారున. కార్యక్రమానికి సభ్య అధ్యక్షుడు జాకీన్ మినిస్ట్రీస్ పాస్టర్ పేరుపోగు సురేష్ జేమ్ స్ మాట్లాడుతూ ప్రతి చర్చిలో మహిళలు యువకులతో క్రీస్తు సేనను ప్రత్యేకంగా తయారుచేసి రానున్న రోజుల్లో క్రైస్తవులపై జరగబోయే దాడుల నుండి తమను తాము కాపాడుకునేందుకు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోఅశ్వత మహిళా మండలి అధ్యక్షురాలు వేముల భారతి, లూథరన్ చరి ్చ పాస్టర్ నిరీక్షణరావు, ప్రేమ్‌కుమార్, రజనీకాంత్ వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు క్రైస్తవ విశ్వాసులు సభలో పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో లక్ష తమలపాకుల పూజ

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

పద్మభూషణ్, మెగాస్టార్ డాక్టర్ కొణిదల చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక నాజ్ సెంటర్లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అఖిలభారత చిరంజీవి యువత వరి ్కంగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు, శేషకుమారి దంపతుల ఆధ్వర్యంలో లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. ఈ సందర భ్ంగా మేకల రవీంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ చిరంజీవి జన్మదిన



వారోత ్సవాల్లో భాగంగా గతవారం రోజులుగా రక్తదాన శిబిరాలు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా ఆంజనేయ స్వామి ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. గత 45సంవత్సరాలుగా సినీరంగంలో ఎలాంటి సహకారం లేకుండా అత్యున్నత స్థాయిలో చిరంజీవి కొనసాగుతున్నారన్నారు. తన కష్టమే పెట్టుబడిగా ఎదుగుతూ తన తోటి కళాకారులకు సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. అలాగే ఐ బ్యాంక్, బ్లడ్ బ్యాంక్ వంటివి స్థాపించి ఎందరికో ప్రాణదాతగా నిలిచారన్నారు. శత్రువులను సైతం ప్రేమగా, ఆప్యాయతగా అక్కున చేర్చుకునే వ్యక్తి డాక్టర్ చిరంజీవి అని కొనియాడారు. ప్రధానం ఆయన చేస్తు న్న సేవలను గుర్తించి భారత ప్రభుత్వం చిరంజీవికి భారతరత్న అవార్డును ప్రకటించాలని ఈ సందర్భంగా మేకల రవీంద్రబాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు పులిగడ్డ నాగేశ్వరరావు, త్రిపురమల్లు వెంకటేశ్వరరావు, వి.సూరిబాబు, శ్రీధర్, యుగంధర్, నాగరాజు, సుధాకర్‌రెడ్డి, బాబి, శ్రీధర్ పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాకు విచ్చేసిన విజయసాయిరెడ్డిని కలసిన మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు, పల్నాడుజిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి బుధవారం పల్నాడు జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని విజయసాయిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి బోకె అందచేశారు. మంత్రి విడదల రజినితో పాటు చిలకలూరిపేటకు చెందిన వైసిపి నాయకులు విడదల గోపి, పఠాన్‌తలహాఖాన్, తోట రాజేంద్రప్రసాద్, రాచమంటి చింతారావు తదితరులు ఉన్నారు.



## గణపవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

**నాదెండ్ల, ఆగస్టు23, ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలో 5వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార య్రక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రా ష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు కెల్లంపల్లి సుందరరావు, గ్రామానికి చెందిన



పార్టీ నాయకులు విడదల రజినికి స్వాగతం పలికారు. అనంతరం 5వ వార్డులో మంత్రి పర్యటిస్తూ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా ఆ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి వచ్చిన లబ్దిని ముద్రించిన బుక్‌లెట్స్‌ను వారికి అందచేశారు. అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తున్న జగనన్నకు అండగా ఉండాలని మంత్రి వారిని కోరారు.

## ఏలూరు జిల్లాలో యువగళం పాదయాత్ర రూట్‌మ్యాప్ పరిశీలన

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** ఏలూరు జిల్లాలో యువగళం పాదయాత్ర ఈనెల 24వతేదినుంచి ప్రారంభం కానుంది. కాగా ఆ జిల్లాకు చెందిన టిడిపి నేతలు గన్నీ వీరాంజనేయులు, మాజీ ఎంపి మాగంటి బాబు, నూజివీడు టిడిపి ఇన్‌చార్జి ఎన్ వెంకటేశ్వరరావుతో కలసి పాదయాత్ర రూట్‌మ్యాప్‌పై చర్చించి జోన్2 ఇన్‌చార్జి, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ఉద్యమాన్ని



తలపిస్తుందని తెలిపారు. అనంతరం ఆ జిల్లా పార్టీ నాయకులకు యువగళం పాదయాత్ర ఎర్పాట్లపై పలు సూచనలు చేశారు. అంతకుముందు గన్నవరం నియోజకవర్గం బావులపాడు మండలంలో గురువారం లోకేష్ యువగళం పాదయాత్ర సాగనున్న వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడెం, మల్లవల్లిలో ఎర్పాట్లను ప్రత్తిపాటి పరిశీలించారు. ఈ నెల 24వతేదీన సాయంత్రం 5గంటలకు ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవరగ ం అగిరిపల్లి మండలం మీర్జాపురంలోకి లోకేష్ పాదయాత్ర ప్రవేశించనున్నదని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలో 3 రోజులపాలు యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్రలో పెద్ద సంఖ్యలో యువత, ప్రజలు, మహిళలు పాల్గొనే విధంగా ఎర్పాట్లు చేస్తున్నట్లు ప్రత్తిపాటి వివరించారు. గన్నవరం బహిరంగసభలో లోకేష్ ప్రసంగానికి ప్రజలనుంచి మంచి స్పందన వచ్చిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయిన బాధితులు లోకేష్‌వద్దకు వచ్చి తమ సమస్యలను ఏకరువు పెట్టుకున్నారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు.

## స్పూర్తి ప్రధాత టంగుటూరి ప్రకాశం పంతులు

### : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** సాధించాలనే తపన, పట్టుదల ఉన్నవారికి పేదరికం అడ్డుకాదని నిరూపించిన వ్యక్తి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రకాశం పంతులు జయంతి వేడుకలలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎంతో పేదరికంనుంచి వచ్చి పటు ్టదలగా చదివి, రాజకీయాలలో రాణించి రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి కావటం సామాన్యమైన విషయం కాదన్నారు. ఆ ఘనతను సాధించిన ఆయన ఎందరికో



స్పూర్తిగా నిలిచారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నేతలెందరున్నా ప్రజల అభిమానాన్ని పొందగలిగేవారు కొందరే ఉంటారని, అటువంటి విశిష్ట వ్యక్తిత్వం కలిగిన వారిలో టంగుటూరి ప్రకాశం పంతులు ముందు వరుసలో ఉంటారన్నారు. ప్రకాశం పంతులు దేశభక్తి, త్యాగనిరతిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. బ్రిటీష్ పాలనలో ఉన్న భారతీయుల బానిస సంకెళ్లను తెంచటానికి స్వాతంత్ర్య సమరంలో ప్రకాశం పంతులు చురుకైన పాత్ర పోషించారని ప్రత్తిపాటి తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల కోసం తన యావదాస్తిని ప్రకాశం పంతులు ఖర్చుచేశారని ప్రత్తిపాటి కొనియాడారు.


## టిడిపి కార్యకర్త కె విజయలక్ష్మి భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:** పట్టణంలోని 23వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త కంచర్ల విజయలక్ష్మి బుధవారం మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి విజయలక్ష్మి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభు ్యలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు కంచర్ల శ్రీనివాసారవు, కందుల రమణ, చేవూరి కృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్ కంచర్ల కరుణ, బొల్లయ్య, గుడిపల్లి సాంబశివరావు, తెల్లబాటి మోహనకృష్ణ, కంచర్ల వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## చందవరంలో జరిగిన గొడవ కుటుంబాల మధ్య గొడవే

### : నరసరావుపేట డిఎస్‌పి కెవి మహేష్

**నాదెండ్ల, ఆగస్టు23, ప్రభాతవార్త:** మండలంలోని చందవరం గ్రామంలో ఇటీవల జరిగిన గొడవలు, దాడులు కుటుంబకలహాలు మధ్యనే జరిగిందని నరసరావుపేట డిఎస్‌పి కెవి మహేష్ తెలిపారు. బుధవారం చిలకలూరిపేట రూరల్ సర్కిల్ కార్యాలయం విజిట్‌కు వచ్చిన సందర్భంగా ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి కెవి మహేష్ మాట్లాడుతూ ఆ గొడవ జరిగిన



వెంటనే అక్కడకు వెళ్లి పూర్తిస్థాయిలో విచారించడం జరిగిందన్నారు. ఇది రాజకీయ కక్షల నేపద్యంలో జరిగింది కాదని తమ విచారణలో తెలిసిందన్నారు. కేవలం కుటుంబాల మధ్య జరిగిన ఘటననేనని డిఎస్‌పి వివరించారు. దీనికి ఎటువంటి రాజకీయ కక్షలు లేవని ఆయన వివరించారు. దీనికి భాద్యులైన వారిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎస్‌పి వివరించారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ వై అచ్చయ్య, నాదెండ్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఆంధ్ర పౌరుషం ప్రకాశం


**గుంటూరు కల్చరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

భారతీయుడి ఆత్మగౌరవానికి, తెలుగు వాడి ఆత్మస్థైర్యానికి ఆంధ్ర పౌరుషానికి నిలువెత్తు నిదర్శనం టంగుటూరి ప్రకాశం అని అవగాహన సంస్థ సభ్యులు జయంతి కార్యక్రమంలో నివాళులరి ్పంచారు. సీనియర్ ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ తెలుగుజాతి ఆశయాలకు, ఆదర ్శలకు ప్రకాశం పంతులు ప్రతిరూపమని వారి దేశభక్తి కార్యదీక్ష, త్యాగశీలం, ముక్కుసూటితనం



ఆదర్శనీయమైనవన్నారు. కార్యక్రమంలో న్యాయవాది హరి, విద్యావేత్త చంద్రయ ,సదాశివమ్, తిరుపతయ్య, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# జయహో భారత్



# ఇది ఎంతోమంది కఠోర శ్రమ

## - ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 23 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయోగ విజయం ఎంతో మంది కఠోరశ్రమగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. మిషన్ ఆపరేషన్ కాంప్లెక్స్‌లో ఆయన శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. చంద్రయాన్ ప్రాజెక్టు డిజైన్‌లో ముందు నుంచి ఉత్సాహంతో పాల్గొన్న వారిని గుర్తు చేసుకున్నారు. సీనియర్ శాస్త్రవేత్తలు కిరణ్‌కుమార్, కమలాకర్, కోటేశ్వరరావు వంటి వారిని ఆయన అభినందించారు. ప్రస్తుతం యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్‌గా ఉన్న శంకరన్ వంటివారు బాగా కష్టపడ్డారని చెప్పారు. చంద్రయాన్-1, చంద్రయాన్-2 ప్రయోగాలలో పాలుపంచుకున్న అప్పటి శాస్త్రవేత్తలు, చంద్ర యాన్-3 ఇంతటి విజయం సాధించడానికి మార్గం చూపించారని ఛైర్మన్ చెప్పారు. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ తర్వాత ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను ఎంతోమంది అభినందించారు.

**నాలుగేళ్ల ముందే సాధించాల్సింది - శంకరన్**

నాలుగేళ్ల ముందే 2019లోనే చంద్రయాన్-2 ద్వారా ఈ అద్భుత విజయం సాధించాల్సిందని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ శంకరన్ పేర్కొన్నారు. చంద్రయాన్-2 ప్రయోగం చివరి క్షణాల్లో మాత్రమే విఫలమైందన్నారు. ప్రస్తుతం చంద్రయాన్-3 ప్రయోగం జరిగినప్పుడు తనను మాట్లాడమంటే సాఫ్ట్ ల్యాండింగ్ తర్వాతే మాట్లాడతానని చెప్పానని, ఇప్పుడు ఈ విజయం తర్వాత గొప్పగా మాట్లాడుతున్నట్లు చెప్పారు. 44 ఏళ్లుగా ఇటువంటి సక్సెస్‌ను ఎదురు చూసినట్లు శంకరన్ అన్నారు. భారత అంతరిక్ష పరిశోధనను చంద్రయాన్-3 ప్రయోగ విజయం అంచనాలు పెంచేసిందన్నారు. విమర్శకులు కూడా తమకు ఉపయోగపడ్డారని, ప్రజలు గట్టి నమ్మకం పెంచుకున్నందు వల్లే ఈ విజయం సాధ్యమయిందన్నారు. శంకరన్ మాట్లాడుతున్నంత సేపు సహచర శాస్త్రవేత్తలు ఆనందంతో చప్పట్లు కొడుతూనే ఉన్నారు.

**టైమ్‌లైన్ ప్రకారమే అంతా సవ్యంగా - వీరముత్తువేల్**

చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ టైమ్‌లైన్ ప్రకారమే సవ్యంగా జరిగిందని ప్రాజెక్టు డైరెక్టర్ వీరముత్తువేల్ తెలిపారు. చంద్రునిపై పరిశోధనలు చేసే నాలుగో దేశంగా భారత్ అవతరించిందని ఆయన అంటూ నావిగేషన్ కంట్రోల్, ఇంజనీరింగ్ సిబ్బంది, రివ్యూ కమిటీ, ప్రాజెక్టు అధికారులు ఎంతో గొప్పగా సహకరించినట్లు చెప్పారు. ఈ సంక్లిష్టమైన ప్రక్రియను అందరి సహకారంతోనే సాధించామన్నారు. మిషన్ ఆపరేషన్ డైరెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ బృందం సభ్యులు ఏ తప్పు లేకుండా అనుకున్నట్లు విధులు నిర్వహించడం వల్లనే చంద్రయాన్-3 నూటికి నూరుశాతం విజయవంతమైందన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ కల్పన తన ప్రసంగంలో ఇది సంతోషకరమైన రోజుగా అభివర్ణించారు. చంద్రయాన్-3 బృందం పనితీరుతో పాటు ఇస్రో పెద్దల సహకారం, ప్రభుత్వ ప్రోత్సాహం వల్లనే ఈ ఘన విజయం సాధ్యమయిందని ఆమె అన్నారు.

# చంద్రునిపై మానవ సహిత ప్రయోగం చేస్తాం



## అవసరమైతే ఇతర దేశాలకు కూడా సహకరిస్తాం..

## ఇక మరిన్ని గ్రహాల పరిశోధనలు: ప్రధాని మోడీ

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన చరిత్ర సరికొత్త ప్రయోగాలు చేపడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఆయన జాతిని ఉద్దేశించి మాట్లాడారు. తాను బ్రిక్ దేశాల సదస్సులో దక్షిణాఫ్రికాలో ఉన్నప్పటికీనా మనసంతా మీ వద్దే ఉందని దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చంద్రయాన్-3 ప్రయోగ విజయం నవ భారత నిర్మాణానికి నాందిగా చెప్పారు. 140 కోట్ల హృదయాలు ఈ రోజు ఉప్పొంగాయని, భారత్‌లో కొత్త ఉత్సాహం ఉరకలెత్తుతోందని మోడీ అన్నారు. ఒక మహా సముద్రాన్ని అలవోకగా ఈదిన అనుభవం తనకు వచ్చిందన్నారు.

అమృత మహోత్సవం సమయాన ఇది మరపురాని గఘన విజయంగా చెప్పారు. భూమి మీద కలలు కంటే అది చంద్రునిపై సాకారమైందని మోడీ చెబుతూ ప్రస్తుతం చందమామపై ఇండియా ఉందని చెప్పారు. భవిష్యత్‌లో మానవ సహిత ప్రయోగాలను విజయవంతంగా చేపడతామని, అందులో చంద్రుని మీద కూడా మనిషిని పంపించే అవకాశం లేకపోలేదన్నారు. ఈ ప్రయోగాలలో ఇతర దేశాలకు సహకరిస్తామని మోడీ చెప్పారు. చంద్రయాన్-3 ప్రయోగంతో ప్రపంచ రికార్డు సాధించడం మన ఉజ్వల భవిష్యత్తుకు దారి చూపిస్తుందన్నారు. ఆదిత్య ఎల్1, శుక్రయాన్ వంటి ప్రయోగాలు కూడా ఇస్రో చేపడుతుందని చెప్పారు. చందమామ మనకు చాలా దూరంగా ఉండేదని, ఈ క్షణాన అది తమకు అందుబాటులో ఉందన్న నమ్మకం కుదిరిందన్నారు. చరిత్ర సృష్టించిన ఇస్రో శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు. ఇది ఎప్పటి నుంచో దేశ ప్రజలు ఎదురుచూస్తున్న అపూర్వ ఘట్టమన్నారు. చంద్రునిపై ఉపగ్రహాన్ని దించడం కాకుండా దక్షిణ ధ్రువంపై ఎవరూ అడుగుపెట్టలేని చోట మన శాస్త్రవేత్తలు అద్భుతాన్ని సృష్టించారని మోడీ అభినందించారు.


# చంద్రయాన్ విజయంతో దేశమంతా సంబరాలు



చంద్రయాన్-3 ప్రయోగ విజయంతో బుధవారం దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు జేజేలు పలికారు. ఎన్నోవేల మంది విద్యార్థులు జయజయ ధ్వానాలతో సాఫ్ట్ ల్యాండింగ్ దృశ్యాలను వీక్షించారు. ప్రత్యేకించి భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోనూ సంబరాలు మిన్నంటాయి. ఇకనకడి బ్రహ్మప్రకాష్‌హాలు, ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలలో ప్రత్యేకంగా షార్ ఉద్యోగులకు పెద్ద తెరలపై సాఫ్ట్ ల్యాండింగ్ దృశ్యాలు వీక్షించే అవకాశం కల్పించారు. శ్రీహరికోట సమీపంలోని అన్ని పల్లెలు, పట్టణాలలో బుధవారం సాయంత్రం టీవీలకు అతుక్కుపోయారు. సామాజిక మాధ్యమాలలోనూ ఈ దృశ్యాలు వీక్షించారు. ఇటీవల రష్యా ప్రయోగించిన లూనా-25 ఉపగ్రహం విఫలం చెందడంతో ఆ ప్రభావం మన చంద్రయాన్-3 మీద పడుతుందేమోనని అనేకమంది సందేహాలు ఉన్నాయి. వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ నమ్మకంగా విక్రమ్ ల్యాండర్ గతంలోలాగా క్రాష్ ల్యాండింగ్ కాకుండా హ్యాపీ ఎండింగ్ ఇచ్చింది. ఇదిలావుంటే శ్రీహరికోటలో పనిచేసిన విశ్రాంత శాస్త్రవేత్తలు, బుధవారం మొత్తం యమబిజీగా గడిపారు. వివిధ టెలివిజన్ ఛానళ్లు వీరి అభిప్రాయాల కోసం పోటీపడ్డాయి. ఎంతోమంది విశ్రాంత శాస్త్రవేత్తలు అత్యంత విలువైన సమాచారాన్ని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా స్టుడియోలలోను, ఫోన్లలోను శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 గురించి అనేక వివరాలు సమగ్రంగా అందజేశారు. ఇక శ్రీహరికోటలో అతి త్వరలో జరగనున్న సూర్య పరిశోధనల కోసం ప్రయోగించే ఆదిత్య ఎల్1 గగన్‌యాన్ మానవ రహిత ప్రయోగాలపై శాస్త్రవేత్తలు దృష్టి కేంద్రీకరించారు.

# ఇక ల్యాండర్, రోవర్‌లు ఏంచేస్తాయి?

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రయోగించిన చంద్రయాన్-3 బుధవారం సాయంత్రం 6.04 గంటలకు దిగింది. ఇదివరకు ఏ దేశం దిగని చంద్రుడి దక్షిణ ధృవంలో చంద్రయాన్ దిగనుండటంతో ఈ చారిత్రక ఘట్టాన్ని చూసేందుకు యావత్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూసింది. చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా దిగిన తర్వాత ల్యాండర్, రోవర్‌లు ఏం పని చేస్తాయనే విషయాన్ని ఓసారి పరిశీలిస్తే ల్యాండింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయిన అనంతరం ల్యాండర్ విక్రమ్ లోపలి నుంచి ప్రజ్ఞాన్ రోవర్ బయటికొస్తుంది. సైడ్ ప్యానళ్లను ర్యాంప్‌గా ఉపయోగించుకుంటూ జాబిల్లి ఉపరితలంపైకి అది చేరుకుంటుంది. ఆ పరిసర ప్రాంతాల్లో 14 రోజుల పాటు ల్యాండర్, రోవర్‌లలో ఉన్న పేలోడ్‌లు తమ విధులని కొనసాగిస్తాయి. ల్యాండర్‌చేసే పరిశోధనలు నేరుగా భూమ్మీద ఉన్న పర్యవేక్షణ కేంద్రంతో కమ్యూనికేట్ చేసినప్పటికీ రోవర్ మాత్రం ల్యాండర్‌కు మాత్రమే కమ్యూనికేట్ చేసే వీలుంది. చంద్రయాన్ 2లో పంపించిన ఆర్బిటార్ ఇప్పటికే చంద్రుడి చుట్టూ తిరుగుతున్నందున చంద్రయాన్-3లో దాన్ని పంపించలేదు. ప్రొపల్షన్ మాడ్యూల్‌తోపాటు ల్యాండర్, రోవర్‌లను మాత్రమే పంపించారు. వీటిలో మొత్తం అయిదు పరిశోధక పేలోడ్‌లు ఉన్నాయి. జాబిల్లిపై వాతావరణ పరిస్థితులు, ఉపరితల నిర్మాణం వంటి అంశాలను అవి నిశితంగా శోధిస్తాయి. అవేంటంటే ల్యాండర్ మాడ్యూల్ లేదా ల్యాండర్‌ను చంద్రుడి 100 కిలోమీటర్ల కక్ష్యలోకి ప్రవేశపెట్టడమే ప్రొపల్షన్ మాడ్యూల్ ప్రధాన నిధి. ఈ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయింది. అయితే ప్రొపల్షన్ మాడ్యూల్‌లో ఒక పేలోడ్ ఉంది. దానిపేరు స్పెక్ట్రో పొలారిమెట్రీ ఆఫ్ హాబిటబుల్ ప్లానెట్ ఎర్త్. చంద్రుడి చుట్టూ తిరుగుతూ స్పెక్ట్రోమీటర్, ఉష్ణ ప్రసరణ పరిశీలన సాధనాల సహాయంతో



విక్రమ్ ల్యాండర్



ప్రజ్ఞాన్ రోవర్

చంద్రుడి మీద నుంచి భూమిపై పరిశీలన జరుపుతుంది. దాదాపు ఇది మూడు నుంచి దాదాపు ఇది మూడు నుంచి ఆరు నెలలు పనిచేయనుంది. ఇక చంద్రయాన్-3లో వెళ్లిన ల్యాండర్ పేరు విక్రమ్. దీని బరువు 1749.8 కిలోలు. జీవితకాలం 14 రోజులు. 2 రెండుమీటర్ల పొడవు, 2మీ.వెడల్పుతో కూడిన ఈ ల్యాండర్‌తో మూడు పేలోడ్‌లను అమర్చారు. రేడియో అనాటమీ ఆఫ్ మూన్ బౌండ్ హైపర్‌సెన్సిటివ్ ఐనోస్పియర్ అండ్ అట్మాస్పియర్, చంద్రుడి ఉపరితలంపై ప్లాస్మా సాంద్రతపై అధ్యయనం చేస్తుంది. చంద్రాస్ సర్ఫేస్ థర్మో ఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్, చంద్రుడి ఉపరితలంపై ఉష్ణలక్షణాలను కొలుస్తుంది. ఇన్‌స్ట్రుమెంట్ ఫర్ లూనార్ సిస్మిక్ యాక్టివిటీ చంద్రయాన్ 3 దిగిన ప్రాంతంలో భూకంపాల తీవ్రతపై ఇది ప్రయోగాలు చేస్తుంది. జాబిల్లి పొరలు, మట్టి స్వభావాన్ని పరిశీలిస్తుంది. భవిష్యత్తులో ప్రయోగాలకు అనుగుణంగా ఇది ఉపయోగపడుతుంది. లేజర్ రెట్రోరిఫ్లెక్టర్ అర్రే : ఇది అమెరికా అంతరిక్ష పరిశోధక సంస్థ నాసాకు చెందని పరికరం. చంద్రుడిపై గతిశాస్త్రాన్ని అర్థం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఇందులో ఏడు సెన్సార్లు ఉంటాయి. ల్యాండర్ హజార్డ్ డిటెక్షన్ అండ్ అవాయిడెన్స్ కెమెరా కూడా ఇందులోనే ఉంది. ఇలా ల్యాండర్‌లో మొత్తంగా ఆరు ప్రక్రియలున్నాయి. ల్యాండర్ లెగ్, రోవర్‌ర్యాంప్, రోవర్, ఐఎల్ఎస్ఎ, రాంభా, చాస్టే పేలోడ్‌లనుతో పాటు వీటిని అనుసంధానించే సురక్షిత వ్యవస్థ. ఎక్స్‌బ్యాండ్ యాంటెన్నాలున్నాయి. ఇక ల్యాండర్‌లో పంపించిన రోవర్ పేరు ప్రజ్ఞాన్. దీని బరువు 26 కిలోలు. జాబిల్లి ఉపరితలంపై సురక్షితంగా దిగిన తర్వాత అందులో నుంచి బయటకు వస్తుంది. ఆరు చక్రాల సహాయంతో చంద్రుడి ఉపరితలంపై తిరుగుతూ 14 రోజులు పనిచేస్తుంది. ఇందులో రెండు పేలోడ్‌లు ఉన్నాయి. లేజర్‌ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్: గుణాత్మక, నిర్మాణాత్మక మూలకాలను విశ్లేషించడానికి ఉపయోగపడుతుంది. ఈ పరికరంలో ఉన్న లేజర్ మట్టిపై పడుతుంది. అలా దాన్ని కరిగించడం ద్వారా అందులో ఉన్న రసాయన మూలకాలు, ఖనిజ సంపదను గుర్తించడంలో దోహదపడుతుంది. ఆల్ఫా పార్టికల్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ : ల్యాండింగ్ అయిన ప్రదేశంలోని మట్టి, రాళ్లలో ఉన్న రసాయనాలు గుర్తిస్తుంది. ముఖ్యంగా మెగ్నీషియం, అల్యూమినియం, సిలికాన్, పొటాషియం, కాల్షియం, టైటానియం వంటి మూలకాలను గుర్తించే పనిలో నిమగ్నమవుతుంది. సోలార్ ప్యానెల్‌ల ద్వారా శక్తిని పొందే విక్రమ్, ప్రగ్యాన్‌ల జీవితకాలం 14 రోజులే. అందుకే చంద్రుడిపై సూర్యరశ్మి ఉన్నంతసేపే ఈ వ్యవస్థలన్నీ సక్రమంగా పనిచేస్తాయి. సూర్యాస్తమయం అయ్యాక మొత్తం అంధకారంగా మారుతుంది. ఆ సమయంలో ఉష్ణోగ్రతలు మైనస్ 180 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో ల్యాండర్, రోవర్ వ్యవస్థలు మనుగడ సాగించడం సాధ్యం కాదు. 14 రోజుల తర్వాత మళ్లీ అక్కడ సూర్యోదయంఅయ్యాక ల్యాండర్, రోవర్‌లపై సూర్యరశ్మి పడి, ఒకవేళ మళ్లీ అవి పనిచేస్తే మరింత ప్రయోజనమేనని ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# మూడో చంద్రయాన్ ఖర్చు రూ. 615 కోట్లు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 23 ప్రభాతవార్త:** అంతరిక్షంలో భారత కీర్తిపతాక మరోసారి రెపరెపలాడింది. అగ్రరాజ్యాలకు అందని ద్రాక్షలా మిగిలిన చంద్రుని దక్షిణ ధ్రువంపై మన చంద్రయాన్-3 లోని విక్రమ్ ల్యాండర్ బుధవారం సాయంత్రం కాలుమోపింది. ఈ విజయం ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రపంచ వ్యాప్త కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టింది. అయితే ఇది ఒక్కరోజు శ్రమకాదు. 15 సంవత్సరాల కఠోరశ్రమ. ముచ్చటగా మూడోసారి మాత్రమే చంద్రయాన్-3 నూరుశాతం విజయవంతమైంది. 2008 అక్టోబర్ 22న పిఎస్ఎల్‌వి సి-11 రాకెట్ ద్వారా చంద్ర యాన్-1ను ప్రయోగించారు. దానికి అయిన ఖర్చు 386 కోట్లు. 1380 కిలోల బరువు ఉన్న చంద్రయాన్-1 ప్రయోగం విజయవంతం అయ్యింది కానీ 312 రోజుల తర్వాత ఇస్రోతో దాని సంబంధాలు తెగిపోయాయి. అప్పట్లో చంద్రునిపై నీటి జాడలు ఉన్నట్లు చంద్రయాన్-1 గుర్తించింది. మూన్ ఇంప్లాక్ట్ ప్రోబ్ అనే పరికరం చంద్రుని చేరింది. ఇస్రో ఛైర్మన్‌గా ఆ ప్రయోగాన్ని జి.మాధవన్ నాయర్ పర్యవేక్షించారు.

ఆ తర్వాత 11 సంవత్సరాల అనంతరం 2019 జూలై 22న జిఎస్ఎల్‌వి మార్క్3 ఎం1 రాకెట్ ద్వారా చంద్రయాన్-2ను ప్రయోగించారు. అప్పట్లో దానికి భారీగా ఖర్చుపెట్టారు. మొత్తం 978 కోట్లుగా తేల్చారు. ఆర్బిటర్ బరువు 2379 కిలోలైతే, విక్రమ్ ల్యాండర్ బరువు 1471 కిలోలుగా ఉంది. ప్రజ్ఞాన్ రోవర్ 27 కిలోలతో నిర్మించారు. అప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా కె.శివన్ వ్యవహరిస్తున్నారు. చంద్రయాన్-2లోని ఆర్బిటర్ ఇప్పటిదాకా పనిచేస్తోంది. అయితే అదే ఏడాది సెప్టెంబర్ 7న 48రోజుల ప్రయాణం తర్వాత చంద్రయాన్-2లోని విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోగా, హార్డ్ ల్యాండింగ్‌తో కనుమరుగైపోయింది. 2014లో మార్స్ మీద మంగళయాన్ ప్రయోగించారు. ఇది మొదటిసారి విజయవంతమై ప్రపంచ శాస్త్రవేత్తలను ఆశ్చర్య పరిచింది. అయితే చంద్రునిపై పరిశోధనలు చేసి తీరాలని భారత్ చంద్రయాన్-3ని రూపొందించారు. ప్రస్తుత ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో చంద్రయాన్-2లోని పొరపాట్లు లేకుండా సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉపగ్రహాన్ని తయారుచేసి జూలై 14న ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా ప్రయోగించారు. దీనికి ఖర్చు రూ.615 కోట్లు మాత్రమే. 41వ రోజు చంద్ర యాన్-3 ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి వేరుపడి ఉన్న విక్రమ్ ల్యాండర్ తనలోపల ఇముడ్చుకున్న రోవర్‌తో సహా చంద్రుని దక్షిణ ధ్రువంపై బుధవారం సాయంత్రం శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం క్షేమంగా దిగింది.

**దేశ వ్యాప్తంగా పూజలు, ప్రార్థనలు**

చంద్రయాన్-3 ప్రయోగవిజయాన్ని కోరుతూ బుధవారం దేశ వ్యాప్తంగా పలుచోట్ల పూజలు నిర్వహించారు. సర్వమత ప్రార్థనలు జరిగాయి. పాఠశాలల విద్యార్థులు సైతం దేవాలయాలకు వెళ్లి చంద్రయాన్-3 విజయవంతం కావాలని మొక్కుకున్నారు. అనేకచోట్ల పాఠశాలలు, కళాశాలల్లో చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ దృశ్యాలను తెరల మీద ప్రదర్శించారు. అమెరికాకు చెందిన ఒక ప్రవాస భారతీయుడు చంద్రయాన్-3 సైకత శిల్పాన్ని అత్యద్భుతంగా రూపొందించారు. పాకిస్తాన్ మాజీమంత్రి ఒకరు చంద్రయాన్-3 విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రకటన చేశారు. మొత్తంమీద బుధవారం విశ్వ వ్యాప్తంగా చంద్రయాన్-3 విజయాన్ని కోరుతూ ఆసక్తిని ప్రదర్శించారు.

# పలుదేశాల్లో ప్రత్యక్ష ప్రసారం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** చంద్రుడిపై లాండర్‌ను విజయవంతంగా లాండ్ చేయడంలో భారత్ సాధించిన విజయం బుధవారం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ప్రజలు లైవ్ టెలికాస్ట్‌లో వీక్షించారు. ఎప్పుడూ భారత్‌ను ద్వేషించే దాయాది దేశం పాకిస్తాన్‌లోనూ ప్రజలు ఈ దృశ్యాలను లైవ్‌లో చూడడం గమనార్హం. అంతకు ముందు చంద్రయాన్3 ని లైవ్‌లో చూపాలని పాకిస్తాన్‌కు చెందిన మంత్రులతో పాటు పలువురు ప్రముఖులు కోరడం విశేషం. ఇంకోవైపు చంద్రయాన్‌విజయవంతం అవడంపైదేశ వ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. భారత్ అంటే పాకిస్తాన్‌కు ఎంత కోపమనేది తెలిసిందే. ప్రతీ విషయాన్ని భారత్‌పై అక్కసు వెళ్లగక్కే పాక్ భారత్ ప్రయోగించిన చంద్రయాన్ 3 విషయంలో మాత్రం సానుకూలంగా వ్యవహరించడం అందరిని ఆశ్చర్యపరిచింది. చంద్రయాన్ ప్రయోగించింది మొదలుకొని బుధవారం సాయంత్రం ఆరు గంటల మూడు నిమిషాలకు దీనిని చంద్రుడి దక్షిణ కక్షపై దించే వరకు జరిగిన పరిణామాలపై దాయాది దేశం పాకిస్తాన్‌లో అన్ని వర్గాల వారు ఆసక్తిగా తిలకించారు. బుధవారం ఉదయం నుంచే ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు చంద్రయాన్ గురించి ఆసక్తిగా ఎదురుచూడగా పాకిస్తాన్‌లో కూడా దీని గురించే అందరు చర్చించడం విశేషం.

# అవిరళకృషి చేసిన శాస్త్రవేత్తలు

**బెంగళూరు, ఆగస్టు 23:** జాబిల్లి దక్షిణ ధృవంపై చంద్రయాన్ 3 వ్యోమనౌక అడుగుపెట్టే క్షణంకోసం యావత్ భారతావని ఎంతో ఉద్విగ్నంగా ఎదురు చూస్తోంది. 41 రోజుల ప్రయాణం తర్వాత చంద్రుడి ఉపరితలంపై దిగేందుకు విక్రమ్ ల్యాండర్ సన్నద్ధమైంది. ఈ సందర్భంగా చంద్రయాన్ 3 మిషన్‌లో ఎంతో మంది ఇస్రో శాస్త్ర వేత్తలు కీలకంగా వ్యవహరించారు. మరి ఈ శాస్త్రవేత్తల బృందాలకు నాయకత్వం వహించిన కీలక వ్యక్తుల గురించి తెలుసుకుందాం.

**ఎస్ సోమనాథ్ భారతి, ఇస్రో ఛైర్మన్ :**

చంద్రయాన్ 3ని నింగిలోకి తీసుకెళ్లినలాంచ్ వెహికల్ మార్క్ 3 రూపకల్పనలలో ఈయన కీలకంగా వ్యవహరించారు. 2022 జనవరిలో ఆయన ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు వరకుఆయన విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో లిక్విడ్ ప్రొల్షన్ సిస్టమ్ సెంటర్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. చంద్ర యాన్-3తోపాటు త్వరలో ఇస్రో చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ మిషన్, సోలార్ మిషన్ ఆదిత్య ఎల్1 పనులను ఆయన పర్యవేక్షిస్తున్నారు. బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ పూర్వ విద్యార్థి, పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్-3ల నిర్మాణం, ప్రొపల్షన్ సిస్టమ్ డిజైన్, డైనమిక్స్ డిజైన్, సెపరేషన్ సిస్టమ్ వంటి విభాగాల్లో ఈయనకు అపార అనుభవం ఉంది.

**పి వీరముత్తువేల్, చంద్రయాన్ 3 ప్రాజెక్టు డైరెక్టర్:**

2019లో చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఈయన బాధ్యతలు చేపట్టారు. కొత్త రోవర్, ల్యాండర్ నిర్మాణం ఈయన పర్యవేక్షణలోనే జరిగింది. ఐఐటి మద్రాస్ నుంచి సాంకేతిక విభాగంలో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. చంద్రయాన్ 2 మిషన్ ప్రాజెక్టు డైరెక్టర్ వనితా ఆధ్వర్యంలో ఈయన పని చేశారు. చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు బెంగళూరులోని ఇస్రో కేంద్రంలో ఉన్న స్పేస్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రోగ్రామ్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు, మంగళయాన్ మిషన్‌లో కూడా భాగస్వామ్యం అయ్యారు.



**కె కల్పన్, చంద్రయాన్ 3 డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ :**

కల్పన చెన్నైలో బిటెక్ పూర్తయిన వెంటనే ఇస్రోలో శాస్త్రవేత్తగా విధుల్లోచేరారు. తొలుత శ్రీహరికోటలో పదేళ్లపాటు విధులు నిర్వహించారు. 2005లో బదిలీపై బెంగళూరులోని ఉపగ్రహ కేంద్రానికెళ్లి అక్కడ విధులు నిర్వహించారు. అయిదు ఉపగ్రహాల రూపకల్పనలో పాలు పంచుకున్నారు. చంద్రయాన్ 2 ప్రాజెక్టులో ఈమె భాగస్వామ్యం ఉంది. ప్రస్తుతం చంద్రయాన్ 3 ప్రాజెక్టు అసోసియేటెడ్ డైరెక్టర్‌గా వ్యవహరి స్తున్నారు.

**ఎస్ ఉన్ని కృష్ణన్ నాయర్, డైరెక్టర్, విఎస్ఎస్‌సి:**

కేరళలోని తుంబాలో ఉన్న విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చంద్రయాన్ 3ని నింగిలోకి తీసుకెళ్లిన ఎల్‌ఎమ్‌వి3ని విఎస్ఎస్‌సిలో నిర్మించారు. చంద్రయాన్2 మిషన్‌లో కూడా ఉన్ని కృష్ణన్ విఎస్ఎస్‌విలోని తన బృందంతో కలిసి కీలకపాత్ర పోషించారు.

**ఎం శంకరన్ డైరెక్టర్, యూఆర్ఎస్‌సి:**

2021లో యూఆర్‌రావ్ శాటిలైట్ సెంటర్ డైరెక్టర్‌గా ఎమ్ శంకర్ బాధ్యతలు చేపట్టారు. ఈయ నను ఇస్రో పవర్‌హౌస్‌గా పరిగణిస్తారు. ఉపగ్రహాలకు అవసరమైన పవర్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయడంలో ఈయనకు మూడుదశాబ్దాల అనుభవంఉంది. భౌతికశాస్త్ర పట్టభద్రుడైన శంకరన్ చంద్రయాన్ 3 మిషన్‌లో కీలకమైన ల్యాండర్ శక్తిని పరీక్షిం చేందుకు అవసరమైన చంద్రుడి ఉపరితలాన్ని పోలిన నిర్మాణాన్ని భూమిపై రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. గతంలో ఈయన చంద్రయాన్ 1, చంద్రయాన్ 2 మిషన్‌లో కూడా పనిచేశారు.

**వి నారాయణన్, డైరెక్టర్, ఎల్‌పిఎస్‌సి :**

తిరువనంతపురంలోని లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. చంద్రయాన్ 3 లోని విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్‌కు అవసరమైన థ్రస్టర్లను ఈయన నాయత్వంలోనే అభివృద్ధి చేశారు. ఐఐటి ఖరగ్‌పూర్ పూర్వ విద్యార్థి, క్రయోజెనిక్ ఇంజిన్స్ నిర్మాణంలో ఈయన నిపుణుడు.

**బిఎన్ రామకృష్ణ, డైరెక్టర్, ఐఎస్‌టిఆర్‌ఎసి :**

బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్ సెంటర్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. విక్రమ్ ల్యాండింగ్ ప్రక్రియలో 17 మినిట్స్ ఆఫ్ టెర్రర్‌గా శాస్త్రవేత్తలు అభివర్ణి స్తున్న ప్రక్రియను ఇక్కడి నుంచే పర్యవేక్షిస్తారు. భారత దేశంలోని 32 మీటర్ల అతిపెద్ద డిష్ యాంటెనా ఈ కేంద్రంలోనే ఉంది. దీని సాయంతోనే శాస్త్రవేత్తలు విక్రమ్ ల్యాండర్‌కు కమాండ్‌లు పంపుతారు.

# జంతువులు సంపర్కంలో భాగమే కాలినడకమార్గాల్లో చిరుతల కదలికలు

**తిరుమల,ఆగస్టు 23ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగా అడవుల్లో సంచరించే జంతువులు, వన్యమృగాలు జులై నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో సంపర్కం సమయం అని, ఈ కారణంగానే చిరుతపులులు కాలినడక మార్గాల్లో కదలికలున్నాయని అటవీశాఖ సిసిఎఫ్ నాగేశ్వరరావు తెలిపారు. తిరుమల నడకదారాలో చిరుతలను పట్టుకునేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తిరుమల నడకదారిలో అలిపిరి మార్గంలో 300 ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుచేసి ,వందమంది సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారన్నారు. ట్రాఫ్ కెమెరాల్లో వారంరోజులుగా ఒకఎలుగుబంటి, ఒకచిరుతపులి మాత్రమే కదలికలు



గమనిస్తున్నామన్నారు. అలిపిరి నడకమార్గంలో మోకాలిమెట్టు, లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ట్రంక్ లైజింగ్ ఎక్విప్‌మెంట్ సిద్ధంగా పెట్టుకున్నట్లు చెప్పారు. తిరుమల కాలినడక మార్గాల్లో భక్తుల రక్షణకు తీసుకున్న చర్యలు, చిరుతలు,ఎలుగుబంట్లు పట్టివేతకు ఏర్పాటుచేసిన బోనుల గురించి బుధవారం ఉదయం తిరుపతిలో ఏర్పాటుచేసిన మీడియాప్రతినిధుల సమావేశంలో సిసిఎఫ్ నాగేశ్వరరావు వివరాలు వెల్లడించారు. ఇప్పటికే కాలినడక మార్గాల్లో నిబంధనలు అమలుచేస్తున్నామని, సాయంత్రం 6గంటల నుండి ఉదయం 6గంటల వరకు ఘాట్‌లో ద్విచక్రవాహనాల నిషేదం, కాలినడక మార్గాల్లో మధ్యాహ్నం 2గంటల తరువాత 12ఏళ్ళలోపు పిల్లలను అనుమతించకపోవడం, భక్తులను వందమంది లెక్కన గుంపుగా ,అటవీ,భద్రత సిబ్బంది భద్రత నడుమ అనుమతినిస్తున్నామన్నారు. మెట్లమార్గంలో భక్తులు గుంపుగా వెళ్ళేలా చూస్తున్నామని తెలిపారు. టిటిడి నుంచి అవసరమైన పూర్తిసహకారం అందిస్తున్నారని, చిరుత,ఎలుగుబంటి కూడా ఈ పరిసర ప్రాంతాల్లో కదలికలు లేవన్నారు. శ్రీవారిమెట్టు, అలిపిరి నడకమార్గంలో ఒక చిరుత, ఎలుగుబంటి మాత్రమే ఉన్నాయన్నారు.

## ఎపిపిసిసి కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం 152వ జయంతి

**విజయవాడ.ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ కార్యాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, పార్టీ నగర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరహరశెట్టి మాట్లాడుతూ టంగూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసారన్నారు. ఆయనను నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహాత్మాగాంధీతో పాలసీల విషయంలో చర్చలు జరిపిన వ్యక్తిగా ప్రకాశం పంతులుని గుర్తుపెట్టుకోవాలన్నారు. స్వరాజ్య పత్రికను మూడు భాషల్లో నడిపిన యోధుడన్నారు. టంగుటూరి పేదరికంలో పుట్టినా, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి, విలువలకు కట్టుబడిన నేత అని కొనియాడారు. టంగుటూరి 152వ జయంతిని పురస్కరించుకుని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ నివాళిని అర్పించారు. ఆయన విరోచిత పోరాటలను, పరిపాలనా విధానాలు స్ఫూరిదాయకమని తమ సందేశాలు వెలువరించారు.

# విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు కార్మికులు మృతి

**శ్రీకాకుళం, ఆగస్టు 23 ప్రభాతవార్త** ఎచ్చెర్ల మండలం ముద్దాడ పంచాయతీ సెగిడిపేటలో ఓ వ్యవసాయ పొలంలో బోరు తవ్వుతున్న క్రమంలో విద్యుత్ వైర్లు తాకడంతో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సెగిడిపేటకు చెందిన రైతు యాగాటి హేమాచలం పొలంలో వి.రమణ (రణస్థలం)కు చెందిన వాహనంతో బుధవారం బోరు బావిని తవ్వుతున్నారు. ఈ వాహనంలో ఒడిశాకు చెందిన ఐదుగురు కార్మికులు పని చేస్తున్నారు. బోరు తవ్వుతుండగా పైన విద్యుత్ తీగలు ఉన్నాయన్న విషయాన్ని మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో విద్యుత్ తీగలకు గొట్టాలు తాకి బిసుము సౌర (20), హుండ భాగ్గిరా (31) అనే కార్మికులు మృతి చెందారు. ఒడిశా నుంచి వీరురెండు నెలల క్రితం ఈ జిల్లాకు వచ్చి ఈ వాహనంతో వివిధ ప్రాంతాల్లో బోర్లు తవ్వుతున్నారు. ఒకే ప్రాంతం నుంచి వచ్చిన ఈ ఐదుగురు కార్మికులు ప్రతిరోజు ఏదో ఒక చోట బోరు తవ్వే పనిలో ఉండేవారు. ఇదే క్రమంలో సెగిడిపేటలో బోరు తవ్వేపనిలో ఉండగానే గొట్టాలకు విద్యుత్ వైర్లు తాకడంతో ఇద్దరు కార్మికులను విద్యుత్ తీగల రూపంలో మృత్యువు కాటేసింది. దీంతో మిగిలిన ముగ్గురు కార్మికులు తీవ్ర భాయాందోళనకు గురయ్యారు. అంత వరకు సరదాగా కబుర్లు చెప్పుకుంటూ పని చేసుకుంటున్న వీరిలో ఇద్దరు మృతితో విషాదం అలముకుంది. ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యన్నారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమ్తిం మృతదేహాలను శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు వచ్చేంత వరకు మృతదేహాలను ఉంచే అవకాశం ఉంది.

## దేశం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండల్లో కారీరిష్టి ,వరుణ యాగం

**తిరుమల,ఆగస్టు 23 ప్రభాతవార్తప్రతినిధి:** దేశం,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని... సకాలంలో మంచి వర్షాలు కురవాలని కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమలేశుని ప్రార్థిస్తూ చేపట్టిన కారీరిష్టి, వరుణయాగం బుధవారం ఉదయం శాస్త్రోక్తంగా ఆరంభమైంది. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో 32 మంది వేద,శ్రౌత,స్మార్థపండితులు వేదోక్తంగా తొలుత గణపతిపూజతో యాగాలు ప్రారంభించారు. రుత్వికులు నల్లటి దుస్తులు ధరించి ఈ యాగం చేపట్టారు.

# రైతుబాంధవుడు టంగుటూరి ప్రకాశం పంతులు

## జయంతి వేడుకలో నక్కా ఆనంద్‌బాబు నివాళి




టిడిపి జాతీయ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పించిన నక్కా ఆనంద్‌బాబు తదితరులు

**అమరావతి, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి ఆత్మస్థైర్యానికి నిలువుటద్దంలా నిలిచిన నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆంధ్రకేసరి చిత్రపటానికి తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. బుధవారం పార్టీ జాతీయ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో ఆనంద్‌బాబు మాట్లాడారు. ఎంతో త్యాగనిరతి, నిస్వార్థమైన రాజకీయవేత్తగా, దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన గొప్ప వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అని అన్నారు. పేదకుటుంబంలో జని ్మంచి అనేక కష్టాలు పడి మంచి విద్యను అభ్యసించి స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీషువారికి తన గుండెను చూపించి దమ్ముంటే కాల్చండి రా.అని పోరాటం చేసిన యోధుడు అన్నారు.. బ్రిటీషువారిచేత కూడ ఆంధ్రకేసరి అని పిలిపించుకున్న మహనీయుడు టంగుటూరి అని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆ రోజుల్లోనే 14 నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించిన రైతు బాంధవుడు ప్రకాశం పంతులు అని అన్నారు. తెదేపాలో చంద్రబాబు మొట్టమొదటి నుంచి కూడ మహనీయులను ఆదర ్ంగా తీసుకుని పరిపాలన చేసేవారని అన్నారు. ఇవాళ రాష్ట్రంలో ఇవన్నీ కన్పించటం లేదన్నారు. మహనీయుల త్యాగాలు వృధానే అన్నట్టు ఉందన్నారు. ఈ రాష్ట్రం మరలా టంగుటూరి ప్రకాశం పంతులుగారు కలలుగన్నటువంటి రాష్ట్రాన్ని సుభిక్షంగా ముందుకు తీసుకువెళ్లేటటువంటి చంద్రబాబు నాయకత్వం తీసుకురావాలని ప్రజలు ఆశిస్తున్నారని అన్నారు.

# ప్రముఖ కవి రాచపాళెంకు విమలా శాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం

**అనంతపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో** ప్రముఖ రచయిత, విమర్శకులు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డికి ఈ ఏడాది అత్యుత్తమ పురస్కారం లభించింది. 2023 సంవతసరానకు గాను విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారముకి ఎంపిక అయ్యారని అనంత పురానికి చెందిన విమలా శాంతి సాహిత్య సేవా సంస్త చైర్మన్, ప్రముఖకవి, శాంతి నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ సంస్థ తరపున ఈ ఏడాది విమల శాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారమును విమర్శరంగానికి ఇవ్వలనుకున్నాం అని కమిటీకి తెలియజేశానన్నారు. ఆ రంగంలో 75 సంవత్సరాలు–ఆపై బడిన సాహిత్య విమర్శకున్ని ఎంపిక



చేయండని జ్యూరీ సభ్యులు ఆచార్య ఎస్వీ సత్య నారాయణ, ఆచార్య మేడిపల్లి రవికుమార్, అట్టాడ అప్పల్నాయుడు లని కోరినట్లు శాంతి నారాయణ తెలిపారు. ఆ ముగ్గురు నాలుగైదు పేర్లను పరిగణలోకి తీసుకుని, సీరియస్‌గా చర్చించి అన్ని కోణాల్లో పరిశీలించిన తర్వాత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి పేరును విమలాస్మారక సాహిత్య జీవిత సాఫ్యల పురస్కారం కోసం ఎంపిక చేసి కమిటీ వారు నాకు తెలియజేశారు అని ఆయన చెప్పారు.

# పెరుగుతున్న శివయ్య హుండీ ఆదాయం రూ.1.38 కోట్లు రాబడి



**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని హుండీల ద్వారా భక్తులు సమర్పిస్తున్న రాబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఇక్కడి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహ్వణాధికారి కె వి సాగర్‌బాబు డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య,ఎసి మల్లికార్జున్ ప్రసాద్ సారథ్యంలో లెక్కింపు నిర్వహించారు. హుండీల్లో నగదు రూ.1కోటి,38 లక్షల 10వేల 380లు వచ్చినట్లు అధికారికంగా తెలిపారు. అలాగే హుండీల్లో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తులు సమర్పించిన వెండి నాగపడగలు రూపంలో 418.700 కిలోలు వచ్చింది. అలాగే బంగారు ఆభరణాలు 000.140.000 మిల్లిలు వచ్చింది.విదేశీ కరెన్సి 96 నోట్లు వచ్చాయి. యుయస్ఐ 49 మలేషియా 17 ఇతర దేశాలకు సంబందించిన 30 నోట్లు వచ్చినట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో 21రోజుల హుండీ రాబడి రూ.1.38కోట్లు వచ్చింది. గతంలో నెలకు 60లక్షల లోపు వస్తున్న ఆదాయాలు గణనీయంగా పెరగటానికి ఎన్నో కట్టుదిట్టమైన చర్యలు, కఠిన చర్యలు,దళారులపై నిఘా,కంచుగడపల వద్ద దళారుల ఆటకట్టించటంతో హుండీల ఆదాయాలు పెరిగాయని ఆలయ ఇఒ సాగర్‌బాబు వివరించారు.

శ్రీకాళహస్తీశ్వరుని ప్రాశస్త్యం రోజు రోజుకు పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.రాబోవు రోజుల్లో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తిరుమలేశుని దర్శనానికి వచ్చే ప్రతి ఒక్కరు వస్తారని ఇఒ వివరించారు. హుండీల ఆదాయాలు గణనీయంగా పెరుగుతుందన్నారు.

ఆలయం లో ప్రతి ఒక్కరు టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించాలనే నిబంధనలతో కొంత వరకు ఆదాయాలు పెరుగుతున్నాయని తెలిపారు.

## నారా లోకేష్‌పై డిజిపికి ఫిర్యాదు చేసిన పోసాని కృష్ణమురళి

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళీ బుదవారం రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసారు.తనకు మాజీ మంత్రి,టీడీపీ నేత నారా లోకేష్ నుంచి ప్రాణహని ఉందని ఫిర్యాదు చేసారు.తనను చంపడానికి కుట్ర చేస్తున్నట్లు కీలక సమాచాకం ఉందని,తనకు రక్షణ కల్పించాలని పోసాని డీజీపీకి ఫిర్యాదు చేసారు.అనంతరం ఆయన మీడియాతో పోసాని కృష్ణమురళీ మాట్లాడుతూ లోకేష్‌తో తనకు ప్రాణభయం ఉందన్నారు. తనను హత్య చేయడానికి ఆయన ఉద్దేశపూర్వకంగా కుట్ర పన్నుతున్నారని ఫిర్యాదు చేసారు. డీజీపీ దృష్టికి అన్ని విషయాలు తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు.తనకు భద్రత కల్పిస్తానని డీజీపీ హామీ ఇచ్చినట్లు చెప్పారు. టీడీపీలో చేరాలని అడిగితే నిరాకరించానన్నారు. అందుకే లోకేష్ ఇగో హర్ట్ అయిందన్నారు. కాపుల ఓట్ల కోసం చంద్రబాబు,



లోకేష్ డ్రామాలు ఆడుతున్నారని పోసాని ఆరోపించారు. కాపులకు టీడీపీ తీరని అన్యాయం చేసిందన్నారు. టీడీపీలోకి తనను చేర్చుకోవాలని లోకేష్ ఆయన పీఏ చైతన్య ద్వారా కలిసే ప్రయత్నం చేసారన్నారు. తాను చేరనని చెప్పడంతో తనపై కక్ష పెంచుకున్నాడన్నారు.తనకు ముఖ్యమంత్రి పదవి వద్దని, ప్రజలే ముఖ్యమని కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు చంద్రబాబు చెప్పారు. కాంగ్రెస్ ఒడిపోగానే టీడీపీలో చేరారన్నారు. ఎన్టీఆర్ పక్కన చేరారన్నారు. తరువాత ఎన్టీఆర్‌కే వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబుకు పదవి ఇష్టం లేకపోతే పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేస్తానని ప్రమాణం చేయాలన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శించడానికే నారా లోకేష్ పాదయాత్రలు: పేర్ని నాని

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శించడానికే నారా లోకేష్ పాదయాత్రలు చేస్తున్నారని మాజీ మంత్రి.మచిలీపట్టణం ఎంఎల్ఏ పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు.ఆయనకు ఏ విషయంలోను ధైర్యం లేదన్నారు. ఈయనకు దమ్ముంటే గుడివాడ, గన్నవరంలో పోటీకి టీడీపీ అభ్యర్దులు లేని పరిస్థితి ఉందన్నారు.బుదవారం ఆయన వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకేష్‌కు సంస్కారం నేర్పకుండా ప్రజల మీదకు చంద్రబాబు వదిలిపెట్టారన్నారు.లోకేష్‌కు ఏ మాత్రం ధైర్యం ఉన్నా గుడివాడ.గన్నవరంలో ఎక్కడు నుంచైనా పోటీ చేయాలన్నారు.లోకేష్ నిశీరాత్రి సమయంలో ఎందుకు యాత్రలు చేస్తున్నారన్నారు.అసలు లోకేష్ ఎవరితో మాట్లాడుతారు ? ఏం చర్చిస్తారు? పాదయాత్ర పగటిపూట చేస్తే జనం భీకొడతారని, జనం నిద్ర పోయాక అర్ధరాత్రి చేస్తున్నారన్నారు. రోజుకు రూ.1000కి చొప్పున డబ్బులు ఇచ్చి జనాన్ని రప్పించుకుంటున్నారు.వైఎస్సాఆర్.జగన్‌ల పాదయాత్ర ఎలా చేసారో వీడియోలు చూస్తే ఎలా పాదయాత్ర చేయాలో తెలుస్తుందన్నారు.తండ్రి గురించి చెప్పుకోలేని దుస్దితిలో లోకేష్ ఉన్నాడన్నారు.పేదలకు ఇళ్ళు కట్టిస్తాననీ,రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్నారు.విద్యారంగంలో సమూల మార్పులు చేస్తానని జగన్ చెప్పుకుని ఓట్లు అడిగారు.లోకేష్ బూతులతో పాదయాత్ర చేస్తున్నారు.వంశీ టీడీపీలో ఉన్నప్పుడు కుడా పశువుల డాక్టరేనన్నారు. అప్పుడు మనుషులు డాక్టర్ అయ్యాడా ? సిగ్గుశరం లేదా మీకు? 2004,2009లో టీడీపీ తరపున పోటీ చేసినప్పుడు



కొడాలి నాని సాఫ్ట్‌వేర్ ఇంజినీరా ? ఇప్పుడు మాత్రం లారీ క్లీనరా,కప్పులు కడిగేవాడా? ఆ లారీ క్లీనర్‌ని చూస్తే చంద్రబాబు, లోకేష్‌లకు శరీరంలో మార్పులు వస్తున్నాయన్నారు.ఆ లారీ క్లీనరు,కప్పులు కడిగే వాళ్ళ ఓట్లు అవసరం లేదా? కొడాలి నాని చంద్రయాన్ సైంటిస్టు అని చెప్పుకోలేదన్నారు.జగన్ మీద పోటీ చేసే దమ్ము లేకనే దత్తపుత్రుడు అని పేరు తెచ్చుకున్నారన్నారు. జగన్ ఇచ్చే పథకాలను తాను ఇస్తానని చంద్రబాబు చెప్పుతున్నారు. అటువం టప్పుడు జగన్ ఉండగా.ఇక చంద్రబాబు ఎందుకు ?,పండుగుల సమ యంలో వారిహెరిటేజ్‌లోని సరు కులు అమ్ముకోవడానికి రకరకాల పేర్లతో పథకాలు పెట్టారన్నారు.అన్నా క్యాంటీన్లు పేరుతో దోపిడీ చేసారన్నారు.

# మంగళగిరిలో ఓటమి చాలా నేర్పింది సైకోలకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం: నారా లోకేష్



**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 23, ప్రభాతవార్త :** గత ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో ఓటమి నుండి తాను ఎంతో నేర్చుకున్నానని, ఓటమి తనలో కసి పెంచిందని, ఈకసి వల్లే విరామం లేకుండా పాదయా త్ర చేయగలుగుతున్నానని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా గన్నవరంలోని ఎస్‌యం కన్వెన్షన్ వద్ద బస చేసిన ఆయన బుధవారం మధ్యాహ్నం గన్నవరం నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచూ తాను మంగళగిరిలో ఓడిపోయానని అధికారపార్టీ నాయకులు ఎద్దేవా చేస్తున్నారని 1982, 85 ఎన్నికల తరువాత మంగళగిరిలో టిడిపి అభ్యర్థి ఇంత వరకు గెలవలేదన్నారు. తనను కుప్పం నుండి పోటీ చేయమని అధినేత చెపితే తాను కాదని మంగళగిరి నుండి బరిలో దిగానని చెప్పారు. తాను జగన్‌లా కంచుకోటలో పోటీ చేయలేదని పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గం నుండి బరిలో దిగి ఓటమి చెందానని, అయినా తాను ఎక్కడికి పారిపోకుండా నియోజకవర్గంలోనే తిరుగుతున్నానని వివరించారు. ఈసారి ఎన్నికల్లో మంగళగిరి నుండి గెలుస్తానని ధీమా వ్యక్తం చేసారు. లోకేష్ ప్రసంగిస్తున్న సమయంలో కరెంటు సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయన విద్యుత్ సరఫరాపై మాట్లాడుతూ 2014లో ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన 100రోజుల్లో చంద్రబాబు గృహాలకు 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తే ప్రస్తుతం 24గంటల కరెంటుకూడా ఇవ్వలేని దద్దమ్మ జగన్ అని ఇదే విజనరీకి ప్రిజనరీకి ఉన్న తేడా అంటూ విమర్శల వర్షం కురిపించారు. కార్యకర్తలను పట్టించుకోని పార్టీ వై.కాంగ్రెస్ అని ఆపార్టీ కార్యకర్తలు చనిపోతే కనీసం పలకరించే దిక్కుకూడా ఉండదని కాని తమ పార్టీ కార్యకర్తలకు గ్రూపు ఇన్సూరెన్స్ ద్వారా రూ.100కోట్లు సాయం అందించామని, కారకర్తల పిల్లలకు చదువులు చెప్పిస్తున్నామని తెలిపారు. తమపార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మహామహుల్ని కాదని పేరుతెలియని వ్యక్తికి గన్నవరం టిక్కెట్ ఇస్తే తల్లిలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన సైకో అని వంశీనుద్దేశించి పేర్కొన్నారు.

## ‘కాగ్’ నివేదిక అంశాలను ప్రస్తావిస్తూ ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి ‘యనమల’ లేఖ

**అమరావతి, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇన్డిసిప్లెయిన్‌పై కాగ్ నివేదిక అంశాలను ప్రస్తావిస్తూ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర శి ఎస్ఎస్ రావత్‌కు లేఖ రాశారు. లేఖలో పొందుపరిచిన అంశాలిలా ఉన్నాయి.. గత ప్రభుత్వం కంటే తక్కువఅప్పులు చేశామని, నిబంధనలు పాటించామని ప్రభుత్వం చెబుతున్న అంశాలను ప్రశ్నిస్తూ, ఆధారాలతో లేఖ రాశారాయన.. కేంద్ర ప్రభుత్వాన్నిమోసం చేస్తూ, కాగ్‌కు తప్పుడు సమాచారం ఇస్తూ రాష్ట్రప్రభుత్వం జరిపిన లావాదేవీలను లేఖలో ప్రశ్నించారు.. కాగ్ 2022 ఆడిట్ నివేఇకలో ప్రస్తావించిన అంశాల ఆధారంగా ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులపై సర్కారు వాస్తవాలు చెకప్పాలంటూ లేఖలో పేర్కొన్నారు.. అప్పులు రూ.10లక్షల కోట్లకు చేరిన వైనాన్ని లేఖలో వివరించారు. ఈ వివరాలపై ప్రభుత్వ పరంగా పూర్తి సమాధానం చెప్పాలని లేఖలో యనమల పేర్కొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 పాలనలో రూ.1.39 లక్షల కోట్ల అప్పులు మాత్రమే చేసిందన్నారు. ఎఆర్‌బిఎం పరిమితికి లోబడి మాత్రమే నాడు తెదేపా ప్రభుత్వం అప్పులు చేసిందన్నారు. 2014-19 మధ్య తెదేపా పాలనలో చేసిన అప్పుల కన్నా వైకాపా ప్రభుత్వం రెండున్నర రెట్లు ఎక్కువ అప్పులు చేసిందన్నారు. 1లక్ష కోట్లు అసెంబ్లీ అనుమతిలేకుండా అప్పులు చేసినట్టు కాగ్ తన నివేదికలో



గణాం కాలతో సహా నిర్ధారించిందన్నారు. ప్రభుత్వ గ్యారెంటీల ద్వారా తీసుకున్న అప్పులు 2022 మార్చి నాటికే 1,18,003 కోట్లు అని కాగ్ తేల్చిందన్నారు. ఇవి కాక రూ.18 వేల కోట్ల మేరకు విద్యుత్ సంస్థల బకాయిలు, లెక్కలు చూపని సాగునీటి, మంచినీటి రంగాల పెండింగ్ బిల్లులు, పంచాయతీ సంస్థల నుంచి తీసుకున్న రూ.20వేల కోట్లు , ఉద్యోగులకు పెండింగ్ పెట్టిన బకాయిలు కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పు రూ.10 లక్షల కోట్లకు దాటిందన్నారు.. మితిమీరిన అప్పుల కారణంగా 2024 సంవత్స రంలో రూ.42 వేల కోట్లు అప్పులుగా చెల్లించాల్సి న పరి స్థితి వచ్చిందన్నారు. ఇంత అప్పు చేసినా మూలధన వ్యయం దేశంలోసగటున 14శాతం ఉంటే రాష్ట్రంలో మాత్రం 9 శాతం మాత్రమే ఉందన్నారు.. ట్రెజరీతో సంబంధం లేకుండా కోట్ల మేరకు బిల్లుల చెల్లించవులు జరుగుతున్నాయన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు గణాంకాల ఆధారంగా కేంద్ర నుంచిఎక్కువ అప్పులకు అనుమతి పొందిందని యనమల తన లేఖలో పేర్కొన్నారు.

# అభివృద్ధికే తెలంగాణావాసులు పట్టం చీఫ్‌విప్ భానుప్రసాదరావు

**తిరుమల,ఆగస్టు 23ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలు అమలుచేశారని తెలంగాణా చీఫ్‌విప్ భానుప్రసాదరావు తెలిపారు. తెలంగాణా ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందన్నారు.తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు.



బుధవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన అనుచరులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అందరికీ మంచి జరగాలి

## కర్ణాటక గవర్నర్ ధావర్ చంద్ గెహ్లాట్

**తిరుమల,ఆగస్టు 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు కర్నాటకరాష్ట్ర గవర్నర్ ధావర్ చంద్ గెహ్లాట్ తెలిపారు. వెంకన్న దర్శనంతో మనసు ఎంతో ఉత్సాహంగా ఉంటుందన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు



వచ్చిన కర్నాటక గవర్నర్ ధావర్ చంద్ గెహ్లాట్ కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డీజిల్ షెడ్డు ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రైల్వే మజ్దూర్ యూనియన్ చేయూత

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 23 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డీజిల్ షెడ్డులో ఆదివారం సంభవించిన దుర్ఘటనలో విధి నిర్వహణలో అసువులు బాసిన కార్మికుడు డి.శాంతారాం కుటుంబానికి ఆర్థిక సహాయంగా రెండు లక్షల రూపాయల చెక్కును దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్.విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్ శర్మలు శాంతారాం సతీమణి కల్పనా బాయికు అందజేశారు. మజ్దూర్ యూనియన్ ప్రతినిధి బృందం బుధవారం శాంతారం నివాసానికి వెళ్లి పరామర్శించింది. ఈ సందర్భంగా డివిజనల్‌కార్యదర్శి విజయ్‌కుమార్, యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. మృదుస్వభావి, సహృదయుడైన శాంతారాం విధుల నిర్వహణలో ఎంతో ఏకాగ్రత, చిత్తశుద్ధి, వృత్తిపట్ల పూర్తి నిబద్ధతతో పనిచేసే వారని నిత్యం అందరిలో కలిసి మెలిసి తన పని తాను చేసుకుంటూ వెళ్లేవారన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన దివంగత శాంతారం కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధాతప్త హృదయంతో, అత్యంత వినమ్రతతో అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఃల భారతరైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ డివిజనల్ కార్యదర్శి యస్.మస్తాన్‌వలి, మజ్దూర్ యూనియన్ డివిజనల్ సహాయ కార్యదర్శి గౌస్, డీజిల్ షెడ్ బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు శివన్న, యల్లప్ప, ఇంతియాజ్‌ఖాన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



విధి నిర్వహణలో మృతి చెందిన శాంతారాం సతీమణి కల్పనాబాయికురెండు లక్షల రూపాయల చెక్కును అందజేస్తున్న రైల్వే మజ్దూర్‌యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్

# పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మాస్‌కు ఆసియా అంతర విశ్వవిద్యాలయాల పోటీలో ఓవరాల్ గోల్డుమెడల్

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ కేఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థిని పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మాస్‌కు ఆసియా విశ్వవిద్యాలయా పరిధిలో ఓవరాల్ గోల్డు మెడల్ లభించింది.షార్జాలో ఈ నెల16 నుంచి 22 వరకు ఏషియన్ యూనివర్శిటీ పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో మనం దేశ విశ్వవిద్యాలయాల నుంచి పాల్గొన్న పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మాస్ నాలుగు విభాగాల్లో విజయం సాధించింది.దాంతో ఆమెకు ఓవరాల్ గోల్డు మెడల్ లభించింది.ఈ సందర్భంగా తల్లిదండ్రులు, తాను చదువు తున్న విశ్వ విద్యాలయం సహ కారంతో ఈ విజయం సాధించినట్లు షేక్ సాదియా అల్మాస్ తెలిపారు, కెఎల్ యూనివర్శిటీలో ఎంబిఎ మొదటి సంవత్సరం చదువుతున్న



షేక్ సాదియా అల్మాస్‌కు ఈ రోజు విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా కేరళకు ఓనం ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 23 ప్రభాతవార్త** కేరళ రాష్ట్ర ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఓనం పండుగను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల మీదుగా సికింద్రాబాద్-కొల్లాం-సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 25న, శుక్రవారం సాయంత్రం 5:50 గంటలకు సికింద్రాబాద్ నుంచి కొల్లాంకు బయల్దేరే నెంబర్ 07119 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం రాత్రి 11:20 గంటలకు కొల్లాంకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 27, ఆదివారం సాయంత్రం 7:00 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరే నెంబర్07120 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం రాత్రి 11:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, చిత్తాపూర్, రాయచూరు, మంత్రాలయం, గుం తకల్లు, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రేణిగుంట, కాట్పాడి, జోలా ర్‌పేట, సేలం, ఈ రోడ్, తిర్పూర్, కోయంబత్తూరు, పాల్ఘా ట్, త్రిశూర్, ఆల్వే, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చెంగనస్సేరి, తిరువళ్ల, చెంగనూరు, మవేళికర, కాయకులం స్టేషన్‌లో నిలుస్తాయి.

### సిఎం సభరోజు మెదక్ జిల్లాలో ఘటన
## దళిత బంధు రాలేదని యువకుడి ఆత్మహత్యాయత్నం

**టేక్మాల్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** దళిత బంధు రాలేదని యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మెదక్‌జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాలోజీ పల్లిలో బుధవారం చోటుచేసుకుంది. కాలోజీపల్లి గ్రామానికి చెందిన బేగరి దేవయ్యకు గుంట భూమి, ఉండేందుకు ఇల్లు కూడా లేదు. అతనికి నడవడానికి కూడా రాదు. తన కొడుకు సహాయంతో బయటకు వస్తూ,వెళ్తూ ఉంటాడు. దళిత బంధు లిస్టులో తన పేరును నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఫినాయిల్ తాగి సిఎం సభకు వెళ్తున్న బస్సుకు అడ్డంగా కూర్చున్నాడు. దళితబంధు కోసం గ్రామ సర్పంచ్ హర్షావేగంకు పలు మార్లు విన్నవించుకున్నా తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశాడు. అందుకనే ఈ ఆత్మహత్యా యత్నానికి ఒడిగట్టానని అన్నాడు. సీఎం సభకు వెళ్లే బీఆర్ఎస్ శ్రేణులు ఆయనను కాపాడే ప్రయత్నం చేయకపోగా ఏర్పాటుచేసిన వాహనాలలో ఎక్కి సభకు తరలి వెళ్లారు. అక్కడే ఉన్న జర్నలిస్టులు వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన దేవయ్య

## సమాచార కమిషనర్ల నియామకంపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర సమాచార కమిషన్‌లో సమాచార కమిషనర్లతో పాటు చీఫ్ కమిషనర్ నియామకంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ అంశంపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదించిన న్యాయవాదులు సమాధానం ఇస్తూ సమాచార కమిషనర్లతోపాటు చీఫ్ కమిషనర్ నియామకంపై నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు. చీఫ్ కమిషనర్ కోసం 40 దరఖాస్తులు వచ్చాయని, కమిషనర్ల పోస్టుల కోసం 273దరఖాస్తులు అందాయని వారు వివరించారు. సమాచార కమిషనర్ల నియామకం కోసం ఎంపిక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సర్కారు తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. ఇందుకోసం నాలుగు వారాల గడువు కావాలని వారు కోరారు. ఇందుకు అంగీకరించిన హైకోర్టు ధర్మాసనం ఈ కేసు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## అబ్కారీలో ఆకస్మిక బదలీలతో సంచలనం

**హైదరాబాద్, ఆగస్టు 23,ప్రభాతవార్త:** తెలంగాణ ఎక్సైజ్‌శాఖలో ఆకస్మిక బదిలీలు సంచలనం రేపడంతో పాటు వివాదాస్పదంగా మారాయి. ఆరేళ్ళుగా అబ్కారి శాఖలో జనరల్ ట్రాన్స్‌ఫర్లు జరగలేదు. అలాంటిది ఆరుగురు సిఐలను ఆగమేఘాలపై బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. కొత్తగా పోస్టింగ్ ఇచ్చే విషయంలో లక్షల రూపాయలు చేతులు మారాయని ఊహాగానాలు గుప్పుమంటున్నాయి. లింగపల్లి ఎస్‌హెచ్‌ఓ స్థానంలో ముషిరాబాద్ ఎస్ హెచ్‌వో లక్ష్మన్‌గౌడ్, శంషాబాద్ ఎస్ హెచ్ వో స్థానంలో ఇవో చార్మినార్ దేవేందర్‌రావు, శంషాబాద్ డిటిఎఫ్ స్థానంలో ఎస్‌టిఎఫ్ సిఐ ప్రవీణ్, మేడ్చల్ డిటిఎఫ్ స్థానంలో మహబూబ్‌నగర్‌డిటిఎఫ్ నర్సిరెడ్డి, షాదన్‌గర్ ఎస్ హెచ్ వో స్థానంలో ధూల్‌పేట ఎస్ హెచ్ వో స్థానంలో అంజయ్య, నారాయణపేట ఎస్ హెచ్ వో స్థానంలో చెక్‌పోస్టు సిఐ కవిత బదిలీ ఫైళ్ళపై ఎక్సైజ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఎక్సైజ్ టెండర్లు ముగిసిన రెండో రోజునే శంషాబాద్ యూనిట్‌లో ముగ్గురు సిఐలను ట్రాన్స్‌ఫర్ చేశారు శంషాబాద్ ఇఎస్ పరిధిలో 10వేల ఆరువందల టెండర్లు దాఖలైనాయి. టెండర్లలో ఏదైనా అవకతవకలు జరగడంవల్ల ఈ బదిలీలు చేశారా అనే అనుమానం వ్యక్తం అవుతుంది.

## కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ కోసం కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు ఆహ్వానం

**హైదరాబాద్,ఆగస్టు 23,ప్రభాతవార్త :** తెలంగాణలో బిసి డిక్లరేషన్ చేయడానికి సెప్టెంబర్ మొదటి వారంలో జరుపతలపెట్టిన సభకు రావాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఆహ్వానించారు. బుధవారం బెంగుళూర్‌లో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజి ఎంపి హనుమంతరావు, ప్రచారకమిటి చైర్మన్ మధుయాష్కి, మంత్రి బోసురాజు ఆయను ఆహ్వానించారు.




బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితర నాయకులు

## బిఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం: ప్రవీణ్‌కుమార్

### కామ్రేడ్లు కలిసొస్తే పొత్తులపై ఆలోచిస్తాం
### భావసారూప్య పార్టీలతో పొత్తుకు సిద్ధం

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 23 ప్రభాతవార్త :** బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు తమ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి ఆధిపత్య కుల పార్టీల జెండాలు మోయొద్దని తెలంగాణ రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆధిపత్య పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు జనాభాలో సింహభాగం కలిగిన బహుజనులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం, సంపదలో భాగస్వామ్యం చేయడంలో వివక్ష చూపుతున్నారన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా. గుండాల మదన్‌కుమార్ ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి బిఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డా. ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ మాట్లాడారు. తెలంగాణలో 139 బిసి కులాలకు కేవలం 6 కులాలకు మాత్రమే అసెంబ్లీ సీట్లు కేటాయించడం అన్యాయమని, జనాభాలో 60శాతమున్న బిసిలకు బిఆర్ఎస్ కేవలం 23 అసెంబ్లీ సీట్లు కేటాయించడం పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ అహంకారానికి నిదర్శనమని, 5శాతమున్న రెడ్లకు 40సీట్లు, ఒక్కశాతం కూడాలేని వెలమలకు 11 సీట్లు కేటాయించడం ఏరకమైన ప్రజాస్వామ్యమని ఆర్.ఎస్ ప్రశ్నించారు. మాజీమంత్రి తాటికొండ రాజయ్య అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కన్నీళ్లు పెట్టుకోవడం విచారకరమని, ఆధిపత్య పార్టీల్లో పనిచేసే ఏ నాయకునికైనా రాబోయే రోజుల్లో ఇదే గతిపడుతుందని ఆయన అన్నారు. అనంతరం గుండాల మదన్‌కుమార్‌ను బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్ నియమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సాంబశివగౌడ్, అరుణక్వీన్, చిరంజీవి, సునీల్, లింగం, శైలజ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిషేధించిన పురుగు మందుల అమ్మకం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణలోని పలు జిల్లాల్లో నిషేధించిన పురుగు మందుల అమ్మకం జోరుగా సాగుతోంది. ప్రధానంగా గ్లైకో సెట్ అనే గడ్డి మందును వివిధ పురుగు మందుల దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండల కేంద్రంలో సీడ్స్, ఫర్టిలైజర్స్ షాపుల్లో వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులను అమ్ముతున్నట్లు గుర్తించారు. దీంతో ఈ పురుగు మందుల షాపు యజమానులపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నర్సంపేట్‌లో ఉద్యాన పరిశోధనా కేంద్రం

**హైదరాబాద్, అగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యాన పంటల పరిశోధనా కేంద్రం మంజూరైంది. వరంగల్ జిల్లా నర్సంపేట్ నియోజకవర్గానికి ఉద్యాన పంటల పరిశోధనా కేంద్రం శాంక్షను చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను కూడా ఇటీవల విడుదల చేసింది. గజ్వేల్ నియోజకవర్గం ములుగులోని హార్టికల్చర్ యూనివర్సిటికి అనుబంధంగా నర్సంపేట్‌లో రాష్ట్ర స్థాయి హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్‌లో ఉద్యాన కళాశాల ఏర్పాటుకు అవకాశం కలుగుతుందని స్థానికులు భావిస్తున్నారు. కాగా గతంలో ఖానాపూర్ మండలంలోని అశోక్‌నగర్‌లో ఈ ఉద్యాన రీసెర్చ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అనుకున్నప్పటికీ అక్కడ అటవీస్థలం విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయి.దీంతో నర్సంపేట్ నియోజకవర్గంలో ప్రభుత్వం దీన్ని మంజూరు చేసింది.

# కెసిఆర్‌ను తరిమి కొట్టడమే బిజెపి లక్ష్యం

### రాష్ట్రాన్ని ముంచుతున్న బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి
### రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం
### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ధీమా

**చేవెళ్ళ, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణకు సిఎం కెసిఆర్ క్యాన్సర్ కంటే డేంజరింటూ క్యాన్సర్ మూడో దశకు చేరితే ప్రాణానికే ప్రమాదం ఉన్నట్లే మూడవ సారి కెసిఆర్ సిఎం అయితే తెలంగాణ రాష్ట్రానికి నష్టమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. బుధవారం చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బూత్ సమ్మేళనను నిర్వహించారు. చేవెళ్లలో భారీ ఎత్తున ర్యాలీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,మాజీ ఎంపిలు జితేందర్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కర్ణాటక ఎమ్మెల్యే చంద్రప్ప,రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి,ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు భాష, రాష్ట్ర నాయకులు అశ్వథామారెడ్డి, కంజర్ల ప్రకాష్, జంగారెడ్డి,ప్రతాప్, శ్రీకాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. గజమాలతో బండి సంజయ్‌కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌ను రానున్న ఎన్నికల్లో తరిమి కొట్టడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందన్నారు. తెలంగాణను నట్టేట ముంచుతున్న కెసిఆర్‌కు ఓటు వేస్తే ప్రజలందరూ మునిగి పోవడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ దండుపాళ్యం ముఠాలా ప్రజల్ని దోచుకుంటున్నారన్నారు. ప్రజలందరూ ఆలోచించి బిఆర్ఎస్‌ను ఇంటికి సాగనంపాలన్నారు. ఎన్నికల ముందు 30మంది అభ్యర్థులకు బిఫాంలను మాత్రం ఇవ్వడన్నారు. పార్టీని మారుతారన్న కారణంతోనే జాబితాను ప్రకటించారన్నారు. రానున్నఎన్నికల్లో చేవెళ్ల అసెంబ్లీలో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు.పోలింగ్ బూత్‌లో బిజెపికి ఓటు వేస్తేనే ఎంపిగా,ఎమ్మెల్యేగా విజయం సాధించి అధికారంలోకి వచ్చి ప్రజలకు సేవ చేస్తామన్నారు. అధికారంలోకి వస్తే దళితులను సిఎంగా చేస్తామని అధికారంలోకి రాగానే దళిత సిఎంను మరిచిపోయారన్నారు. సిఎం కెసిఆర్ దళితులకు చేసిం దేమిలేదన్నారు. బిఆర్ఎస్ బిసిలకు పెద్ద ఎత్తున అన్యాయం చేసిందన్నారు. ఆర్టీసిని విలీనంలో పెద్ద ఎత్తున కుట్ర దాగిఉందన్నారు.ఆర్టీసి ఆస్తులను లీజుల పేరుతో దోచుకోవడం కోసమే ఆర్టిసిని విలీనం చేశారన్నారు. తెలంగాణ ప్రజలు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రేస్,ఎంఐఎంలను నమ్మకూడదన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ నాయకులు విజయ్‌కూమార్, చేవెళ్ల మండల బిజెపి మండలశాఖ అద్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి,రంగారెడ్డి జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యులు చీర శ్రీనివాస్, వెంకట్‌రామరెడ్డి అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి,శ్రీపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, అభి, క్రిష్ణ, బిజెవైఎం కార్యవర్గ సభ్యులు గుడిపల్లి మధుసూ దన్‌రెడ్డి, బిజెవెఎం అధ్యక్షుడు బండారి చంద్రశేఖర్‌రెడ్డి, ఐటి సెల్ అద్యక్షుడు అభిషేక్‌రెడ్డి బిజెవైఎం నాయకులు నరేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




బుధవారం చేవెళ్లలో ఓపెన్‌టాప్ జీప్‌లో ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తదితరులు

# ఔత్సాహికుల నుంచి కాంగ్రెస్‌కు వెల్లువెత్తున్న దరఖాస్తులు


### ఖమ్మంలో ఆరుగురు పొంగులేటి వర్గీయుల దరఖాస్తులు
### నల్లగొండ టికెట్టు కోసం కొమటిరెడ్డి వెంకటరెడ్డి దరఖాస్తు
### దరఖాస్తు చేసుకున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు
### శుక్రవారం తుది గడువు

**హైదరబాద్, ఆగస్టు 23,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసందుకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీ సభ్యతం కూడా లేని ఇతర పార్టీల నాయకులు కూడా దరఖాస్తులు చేసుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో గత తొమ్మిదేళ్ళుగా సంస్థాగత బలోపేతంకు కృషిచేసిన కార్యకర్తలు నాయకులు కూడా ఆశావాహంతో దరఖాస్తులు చేసుకుంటున్నారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం టికెట్టు ఆశిస్తూ ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, టిపిసిసి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావ్ కూడా బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. మాజీ ఎంపి ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు ఏడు అసెంబ్లీస్థానాలలో పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. శ్రీనివాసరెడ్డి అనుచరులు ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. ఖమ్మంలో మొత్తం 10అసెంబ్లీ ఏడు సెగ్మంట్లకు దరఖాస్తులు చేసుకున్నారు. జనరల్ స్థానాలైన పాలేరు ఖమ్మం నుంచి ఏదో ఒక స్థానం ఇవ్వాలని మువ్వ విజయబాబు దరఖాస్తు చేసుకున్నారు. ఇల్లందు ఎస్సీ స్థానం కోసం జడ్పీచైర్మన్ కనుకయ్య, పినపాకకు పాయం వెంకటేశ్వర్లు, వైరా నియోజకవర్గం కోసం విజయబాబు, అశ్వారావ్‌పేట జారె ఆదినారాయణ, సత్తుపల్లి స్థానం కోసం కొండూరి సుధాకర్‌రావు దరఖాస్తు చేశారు. పొంగులేటి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకుంటారని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఖమ్మంలో మొత్తం పది నియోజకవర్గాలు వుండగా ఆయన అనుచరులు మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను కోరుతూ దరఖాస్తులు చేశారు. నిజామాబాద్ నుంచి తిప్పరెడ్డి మోహన్ రెడ్డి దరఖాస్తు చేశారు. గాంధీభవన్‌లో కొమటిరెడ్డి వెంకటరెడ్డి తరుపున నల్లగొండ టౌన్‌ప్రసిడెంట్ గుమ్మల మోహన్‌రెడ్డి దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జడ్పీటిసి లక్ష్మయ్య, మాడుగుల్ జడ్పీటిసి పైదులు పలువురు కౌన్సిలర్లు పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు. మొగిలి సునితారావ్ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకొని మాట్లాడుతూ 32ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అభివృద్ధికి కృషిచేస్తున్నానని తెలిపారు.ఎన్‌ఎస్‌యుఐ నుంచి అంచెలంచలుగా ఎదిగానని ఏనాడు స్వార్థప్రయోజనం కోసం పార్టీలను ఫిరాయించలేదని ఆమె గుర్తుచేశారు. ఆగస్టు 18న టిపిసిసి అధ్యక్షుడు రేవం త్‌రెడ్డి,సిఎల్‌పి నేత భట్టీవిక్రమార్క, మధుయాష్కి అంజన్ కుమార్‌లు ఎన్నికల్లో పోటీ చేయాలను కొనే అభ్యర్థులు దరఖాస్తు చేసుకుకోవడానికి ఒక నమూనా దరఖాస్తును విడుదలచేశారు. శుక్రవారం(ఆగస్టు18) నుంచి ఆగస్టు25 వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును విధించారు. దరఖాస్తుదారుడు తిరిగి చెల్లించబడని రుసుమును డిడి రూపంలో చెల్లించాల్సి వుంటుంది. ఎస్సీ ఎస్టీలు 25వేల రూపాయలు దరఖాస్తుతో చెల్లించాలి. ఇతరులైతే రూ .50వేల దరఖాస్తుతో చెల్లించాల్సి వుంటుంది. ఈ దరఖాస్తులను ఎలక్షన్ కమిటీ,స్క్రీనింగ్ కమిటి పరిశీలిస్తుంది. పార్టీకి అభ్యర్థులు చేసిన సేవలు సర్వేలు ప్రాతిపదికన నివేదిక తయారు చేసి సెంట్రల్ ఎలక్షన్ కమిటికి నివేదించి అభ్యర్థులను ఫైనల్ చేస్తారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే పార్టీనేతలు ఎవరైనా దరఖాస్తులు చేసుకోవాల్సిందే అనే నియమం పెట్టడంతో ఇతర పార్టీలనుంచి కూడా దరఖా స్తులు వస్తున్నాయి. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ దరఖాస్తు తన పిఎ ద్వారా పంపినది. ఆమె పార్టీ మారితే చట్టపరమైన చిక్కులు వస్తాయని భర్తను ముందుగా రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేర్పించారు. దంపతులు ఇద్దరు ఖానాపూర్, అసిఫాబాద్ స్థానాలపై దృష్టిసారించారు. జూపల్లి కొల్లాపూర్ నుంచి పోటీ చేయడానికి మంగళవారం దరఖాస్తు చేసుకున్నారు. శేరిలింగంపల్లి టికెట్టు ఆశిస్తూ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్ దరఖాస్తుచేసుకున్నారు. ఇప్పటి వరకు దాదాపు 264కు పైగా దరఖాస్తులు వచ్చాయని కాంగ్రెస్ వర్గాలు అనధికారికంగా తెలిపాయి.

# మహిళా బిల్లు కోసం డిసెంబర్‌లో మరోసారి దీక్ష చేస్తా


### ఈ దీక్షకు సోనియా, ప్రియాంక, స్మృతి ఇరానీలను పిలుస్తా
### బిజెపి ఎంపీ అర్వింద్‌పై చర్యలు తీసుకోవాలని ఇసికి వినతి
### మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు23:** మహిళా రిజర్వేషన్లు తన వ్యక్తిగత ఎజెండా కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దేశంలోని మహిళలందరూ చట్టసభల్లో రిజర్వేషన్లు కోరుకుంటున్నారని తెలిపారు. మహిళల రిజర్వేషన్ల కోసం అంబేడ్కర్ కూడా కొట్లాడారని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో మహిళలు కేవలం 12 శాతం మాత్రమే ఉన్నారని అన్నారు. బుధవారం ఆమె తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. తొలి లోక్‌సభలో 8శాతం మహిళా ఎంపీలే ఉంటే... ఇప్పుడు ఆ సంఖ్య 12శాతానికి మాత్రమే చేరిందని అన్నారు. మణిపూర్‌లో ఇప్పుడు ఇద్దరు మహిళలు మాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని తెలిపారు. సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగానే మహిళలు మిగిలిపోవాలా? అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, బిజెపి నాయకులు అనవసరంగా తనపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2010 రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లు... 2023 వచ్చినా ఎందుకు ఆమోదం పొందడం లేదని ప్రశ్నించారు. 14 ఏండ్లుగా మోదీ సర్కార్ మహిళా బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని నిలదీశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం వచ్చే డిసెంబర్‌లో మరోసారి దీక్ష చేస్తామని ఆమె ప్రకటించారు. ఈ దీక్షకు సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, స్మృతి ఇరానీ సహా మహిళా నేతలు అందర్నీ ఆహ్వానిస్తామని తెలిపారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందని అశోకా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆరోపించారని, దీంతో ఆయనను ఆ పోస్టు నుంచి తీసేశారని, దానిపై దేశమంతా చర్చ జరుగుతోందన్నారు. ఏ పార్టీకి ఓటు వేసినా బిజెపికి వెళ్తుందని బిజెపి ఎంపీ అర్వింద్ అనుమానాలకు తావిస్తోందని, ఈ విషయాన్ని పరిశీలించాలని తాను సీరియస్‌గా కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. తమ పార్టీ న్యాయ విభాగం ఈసీకి ఫిర్యాదు చేయనుందని, ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా చర్యలు తప్పవని బిఆర్ఎస్ నాయకులను ఆమె హెచ్చరించారు. ప్రజాజీవితంలో ఉన్న ఎవరైనా సరే మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ఎమ్మెల్యే టికెట్ రాని అందరికీ తగిన ప్రాధాన్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్‌కు భయమన్నది లేదని తెలిపారు. కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తుందని ఆమె ఆరోపించారు. గత ఎన్నికల్లో హామీలను ప్రజలు నమ్మలేదని అన్నారు. మహిళా హక్కులపై కాంగ్రెస్,బిజెపి దొందు దొందేనని పేర్కొన్నారు. గత పది ఏళ్లలో మహిళా బిల్లుపై సోనియా ప్రియాంక గాంధీలు ఎందుకు మాట్లాడలేదు అని ప్రశ్నించారు.



# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ లక్ష కోట్ల దోపిడి
### 2018 ఎన్నికల్లో పోలీసులను అడ్డుపెట్టుకొని నన్ను ఓడించారు
### కేసీఆర్ మళ్లీ దొంగదెబ్బ తీయాలని ప్రయత్నం
### టీపీసీసీ అధ్యక్షుడు,ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**కొడంగల్, ఆగస్టు 23ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షులు,ఎంపీ రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బుధవారం సాయంత్రం ఆయన వికారాబాద్ జిల్లా కొడంగల్‌కు చేరుకోవడంతో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాణసంచాకాలుస్తు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన తన స్వగృహంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతు కాంగ్రేస్‌ను చూసి కేసీఆర్‌కు భయం చుట్టకున్నదని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ లక్ష కోట్ల దోపిడికి పాల్పడ్డాడని ఆరోపించారు.కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ మిత్తికి కూడా సరిపోవడం లేదన్నారు.కాంగ్రేస్ పార్టీ వస్తుంది..రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ పాలనలో పాలమూరు పాడుబడ్డది..రంగారెడ్డి దిక్కులేనిది అయ్యిందన్నారు.రూ.4వేలు పెన్షన్ ఎలా ఇస్తారని కేసీఆర్ అంటున్నారని,నెలనెలా మొదటి తారీఖునే రూ.4వేలు పెన్షన్ ఇచ్చి తీరుతామన్నారు.2018 ఎన్నికల్లో పోలీసులను అడ్డుపెట్టుకొని నన్ను ఓడించారు.కొడంగల్‌లోపోలీసుల సహాయంతో కేసీఆర్ మళ్ళీ దొంగదెబ్బ తీయాలని చూస్తున్నాడని,కేసీఆర్‌కు పోలీసులు ఉంటే తనకు కాంగ్రేస్ సైనికులు ఉన్నారని చెప్పారు.మీరే నా సైనికులు..మీరే నాల బలగం అంటూ కొడంగల్ తనకు పుట్టినిల్లు లాంటిదని,పోగొట్టుకున్న చోటే వెతుక్కోవాలని పెద్దలు చెప్పారని అందుకే కొడంగల్ గడ్డ నుంచే బీఆర్ఎస్‌ను బొందపెడదామని పిలుపునిచ్చారు.పదేళ్ళుగా ఎమ్మెల్యేగా ఉన్న తాను ఎవరికీ లేదనకుండా సాయం చేశానని,కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే చచ్చిన శవాన్ని కూడా వదలకుండా దోచుకెళ్ళే రకమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి పరోక్షంగా చురుకలు అంటించారు.ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తెస్తానని హామీ ఇచ్చి కేసీఆర్ మోసం చేశారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో మన ప్రభుత్వం రాబోతుంది..మనల్ని చూసి కేసీఆర్ భయపడుతున్నాడని తన పేరు తీసేందుకు కేసీఆర్ భయపడుతున్నాడని అన్నారు.ఈనెల 26న జరిగే చెవెళ్ళ ప్రజా గర్జన సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా తరలివచ్చి సభను విజయంతంచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూముల వివరాల సేకరణ

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులకు సంబంధించిన వ్యవసాయ భూమి వివరాలను వ్యవసాయ శాఖ సేకరిస్తోంది. వీఆర్ఓ వ్యవస్థ రద్దు కావడం, ప్లానింగ్ సిబ్బంది లేకపోవడంతో రాష్ట్రంలో పంటల సాగు భూమి వివరాలను వ్యవసాయ శాఖకు రాష్ట్ర సర్కార్ అప్పగించింది. రెవెన్యూ రికార్డులను ఆధారంగా చేసుకుని వ్యవసాయ శాఖకు చెందిన ఎక్స్‌టెన్షన్ అధికారులు (ఎఇఒ) క్షేత్రస్థాయిలో సర్వే నెంబరులో రైతులకు సంబంధించిన వ్యవసాయ భూమి వివరాలను నమోదు చేస్తున్నారు. రైతులు ఏ సర్వే నంబర్‌లో ఏ పంటలు సాగు చేస్తున్నారు, సంబంధిత రైతు సాగు చేస్తున్నారా లేక కుటుంబ సభ్యుల నిర్వహణ లేదా కౌలు రైతులు పంటలు పండిస్తున్నారు, రైతు భూమి ఏ ప్రాంతంలో ఉంది తదితర వివరాలను సేకరిస్తున్నారు.

## శ్రావణమాస వరలక్ష్మీ వ్రతాలు
## 25న వరలక్ష్మి అలంకారంలో దుర్గమ్మ



ఆలయ ఇఒకు అన్నదాన విరాళము అందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవ స్థానంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం 25న శ్రీ వరలక్ష్మిదేవి అలంకారములో శ్రీ కనకదుర్గమ్మ దర్శనము ఇవ్వనున్నది. సెప్టెంబరు 8న నాలుగవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాలు ఆర్జిత మరియు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించుటకు నిర్ణయించడమైనది. మహారాజ మండపం, 6వ అంత స్థులో నిర్వహించే వరలక్ష్మి వ్రతముల్లో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించే ఆర్జిత సేవకు రూ.1500/లు రుసుము నిర్ణయించడమైనది. ఆర్జిత సేవ భక్తులను రూ.300/-లు దర్శనమునకు పంపబడతారు. ఆర్జిత సేవ ఉభయ దాతలకు 150 గ్రాముల కుంకుమ, శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, పూర్ణాలు-2, గాజులు-6, పులిహోర-200 గ్రాములు అందజేయబడతాయి. ఉదయం 9.30 నుండి 11.30 వరకు నిర్వహించే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతానికి 500 మందికి ఉభయదాతల ప్రసాదంగా కుంకుమ 150 గ్రాములు, గాజులు-6, పూర్ణాలు-2 అందచేయబడతాయి. ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొనువారు సెప్టెంబరు 3 నుండి 5 వరకు దేవస్థానంలో టోల్ ఫ్రీ కేంద్రంలో ఆధార్ కార్డుతో వచ్చి రిజిస్ట్రేషన్ చేయించు కొనవలసి నదిగా ఆలయ ఇవో భ్రమరాంబ తెలిపారు.

## తెలుగు భాషా వైభవం అజరామరం

### ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు భాషా వికాస్ వారోత్సవాలు



జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభిస్తున్న విజయబాబు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 23, ప్రభాతవార్త :** గిడుగు వెంకటరామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా వికాస్ వారోత్సవాలు వర్సిటలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ వేడుకలను ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం,తెలుగు భాషాభివృద్ధి ప్రాధికారసంస్థ,తెలుగు ప్రాచ్య భాషా విభాగం, సంయుక్తాధ్వర్యంలో ప్రారంభ మయ్యాయి. కార్యక్రమానికి ఆచార్య ఇ.మాధవి అధ్యక్షత వహించారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యా లయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆత్మాభిమాన్ని పెంచేది,ఆకలిని తీర్చేది భాషయని అన్నారు.నేడు తెలుగు భాషను ప్రతి ఒక్కరూ అభ్యసించి పురోగతి సాధించాలని సందేశమిచ్చారు.ఆత్మీయ అతిథిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి ఆంధ్రులుగా పుట్టడం, ఆంధ్రభాషను మాట్లాడగలగడం ఎన్నో జన్మల సుకృతమని మనమంతా తెలుగు భాషను మరింత గా అధ్యాయనం చేయాలని సూచించారు.చైర్మన్‌విజయ్ బాబు మాట్లాడుతూ తెలుగు భాష సుమధురమైందని అమృతమైందని కొనియాడారు.అమ్మభాషపై మక్కువను పెంచుకొని గిడుగు వారి అడుగుల్లో నడిచి ఆ మహానీయుని ఆశయాన్ని నేరవేరా ్చలని తెలుగు భాష అభు ్యన్నతికి సీఎం జగన్మోహనరెడ్డి చేస్తున ్న కృషిని తెలిపారు.సదస్సులో ఆచార్య ఎన్‌వి కృష్ణారావు రచించిన తెలుగు తల్లి దేశభక్తి, అనే పుస్తకం అలాగే ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి రచించిన "ఏనీడనివ్వని చెట్లు"అనే పుస ్తకాలను పి.విజయబాబు,వీసీ ఆచార్య రాజశేఖర్‌లు ఆవిష్కరించారు. అనంతరం పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రమాణ పత్రాలు, బహుమతులను అందజేశారు.

## త్వరలో గొర్రెల పంపిణీ

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇందుకు అవసరమైన నిధులను పన్నేతర ఆదాయం నుండి నిధులు వినియోగించాలనే యోచన చేస్తోంది. అయితే గొర్రెల పంపిణీ నిమిత్తం అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వ సంస్థలు లేదా, బ్యాంకుల నుండి రుణాలుగా తీసుకోవాలని దిశగా కూడా ఆలోచన చేస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే 121 కోట్ల రూపాయలను గొర్రెల పంపిణీకి ప్రభుత్వం విడుదల చేయడంతో రెండో విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 8,801 యూనిట్లను పంపిణీ చేసింది. అయితే తదుపరి నిధులు లేకపోవడంతో ఈ పథకం అమలును పెండింగ్‌లో ఉంచింది. త్వరలో శాసనసభ ఎన్నికలు రానున్న నేపథ్యంలో గొర్రెల పంపంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## కోటి బతుకమ్మ చీరెలు సిద్ధం

**హైదరాబాద్,ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఈ ఏడాది కోటి బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చేనేత జౌళి శాఖ అధికారులు సిరిసిల్లలోని నేత కార్మికులకు అప్పగించగా వాటి పనులు దాదాపు పూర్తియి, పంపిణీకి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్నింటినీ సిద్ధం చేస్తున్నారు. వీటిలో దాదాపు 90 శాతం చీరలు సిరిసిల్లాలో తయారవ్వగా, మిగిలిన 10 శాతం కరీంనగర్‌లో తయారు చేస్తున్నారు. గత ఏడాది అందించిన 10 రంగులు, 17 డిజైన్లకు బదులుగా ఈ సారి 25 రంగులు, 20 డిజైన్లలో బతుకమ్మ చీరలను తయారుచేశారు. గత ఏడాది అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యంగా వర్షాల కారణంగా ఏర్పడిన జాప్యాలను గమనంలో ఉంచుకుని చేనేత జౌళి శాఖ అధికారులు ముందుగానే ఈ ఏడాది బతుకమ్మ చీరల తయారీకి అప్పగించారు. ఇందుకు గాను 339 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు.

## రాష్ట్రం నుండి 50 లక్షల టన్నుల బియ్యం సేకరణకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** బియ్యం సేకరణ విషయంలో తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ నుండి బియ్యం సేకరించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. రాష్ట్రంలో వానాకాలం సీజనులో సాగైన వరి ధాన్యాన్ని బియ్యం కింద మార్చి ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో వానాకాలం సీజనులో తెలంగాణ నుండి 50 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వానాకాలం సీజనులో తెలంగాణలో వరిధాన్యం దిగుబడి పెరుగుతుందని, దీంతో 67 లక్షల టన్ను లమే మేర బియ్యం సేకరించాలని రాష్ట్ర సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# డ్రాగా ముగిసిన రెండో గేమ్

## ప్రపంచటోర్నీలో ప్రజ్ఞానంద ఆధిపత్యం



**బాకూ(అజర్‌బైజాన్):** ప్రపంచకప్ చెస్‌టోర్నీ ఓపెన్ విభాగం టైటిల్‌కోసం భారత యువగ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద ప్రపంచనంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌మధ్య జరిగిన రెండో గేమ్‌డ్రాగా ముగిసింది. తమిళనాడుకు చెందిన 18 ఏళ్లప్రజ్ఞానంద ఈ గేమ్‌లో నల్లపావులతో ఆడాడు. 30 ఎత్తుల తర్వాత ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇద్దరూ డ్రాకు అంగీకరించారు. గంటలోపే ముగిసిన ఈ పోరు ఆరంభంలో ప్రజ్ఞానంద ఆధిక్యంలోనిలిచాడు. కానీ కార్ల్‌సన్‌పై ఎత్తులువేయడంతోప్రజ్ఞానంద ఆజోరును కొనసాగించలేకపోయాడు. గురువారం జరిగే టైబ్రేక్‌గేమ్‌లతో విజేతను నిర్ణఇస్తారు. ముందురోజు జరిగిన తొలిగేమ్ 35 ఎత్తుల తర్వాత డ్రాగాముగిసింది. ఇక సెమీస్‌లోప్రజ్ఞానంద 3.5-2.5 తేడాతో అమెరికా గ్రాండ్‌మాస్టర్‌కరువానాను మట్టికరిపించి ఫైనల్‌చేరిన సంగతి తెలిసిందే. దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచకప్ ఫైనల్‌లో ప్రవేశించిన రెండో భారత ఆటగాడిగా ప్రజ్ఞానంద నిలిచాడు. సెమీస్‌లో మొదటినుంచి అమెరికా గ్రాండ్ మాస్టర్ కరువానాకు గట్టిపోటీనిచ్చిన 18 ఏళ్లప్రజ్ఞానంద టైబ్రేక్‌లోనూ పట్టువదలకుండా పోరాటంచేసాడు. మొదట తొలిరెండు క్లాసికల్‌గేమ్‌లు డ్రాకావడంతో పోరు టైబ్రేక్‌కు మళ్లింది. సోమవారంజరిగిన తొలిరెండు ర్యాపిడ్‌గేమ్‌లు కూడా డ్రా అయ్యాయి. తొలిగేమ్‌లో నల్లపావులతో ఆడిన ప్రజ్ఞానంద 71 ఎత్తుల్లోడ్రాచేసుకున్నాడు. తర్వాత గేమ్‌లో తెల్లపావులతో ఆడి 53 ఎత్తుల్లోప్రత్యర్థిని నిలువరించాడు. దీనితో ర్యాపిడ్‌లోరెండో రౌండ్‌కు తెరలేచింది.

తొలిగేమ్‌లో తెల్లపావులతో ప్రజ్ఞానంద ఆధిపత్యంతో ఉన్నాడు. కరువానానుంచి గట్టిసవాలును దాటుకుని 63 ఎత్తుల్లోనే విజయం సాధించాడు. ఓవరాల్‌గా సెమీస్‌లోప్రజ్ఞానంద 3.5-2.5 తేడాతోకరువానాపై నెగ్గాడ. 2024 క్యాండిడేట్‌టోర్నీలో చోటు ఖాయంచేసుకున్నాడు. బాబిఫిషర్, కార్ల్‌సన్‌తర్వాత ఆపోటీల్లో తలపడే మూడో పిన్నవయసు ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా 2005లోప్రపంచకప్‌లో నాకౌట్ ఫార్మాట్‌ప్రవేశపెట్టిన తర్వాత ఫైనల్‌చేరిన తొలి భారత ఆటగాడు కూడా ఇతడే. లీగ్‌కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన ప్రపంచకప్‌ల్లో ఆనంద్ 2000, ఆ తర్వాత 2002లో టైటిల్ నెగ్గాడు.



## వేలంలో ఆముగ్గురి కోసం

# ఆర్సీబీ ఫోకస్

**బెంగళూరు:** ఐపిఎల్ వచ్చే సీజన్‌కోసం రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సమాయత్వం అవుతోంది. ఇప్పటికే టీమ్‌ప్రక్షాళనను ప్రారంభించిన యాజమాన్యం డిసెంబరులో జరిగే ఐపిఎల్ 2024 మినీ వేలం కోసం ప్రణాళికలను సిద్ధంచేస్తోంది కొత్త హెడ్‌కోచ్ జింబాబ్వే దిగ్గజం ఆండీఫ్లవర్‌పర్యవేక్షణలో మినీ వేలానికి సిద్ధం అవుతోంది. జట్టుకు భారమైన ఆటగాళ్లను వదిలేయాలని సూచించాడు. ఇప్పటికే రిలీజ్‌చేసే ఆటగాళ్ల జాబితాను సిద్ధంచేసింది. గతసీజన్‌లో దారుణంగా విఫలం అయిన దినేశ్‌కార్తీక్‌తోపాటు షెహబాజ్ అహ్మద్, సుయాశ్‌ప్రభుదేశాయ్, వనిందు హషరంగా, జోష్ హేజిల్‌వుడ్, ఫిన్ అలెన్, ఆకాశ్‌దీప్ వంటి వారిని వదులుకునేందుకు సిద్ధం అయింది. వీరిస్థానాల్లోనే జట్టుకు అవసరమైనవారికోసం గాలిస్తోంది. ఆర్సీబీలో లోయరార్డర్ బలహీనంగా ఉంది. బ్యాకప్ ప్లేయర్లు కూడా లేరు. విరాట్‌కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్‌పైనే జట్టు ఆధారపడింది. జట్టులోని భారత ఆటగాళ్ల వైఫల్యం టీమ్ విజయావకాశాలను దెబ్బతీస్తోంది. ఈక్రమంలోనే ఆర్సీబీ ముగ్గురిపై కన్నేసింది. టీమిండియా వెటరన్ వికెట్‌కీపర్ కెఎల్‌రాహుల్‌తోపాటు ఆసీస్‌స్టార్‌పేసర్ ప్యాట్‌కమిన్స్, రవిబిష్ణోయ్‌లను తీసుకోవాలనుకుంటోంది. ఈ ముగ్గురికీ సాయిసుదర్శన్ సందీప్‌శర్మలను బ్యాకప్‌గా పెట్టుకుంది. రాహుల్‌ప్రస్తుతం లక్నోజట్టు కెప్టెన్‌గా ఉన్నాడు. ఐపిఎల్ 2023 సీజన్‌మధ్యలోనే రాహుల్ గాయంతో దూరం అయ్యాడు. రాహుల్ వేలానికివస్తే ఆర్సీబీ చేపడుతుంది. దినేశ్‌కార్తీక్‌స్థానాన్ని రాహుల్‌తో భర్తీచేయాలనుకుంటోంది. రాహుల్ అందుబాటులోకి రాకుంటే సాయిసుదర్శన్‌ను తీసుకోడంపై ఫోకస్‌పెట్టనుంది. గతసీజన్‌కు దూరంగా ఉన్న ప్యాట్‌కమిన్స్ ఈసారి బరిలోకి దిగుతాడు. భారీధరచెల్లించి అయినా ప్యాట్‌కమిన్స్‌ను కొనుగోలుకు ఆర్సీబీ ఆసక్తితో ఉంది. ఇక హసరంగా స్థానంలో రవిబిష్ణోయ్‌ను తీసుకోవాలని ఆర్సీబీ భావిస్తోంది.

## చంద్రయాన్ సక్సెస్‌పై టీమిండియా సంబరాలు!



**డబ్లిన్:** ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంతో ఐర్లాండ్‌పర్యటనలో ఉన్న భారతటీమ్ బృందంతోపాటు ఇతర సిబ్బంది మొత్తం హర్షంప్రకటించారు. వర్షంకారణంగా మ్యాచ్ కొంతసేపుజాప్యంకావడంతో చంద్రయాన్‌ను టీమ్‌మొత్తం వీక్షించింది. చంద్రుని దక్షిణధృవంపై అడుగుపెట్టినట్లు ఇస్రో ప్రకటించిన వెంటనే ప్రయోగం సక్సెస్ అయిందని ప్రపంచ వ్యాప్తంగా భారత్ చాటిచెప్పింది. ఈవిజయం ఘట్టాన్ని బుమ్రా నేతృత్వంలోని టీమిండియా కూడా ఐర్లాండ్‌లో సంబరాలుచేసుకుంది. ల్యాండర్ చంద్రుడిపై కాలుమోపడాన్ని టివిలోప్రత్యక్షంగా వీక్షించిన టీమిండియా ఆటగాళ్ల ఆనందాలకు అవధుల్లేవు. ఐర్లాండ్‌తోమూడో టి20కి వర్షం అంతరాయం కలిగించడంతో భారత ఆటగాళ్లంతా చంద్రయాన్-3 ప్రయోగంసక్సెస్‌ను టివిలో వీక్షించారు. ల్యాండర్ కాలుమోపిన వెంటనే టీమిండియా ఆటగాళ్ల చప్పట్లతో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

## స్పెయిన్ ఫుట్‌బాల్ చీఫ్‌పై

# ప్రధాని పెడ్రో అసహనం

### ఫిఫా మహిళల టోర్నీ విజేతలను వేదికపైనే ముద్దాడిన వైనం



**మాడ్రిడ్:** స్పెయిన్ ఫుట్‌బాల్‌ఫెడరేషన్‌చీఫ్ లూయిస్ రుబియాలెస్‌పై ఆదేశప్రధాని పెడ్రో సాంచెజ్ తీవ్ర అసహనం వ్యక్తంచేసారు. రుబియాలెస్‌చేసింది ఘోరమైన తప్పు అని క్షమాపణలు కూడా సరిపోవని మండిపడ్డారు. ఫిఫా మహిళల ప్రపంచకప్ 2023 టైటిల్ స్పెయిన్‌సొంతంచేసుకున్న తరుణంలో ఈసంఘటన జరిగింది. ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలతిచింది. తొలిసారి స్పెయిన్ మహిళల ఫిపా ప్రఫంచకప్‌ను ముద్దాడింది. స్పెయిన్ ఫుట్‌బాల్‌ఫెడరేషన్‌చీఫ్ హద్దులు దాటిప్రనవర్తించాడు. మెడల్స్ అందచేసేక్రమంలో సెట్పయిన్‌క్రీడాకారిణులకు ముద్దులుపెట్టాడు. స్టార్‌ప్లేయర్ జెన్నిఫర్ హెర్మోసో పెదాలను ముద్దాడిన రుబియాలెస్ ఇతర క్రీడాకారిణుల చెంపలను కూడా కిస్‌చేసాడు. ఇందుకు సంబంధించిన విడియొఓలు వైరల్ కావడంతో స్పెయిన్‌లో తీవ్రనిరసన వ్యక్తం అయింది. అయితే లూయిస్ బహిరంగ క్షమాపణలు కూడా చెప్పాడు. అంతులేని సంతోష సమయంలో ఎలాంటి దురుద్దేశంలేకుండానే నేను చేసానని, అయినా కూడా క్షమాపణలు చెపుతున్నట్లు చెప్పాడు. దీనిపైప్రధాని పెడ్రో స్పందిస్తూ లూయిస్ ఘోరతప్పిదంచేసాడని, క్షమాపణలు సరిపోవని అన్నాడు. సమాఖ్య స్వతంత్రంగా ఉంటుందని, చీఫ్‌ను నియామకం, తొలగించ అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. అయితే రుబియాలెస్‌ను తప్పించాలని లేదా ఆయనే స్వయంగా రాజీనామాచేయాలన్న డిమాండ్ బలంగా వస్తోంది.

## నేను బతికే ఉన్నా... హీత్‌స్ట్రీక్ ట్వీట్..!



**హరారే:** జింబాబ్వే క్రికెటర్ హీత్‌స్ట్రీక్ చనిపోయాడనే బాధలో ఉన్న క్రికెట్ అభిమానులకు జింబాబ్వే మాజీ ఆటగాడు హెన్రీ ఒలంగా గుడ్‌న్యూస్‌చెప్పాడు. హీత్ స్ట్రీక్ చనిపోలేదని ఒలంగా చెప్పాడు. తాను హీత్‌స్ట్రీక్‌తోచేసిన వాట్సాప్ చాటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను ఒలంగా ట్వీట్‌చేసాడు. థర్డ్ అంపైర్ ఆత డిని వెనక్కిపిలిచాడు. ఆతడు బతికే ఉన్నా డని అంటూ ఒలంగా తెలిపాడు. నువ్వు చనిపోయావని ప్రచారం జరుగుతోందని హీత్ స్ట్రీక్‌కు ఒలంగా వాట్సాప్‌చేయగా జింబాబ్వే మాజీ కెప్టెన్ స్పందించాడు. భేషుగ్గా బతికే ఉన్నాను. ఈ రనౌట్‌ను తక్షణమే వెనక్కితీసుకోవాలంటూ స్ట్రీక్ జవాబిచ్చాడు.

నువ్వు రాత్రికి రాత్రే చనిపోయావు ఈ వార్త తుపానులా వ్యాపించింది. కానీ నువ్వుచెప్పేది వినేందుకు బాగుందంటూ ఒలంగా బదులిచ్చాడు. తాను చనిపోయాననే ప్రచారం అబద్ధమన్న హీత్‌స్ట్రీక్ ఈ ప్రచారం తనను బాధించిందన్నాడు. దీనికి కారకులైనవారు క్షమాపణలు చెప్పాల్సిందేనన్నాడు. స్ట్రీక్ ప్రస్తుత వయసు 49 ఏళ్లు.ఆయన కొన్నేళ్లుగా కేన్సర్‌తోపోరాటంచేస్తున్నాడు. దక్షిణాఫ్రికాలోచికిత్సపొందుతున్న ఆయన చనిపోయాడని ప్రచారంజరిగింది. స్ట్రీక్‌చనిపోయాడని ఒలంగానే ట్వీట్‌చేసాడు. ఇది నిజమేనని నమ్మిన క్రికెటర్లు మాజీ ఆటగాళ్లు స్ట్రీక్‌కు సంతాపం తెలిపారు. 1993లో జింబాబ్వే క్రికెట్‌జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. 12 ఏళ్ల పాటు ఆ జట్టు తరపున ఆడిన స్ట్రీక్ 65 టెస్టులతోపాటు 189 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 216 వికెట్లు తీసిన ఆతడు వన్డేల్లో 239 వికెట్లు తీసాడు. జింబాబ్వే తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డుతీసిన హీత్‌స్ట్రీక్‌పేరిటే ఉంది. టెస్టులు వన్డేల్లో 100 వికెట్లు తీసిన తొలి జింబాబ్వే బౌఐలర్‌కూడా అతడే కావడం గమనార్హం.

# బియ్యంపై కేంద్రం కొత్త పన్ను

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** దేశంలో ఏర్పడిన వాతావరణ మార్పులు ఊహించని పరిణామాలకు దారితీస్తున్నాయి. ఇది కేవలం భారత్‌పై మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అలజడిని సృష్టిస్తోంది. రుతుపవనాల మార్పులు దేశంలో కూరగాయలు, పండ్లు, ఉల్లి, పప్పులు, బియ్యం, గోధుమల ఉత్పత్తిపై భారీగా ప్రభావాన్ని చూపింది. వీటికి తోడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆ దేశాల నుంచి వచ్చే అనేక ఉత్పత్తుల ఉత్పత్తిని దెబ్బతీసింది. దీంతో వంటకు వినియోగించే సన్‌ఫ్లవర్ నూనె ధరలు అమాంతం పెరిగిన విషయం విదితమే. 2022 జూన్‌లో రష్యా ప్రభుత్వం బియ్యం ఎగుమతిని నిషేధించడంతో ప్రపంచమే బియ్యం కోసం భారత్‌పై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో బాస్మతీయేతర బియ్యం ఎగుమతిపై గత నెలలో ఎగుమతులను నిషేధిస్తూ ఆంక్షలు తీసుకొచ్చింది. ఎగుమతులు నియంత్రించబడుతున్న వేళ స్థానిక రైతులకు కనీస మద్దతు ధర పెంపు నిర్ణయం జాక్‌పాట్ అవుతుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో తాజాగా ప్రభుత్వం పార్బాయిల్డ్ (ఉడకబెట్టిన) రకం బియ్యం ఎగుమతిపై పన్నును పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిసింది. సరఫరా ఆందోళనల కారణంగా ఈ నెలలో ఆసియా వ్యాప్తంగా బియ్యం ధరలు 2008 నాటి గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన ఆహారంగా ఉన్న బాస్మతియేతర బియ్యంపై భారత ప్రభుత్వ ఆంక్షలు ప్రపంచ జనాభాపై ఆర్థిక భారానికి కారణమైంది. దీన్ని అరికట్టేందుకు బాస్మతి బియ్యానికి కనీస ఎగుమతి ధరని నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో బాస్మతి బియ్యం కనీస ఎగుమతి ధర టన్నుకు దాదాపు 1,250 డాలర్లకు చేరుకోనుంది. పైగా దీర్ఘకాలిక నిషేధం అమెరికాలోని రైతలకు ప్రయోజనాన్ని కలిగించనుందని తెలుస్తోంది. యుఎస్ బియ్యం కోసం ప్రపంచ డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై భారత ప్రభుత్వం 20శాతం పన్ను విధించే ఆలోచనలో ఉంది. బాస్మతి ఎగుమతి పరిమాణం ఏప్రిల్-జూన్ నెలలో 1.1 మిలియన్ టన్నుల నుంచి 1.2మిలియన్ టన్నులకు పెరిగింది.



**ముంబై, ఆగస్టు 23:** నిరుద్యోగం దేశంలో తీవ్రమైన సమస్యగా మారింది. ఇది ఆర్థిక వ్యవస్థకు పెను సవాల్ విసురుతోంది. ఒక వైపు భారత్ శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నప్పటికీ, నానాటికీ పెరుగుతున్న జనాభా కారణంగా నిరుద్యోగ సమస్య వేధిస్తోంది. ఈ నేపథ్యంలో తమ కంపెనీలో నైపుణ్యం కలిగిన శ్రామిక కొరత ఉందంటూ ప్రముఖ వ్యాపారవేత్త హర్ష గోయెంకా చేసిన పోస్టు చర్చనీయాంశంగా

## 'పని ఉన్నా..నిపుణులే కరవు గోయెంకా ట్వీట్ వైరల్


మారింది. 'ఒకవైపు భారత్‌లోని కంపెనీలను నైపుణ్యం కలిగిన శ్రామికుల కొరత వేధిస్తోంటే, మరో వైపు లక్షలాది మంది నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం మా కంపెనీలో కూడా నైపుణ్యం కలిగిన కార్మిక కొరతఉంది. మాకు ట్రక్ డ్రైవర్లు, తోట కార్మికుల అవసరముందు. ఈ సమస్యకు సరైన పరిష్కారం ఏమిటో అర్థం కావడంలేదు. మన అవసరాలను తీర్చుకునేందుకు మరింత యాంత్రిక శక్తి కావాలా?



ప్రజలు పని చేస్తే, వచ్చే డబ్బుతో జీవించేందుకు ఇష్టపడడం లేదా? నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరింత కృషి చేయాల్సిన అవసరం లేదా? యజమానులతో ఉద్యోగులు సమర్థవంతంగా సరిపోయే డిజిటల్ ప్లాట్‌ఫాం మనకు అవసరముందా? అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు. నైపుణ్య అభివృద్ధి ద్వారా నిరుద్యోగాన్ని ఏ విధంగా తగ్గించవచ్చు, కార్మికులు లేకపోవడానికి కారణాలను వివరిస్తూ నెటిజన్లు కామెంట్లుగుప్పిస్తున్నారు. డ్రైవర్లు, కార్పెంటర్లు, తాపీ పని చేసేవారిని కొందరు చిన్న చూపు చూస్తున్నారు. వారికి తగిన గౌరవం లభించడం లేదు. అందుకే మా పిల్లలను అలాకాకుండా మంచి స్థాయిలో చూడాలనుకుంటున్నాం అని ఒకరు పోస్టు చేశారు. నైపుణ్య కేంద్రాల్లో తగినంత మంది చేరడం లేదనేది చేదు నిజం. బ్లూ కాలర్ ఉద్యోగాల్లో మెరుగైన జీతం లభిస్తున్నా, యువత వైట్ కాలర్ ఉద్యోగాల వైపే మొగ్గు చూపుతున్నారు. ప్యూన్, క్లర్క్ నియామక ప్రకటనలు రాగానే భారీ సంఖ్యలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. అంటూ మరొకరు కామెంట్ చేశారు. నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు యువత కోచింగ్ సెంటర్లను సంప్రదిస్తోంది అలాంటి వారికి పరిశ్రమలే శిక్షణ ఇచ్చి ఆ తర్వాత ఉద్యోగాన్ని కల్పిస్తే ఈ సమస్యను కొంతైనా పరిష్కరించవచ్చు అని ఒక నెటిజన్ సలహా ఇచ్చారు.

## ఆపిల్ ఫోన్ యూజర్లకు హెచ్చరిక

**వాషింగ్టన్, ఆగస్టు 23:** టెక్ దిగ్గజం, ఐఫోన్ మేకర్ ఆపిల్ కీలక హెచ్చరికలు జారీచేసింది. ముఖ్యంగా ఫోన్‌ను పక్కనే పెట్టుకొని నిద్రపోయే అలవాటు ఉన్న వ్యక్తుల కోసం కీలక హెచ్చరిక జారీచేసింది. స్మార్ట్‌ఫోన్ ఛార్జింగ్‌లో ఉండగా పక్కన పెట్టుకుని నిద్రపోవడం ప్రమాదకరమని హెచ్చరించింది. అంతేకాకుండా ఈ సూచనలు తమ ఆన్‌లైన్ యూజర్ గైడ్‌లో చేర్చింది. ఐఫోన్లను సరైన వెలుతురు ఉన్న వాతావరణంలోనూ, టేబుల్‌ల వంటి ఫ్లాట్ ఉపరితలాలపై పెట్టి ఛార్జింగ్ చేయాలని సలహా ఇచ్చింది. దుప్పట్లు, దిండ్లు, శరీరం వంటి మృదువైన ఉపరితలాలపై ఉంచి ఛార్జ్ చేయవద్దని సూచించింది. ఛార్జింగ్ ప్రక్రియలో ఐఫోన్లు కొంత వేడిని ఉత్పత్తి చేస్తాయని తెలిపింది. ఫలితంగా ఫోన్ కింద ఉన్న భాగం కాలిపోవడం, తీవ్రమైన సందర్భాల్లో మంటలంటుకునే ప్రమాదానికి దారితీస్తాయని తెలిపింది. అలాగే పైను ఛార్జింగ్ చేస్తున్నప్పుడు పవర్ అడాప్టర్, వైర్‌లెస్ ఛార్జర్‌పై నిద్రపోవద్దని సూచించింది. వాటి పవర్ సోర్స్‌కి కనెక్ట్ చేసినప్పుడు దుప్పటి, దిండు, శరీరం కింద ఉంచవద్దంటూ యూజర్లకు మార్గదర్శకాలు జారీచేసింది. అంతేకాకుండా దెబ్బతిన్న కేబుల్స్ లేదా ఛార్జర్లను ఉపయోగించడం లేదా తేమగా ఉన్న ప్రదేశాల్లో ఛార్జింగ్ చేయకూడదని కూడా సలహా ఇచ్చింది. కాగా పొద్దున లేచింది మొదలు రాత్రి పోయే వరకు చివరికి వాష్ రూంలో కూడా వదలకుండా ఫోన్ వాడటం ఇప్పుడు అందరికీ అలవాటుగా మారిపోయింది. అంతేకాకుండా చార్జింగ్‌లోఉన్నప్పుడు చాలా సార్లుఫోన్ పేలిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు కూడా చాలానే చూశాం. ఫోన్ ఛార్జింగ్ పెట్టినప్పుడు ఫోన్ వినియోగం ప్రమాదకరం, సిగ్నల్ లేని సమయంలో వాడితే అరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఇప్పటికే పలు అధ్యయనాలు హెచ్చరించిన విషయం విదితమే.



## ఐపిఒకు శివ ఫార్మాకెమ్

**ముంబై, ఆగస్టు 23:** తాజాగా గుజరాత్‌కు చెందిన స్పెషాలిటీ కెమికల్ కంపెనీ శివ ఫార్మాకెమ్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ అవ్వాలని ప్లాన్ చేస్తోంది. కంపెనీ ఐపిఒ ద్వారా స్టాక్‌మార్కెట్లో లిస్టింగ్ కావాలనుకుంటోంది. దీని కోసం మార్కెట్ రెగ్యులేటర్ సెబికి అవసరమైన పత్రాలను సమర్పించింది. కెమికల్స్ వ్యాపారంలో ఉన్న సంస్థ ఐపిఒ ద్వారా రూ.900 కోట్లను సమీకరించాలని యోచిస్తోంది. వడోదరకు చెందిన శివ ఫార్మాకెమ్ డిఆర్‌హెచ్‌పి ప్రకారం, ఐపిఒ పూర్తిగా ప్రమోటర్ గ్రూప్ వాటాదారుల వాటా విక్రయాన్ని కలిగి ఉంటుంది. అంటే కంపెనీ తన ప్రమోటర్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విక్రయించి డబ్బును సేకరిస్తోంది. విశాల్ రాకేష్ అగర్వాల్, రాహుల్ రాకేష్ అగర్వాల్ ఒఎఫ్ఎస్‌లో పాల్గొంటారు. వీరిద్దరూ తమ వాటాల కింద రూ.383 కోట్ల విలువైన షేర్లను విక్రయిస్తారని వెల్లడైంది. కాగా గీతగంగా ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ 134 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. శివ ఫార్మాకెమ్ ఐపిఒ ద్వారా సేకరించిన సొమ్మువాటాలు విక్రయించిన వాటాదారులకు వెళ్తుంది. కంపెనీ ఎటువంటి నిధులను స్వీకరించదు. శివ ఫార్మాకెమ్ 2023లో 116.65 కోట్ల రూపాయల లాభాన్ని నివేదించింది. కంపెనీ ఆదాయం 2023లో 1079.5 కోట్ల రూపాయలకు పెరుగుతుందని అంచనా. 2023 నాటికి కంపెనీ 22 దేశాల్లో 181 బహుళజాతి, దేశీయ కంపెనీలకు సేవలను అందిస్తోంది. జర్మనీ,యుఎస్ఎ, స్విట్జర్లాండ్, ఇటలీ, మెక్సికోలు ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్నాయి. కంపెనీకి గుజరాత్‌లోని లూనా, దహేజ్ సెజ్‌లలో మూడు, హంగరీలో మూడు ఉత్పత్తి సౌకర్యాలు ఉన్నాయి.

# వాణిజ్యం

**ముంబై, ఆగస్టు 23:** దేశీయ స్టాక్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఆరంభంలో సూచీలు నష్టాలు చవిచూసినప్పటికీ, తర్వాత కోలుకున్నాయి. ముఖ్యంగా బ్యాంకు, మెటల్, కేపిటల్ గూడ్స్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు పుంజుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 213.27 పాయింట్లు పెరిగి 65,433.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 47.55 పాయింట్లు పెరిగి 19,444 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.88గా ఉంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్అండ్‌టి, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. జియో ఫైనాన్స్, సన్‌ఫార్మా, భారతీఎయిర్‌టెల్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి



వేరుపడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ వరుసగా మూడో రోజు లోయర్ సర్క్యూట్‌కు చేరింది. సోమవారం స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అవ్వగా, బుధవారం బిఎస్ఇలో రూ.227.25, ఎన్ఎస్ఇలో రూ.224.65కి చేరింది. కంపెనీ మార్కెట్ విలువ 1.44 లక్షలకు తగ్గింది.

## ఆదిత్యబిర్లాకు హిండాల్కో మద్దతు

**ముంబై, ఆగస్టు 23:** ఆదిత్యబిర్లా గ్రూప్‌కు చెందిన కంపెనీ లాభాల్లో ట్రేడింగ్ కొనసాగిస్తోంది. అయితే దీని వెనుక కంపెనీ అతిపెద్ద వ్యాపార వ్యూహం ఉన్నట్లు వెల్లడైంది. కుమార మంగళం బిర్లా యాజమాన్యంలోని హిండాల్కో కంపెనీ షేర్లు ఈ వారం మూడో ట్రేడింగ్ రోజైన బుధవారం కూడా లాభాల్లోనే ట్రేడయింది. పైగా షేర్లకు అత్యధికంగా డిమాండ్‌కనిపించింది. ఎన్ఎస్ఇలో హిండాల్కో 2.94 శాతం మేర పెరిగి రూ.463.60 వద్ద కొనసాగింది. సరుకు రవాణావ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, కాపర్, ఈ-వేస్ట్ రీసైక్లింగ్ సదుపాయాల కోసం 'ఎక్స్‌ట్రుషన్' సౌకర్యంపై కంపెనీ మొత్తదం రూ.4వేలకోట్లను పెట్టుబడి పెట్టనుందని హిండాల్కో ఛైర్మన్ కుమార్ మంగళం బిర్లా వెల్లడించారు. ఎక్స్‌ట్రుషన్ అనేది చాలా అధిక పీడనం కింద హైడ్రాలిక్ ప్రెస్ ద్వారా డై నుంచి లోహాన్ని వెలికితీసి అవసరమైన ఆకృతిలో వస్తువులను తయారు చేసే ప్రక్రియ. వందే భారత్ రైళ్ల కోసం ఫ్రైట్ కోచ్‌లు, ప్యాసింజర్ కోచ్‌ల అభివృద్ధికి కొత్త 'ఎక్స్‌ట్రుషన్' సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి కంపెనీ రూ.2వేల కోట్లు పెట్టుబడి పెట్టిందని 64న ఎజిఎంలో బిర్లా వెల్లడించారు. దేశంలో ఈ-వేస్ట్ రీసైక్లింగ్ చేసేందుకు అవసరమైన అత్యుత్తమ టెక్నాలజీ అందుబాటులో లేనందున విదేశాలకు ఎగుమతి జరుగుతోందని, ఇందుకు పరిష్కారాన్ని చూపేందుకు పెట్టుబడి పెట్టాలని బిర్లా గ్రూప్ నిర్ణయించినట్లు వెల్లడించారు. రాగితోపాటు ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ కోసం అత్యుత్తమ టెక్నాలజీని తీసుకొస్తున్నట్లు తెలిపారు.

## సెబి చర్యలతో బ్రైట్‌కామ్ షేర్లు పతనం

**ముంబై, ఆగస్టు 23:** బుధవారం స్టాక్ మార్కెట్లో బ్రైట్‌కామ్ గ్రూప్ లిమిటెడ్ షేర్లపై అందరి దృష్టి ఉంది. సెబి చర్యలతో ఒక్కసారిగా స్టాక్ కుప్పకూలింది. ఇది ఇన్వెస్టర్లలో ఆందోళనల భూకంపాన్ని సృష్టించింది. కంపెనీ షేర్లు బిఎస్ఇలో 5శాతం లోయర్ సర్క్యూట్లో లాక్ అయ్యాయి. దీంతో కంపెనీ షేర్ ధర రూ.22.98కి పడిపోయింది. అయితే ఈ పతనానికి కారణం సెబి ప్రముఖ ఇన్వెస్టర్ శంకర్ శర్మతో సహా 23 మందిపై నిషేధం విధించింది. బ్రైట్‌కామ్ షేర్లను విక్రయించకుండా అడ్డుకుంది. ఇదే క్రమంలో కంపెనీ ఛైర్మన్, సిఎఫ్ఒలను కంపెనీ బోర్డు నుంచి నిషేధిస్తున్నట్లు సెబి ప్రకటించడంతో తాజా పరిణామాలు ఉత్పన్నమయ్యాయి.



దీనిపై స్పందించిన శంకర్ శర్మ మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి అవసరమైన అన్ని రెమిటెన్స్ వివరాలను సమర్పించినట్లు ట్విట్టర్ వేదికగా తెలిపారు బ్రైట్‌కామ్ ప్రిఫరెన్షియల్ షేర్ల కేటాయింపులకు సంబంధించి అవకతవకలను 'స్పష్టంగా' గుర్తించిన తర్వాత సెబి తాజాగా ఆగస్టు 22న ఉత్తర్వులు జారీచేసింది. శర్మకు సెబి అందించిన నోటీసు నం-25 ప్రకారం, ఒక్కొక్కరికి రూ.37.77 చొప్పున 1,50,00,000 వారెంట్లు జారీచేయబడ్డాయి. దీనికింద కంపెనీకి 56.66 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, కేవలం 39.98 కోట్ల రూపాయలు మాత్రమే అందినట్లు వెల్లడైంది. దీంతో అకౌంటింగ్ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఇదే క్రమంలో బ్రైట్‌కామ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, సిఎఫ్ఒ నారాయణ్ రాజు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఏదైనా లిస్టెడ్ కంపెనీ లేదా దాని అనుబంధ సంస్థల్లో డైరెక్టర్ లేదా ఏదైనా కీలకమైన మేనేజర్ పదవిని నిర్వహించకుండా సెబి ఆంక్షలు విధించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14